Mr Speaker :—If the High Gourt is going to dispose of that petition early it is very good Or you can take steps to get the Stay order vacated Otherwise there is no use in delaying works for months together and years together

Sri J V. Narasinga Rao :—That I will do.

Mr Speaker —These things can be brought to the notice of the High Court saying that this is the position that the road is very bad and for so many years it has been neglected

Sri J V Narsinga Rao —I understand that and I will take up, Sir

Mr Speaker —This is the position For many years it has been neglected. ఓమ్మా రెడ్డిగారు మీరు వారితో కూడ పోయి అవన్నీ చూసి ఏమైనా చెప్పండి వారు వెంటనే చర్య పుచ్చుకుంటారు

శ్రీ జె వి నరసింగరావు — Chief Engineer ని పిలుచుకొని వారు మేము కూర్చొని discuss చేస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అసలు contractor stay కు వెళ్ళడానికి కారణం లీడ్ వంకరగా 40 మైళ్ళకు యిస్తున్నారు. అది పోతుందని వెళ్ళినట్లుగా ఉన్నది చాల interested గా ఉన్నది న్యాయవాదం తమరు చెప్పినట్లుగా stay vacate చేయకపోతే state కు చాల నష్టం వచ్చేటట్లుగా ఉన్నది

మిస్టర్ స్పీకర్ —గోపాలకృష్ణయ్యగారు చెపుతున్నారు. Lead విషయాన్ని గురించి 40, మైళ్ళు 30 మైళ్ళు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — 40 మైళ్ళు ఉన్నదని చెపుతున్నారు, lead కోసం contractor లోపల ఆలోచనతో stay కు వెళ్ళినట్లుగా అవుపడుతున్నది.

శ్రీ జె. వి నరసింగరావు :— అందుకొరకు Chief Engineer ను పిలుచుకొని అటువంటివి ఏ వైన లోపాలు ఉంటే దానికి తగిన చర్య తీసుకొంటాము. వారి తో discuss చేస్తాను అని మనవిచేస్తున్నాను.

## PAPERS LAID ON THE TABLE

### NOTIFICATIONS ISSUED UNDER SEC. 15 (2) OF THE ANDHRA PRADESH LAND REVENUE ENHANCEMENT ACT, 1967.

Sri V B. Raju —Sir, I beg to lay on the Table under sub-section (2) of Section 15 of the Andhra Pradesh Land Revenue Enhancement Act, 1967 a copy each of the notifications issued in G O Ms No 203, Revenue, dated 28-2-1968 G O Ms No 464, Revenue, dated 4-5-1968 and G O. Ms No. 465, Revenue, dated 4-5-1968 published in an Extraordinary issue of the Andhra Pradesh Gazette, dated 1-3-68, pages 914-915 of the Andhra Pradesh Gazette, Part-I, dated 30-5-68 and page 955 of the Andhra Pradesh Gazette, Part-I, dated 30-5-68 respectively

Sir I also beg to lay on the Table under sub-section (2) of Section 15 of the Andhra Pradesh Land Revenue Enhancement Act, 1967 a copy of the notification issued in G O Ms No 393, Revenue, dated 20-4-68, published at page 31ɜ of the Andhra Pradesh Gazette, Part-II, dated 9-5-68

Mr Speaker —Papers laid

### NOTIFICATION ISSUED SECTION 3 (1) OF THE ANDHRA PRADESH OFFICIAL LANGUAGE ACT, 1956

Sri P V Narasimha Rao .—Sir, I beg to lay on the Table a copy of the notification issued through G O. Ms. No 113, General

Administration (O L & R C) dated 23-2-68 under Section 3 (1) of the Andhra Pradesh Official Language Act, 1966.

WHITE PAPER ON OFFICIAL LANGUAGE (TELUGU)—"PREPARATION OF AUTHORITATIVE TEXTS"

Sri P. V. Narasimha Rao —Sir, I beg to place on the Table of the House a copy of the White Paper on Official Language (Telugu) "Preparation of Authoritative Texts "

Mr. Speaker —Papers laid

## GOVERNMENT BILLS

THE ANDHRA PRADESH PUBLIC PREMISES (EVICTION OF UNAUTHORISED OCCUPANTS) BILL, 1968

Mr Speaker :—If the House has no objection, before we resume discussion on the Andhra Pradesh Shops and Establishments (Amendment) Bill, 1968 we will take up the other Bills for leave for introduction After this is over we shall go to the next thing

Now, I request the Minister for Communications to move for leave to introduce the Andhra Pradesh Public Premises (Eviction of Unauthorised Occupants) Bill, 1968

Sri J. V. Narasinga Rao —Sir, I beg to move that leave be granted to introduce the Andhra Pradesh Public Premises (Eviction of Unauthorised Occupants) Bill, 1968

Mr Speaker —Motion moved

(Pause)

Mr. Speaker :—The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Public Premises (Eviction of Unauthorised Occupants) Bill, 1968".

The motion was adopted

THE ANDHRA PRADESH VEXATIOUS LITIGATION (PREVENTION) BILL, 1968

Sri K. V. Narayana Reddy .—Sir, I beg to move

"That leave be granted to introduce the Andhra Pradesh Vexatious Litigation (Prevention) Bill, 1968

Mr. Speaker .—Motion moved

(Pause)

Mr. Speaker —The question is

"That leave be granted to introduce the Andhra Pradesh Vexatious Litigation (Prevention) Bill, 1968

The motion was adopted

THE ANDHRA PRADESH SHOPS AND ESTABLISHMENTS (AMENDMENT) BILL, 1968.

Mr Speaker :—We shall now resume further discussion on the Andhra Pradesh Shops and Establishments (Amendment) Bill, 1968.

శ్రీ సి. వి. కె. రావు — అధ్యక్షా, Andhra Pradesh Shops and Establishment Amendment Bill లో ప్రధానంగా వారంలో ఒక రోజు శెలవు విషయంలో శాసన సభ్యులు, Labour Officers మంత్రిగారి informal discussion లో కొంతవ్యవహారం సాగినది. వారానికి ఒక రోజు శెలవు అత్యవసరం ఆదివారానికి ప్రత్యామ్నాయంగా యింకొకరోజు కూడ అవసరమైన చోట యివ్వవచ్చును అని ఉన్నది అది అంగీకారమైనటువంటిది. అంతకుముందు బిల్లులో, ప్రజలకు దుకాణదారులకు, ఉద్యోగస్థులకు ఉండే యిబ్బందుల దృష్ట్యా వేరొక రోజు శెలవు తీసుకొనే అవకాశం మంత్రిగారు తీసుకువచ్చిన amendmentకు తోడుగా తీసుకువచ్చారు ఈ విషయం కొంత నిన్న నేను ప్రస్తావించాను. ఈ చట్టాన్ని అమలు పెట్టడంలో labour Department చాల శ్రద్ధతీసుకోవాలి. ఇది కూడ 1966 లో వచ్చినది. ఇది ఒక సమగ్రమైన చట్టం

(Mr. Deputy Speaker in the chair)

శెలవుల విషయంలో, over payment విషయంలో పిల్లలను పనిలో పెట్టకుండా ఉండే విషయంలో, వారానికి ఎన్నిగంటలు పని చేయాలి, ఆ పని గంటలు నిర్ణయం విషయంలో, over time విషయంలో ఆయాప్రాంతాలలో ఉన్నటువంటి Labour Inspectorate బహు శ్రద్ధ తీసుకోవాలి. ఎందుకంటె—యిది చిన్న దుకాణాలకు, చిన్న చిన్న పనివారలకు సంబంధించినటువంటిది, ప్రజలకు సంబంధించినటువంటిది. దీనిని అమలు పెట్టడం విషయంలో దీని యొక్క ఉపయోగాన్ని నచ్చ చెప్పడం ఏ మాత్రం ప్రభుత్వ పరంగా లోపం ఉన్నప్పటికీ విషపు వాతావరణం కలుగజేస్తుంది కనుక అటువంటి వాతావరణం కలుగకుండా ముందుగానే అన్ని దుకాణాలకు దీని యొక్క implications ఒక పత్రం ద్వారా తెలియజేయడం బాగా ఉంటుదని నేను ఆశిస్తున్నాను. ఇది చాలా అవసరమైనది. దీనిని అమలులో పెట్టడంలో గతంలో చాలా లోపాలు జరిగినవి. ఇనస్పెక్టరేట్స్ యొక్క స్టాఫ్ కూడా సరిపోదు కాకినాడవంటి, గుంటూరువంటి పట్టణాలలో అణా, లక్షకు పైగా జనాభా వుండే పట్టణాలలో, రకరకాలైన దుకాణాలూ, షాప్పు వుంటాయి. అక్కడ ఏది షాపో, ఏది ఎస్టాబ్లిష్ మెంటో, ఏది కమర్షియల్ ఎస్టాబ్లిష్ మెంటో వివరంగా తెలియడం కష్టంగా వుంటుంది. రిజిస్ట్రేషన్ విషయంలో చాలా లోపాలు వుంటాయి. దీనికిగాను సరిగా సిబ్బంది లేకపోతే లేబర్ డిపార్టుమెంటుకు అపవాదు వస్తుంది. లేబర్ డిపార్టుమెంటు తమయొక్క యినస్పెక్టరేట్స్ సక్రమంగా పని చేస్తున్నవా, దానిపైన అంచెల్లో వున్న ఉద్యోగ తరగతి యొక్క తనిఖీలు కూడా నిర్వహించాలి ఎప్పటికప్పుడు. ఇది చాలా ఉపయోగకరమైన బిల్లు. ఈ అమెండుమెంటు కూడా, ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు, శాసనసభ్యులు యీ విషయంపై దృష్టిని కేంద్రీకరించినటువంటిది కాబట్టి, దీనిని అమలుజరపడంలో ఎటువంటి లోపాలూ రాకుండా, గత అనుభవాన్ని ఆధారం చేసుకుని, అమలుజరపడంలో ప్రభుత్వం తగు శ్రద్ధను తీసుకుంటుదని నేను ఆశిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఏ ఉద్దేశంతో మొట్ట మొదట నా నఫిషియల్ బిల్లు తీసుకువచ్చారో ఆ ఉద్దేశాన్ని యిప్పుడు ఇందులో కలిపేస్తున్నారు. చాలా సంతోషం దీనిలో రెండు సమస్యలు ఉన్నవి. షాప్ ఎంప్లాయీస్ ఆక్టు తీసుకవచ్చారుగాని, దీనిని అమలుజరపడంలో మెషినరీ సఫిషియంట్‌గా లేనందువలన లీకేజెస్ వస్తున్నవి. సక్రమంగా యింప్లిమెంట్ కావడం లేదు. అందువలన ఒక పద్ధతి తీసుకున్నారు. కనీసం వారికి ఒక హాలిడే రిలీఫ్ అయినా గట్టిగా వుంటే బాగుంటుందని, క్రిందటితడవ ఇంటిగ్రేటెడ్ శాసనంలో వారు మంచి దృక్పథంతో ఆదివారం పెట్టాలి అన్నాను. సి. వి. కె. రావు గారు ఇంటర్నేషనల్‌గా పబ్లిక్ హాలిడేగా ఆదివారం ఉంది, అది ఒక కన్వెన్షన్ కనుక దానిని ఒప్పుకోవాలి అన్నారు. వారు ఒప్పుకున్నారు చాలా సంతోషం. అయితే అనుభవంలోకివచ్చాక కొన్ని చిక్కులు వచ్చాయి. ఒకరోజు కంప్లీట్‌గా మార్కెట్ అంతా క్లోజ్ అయిపోవడంవలన సోషల్ లైఫ్‌లో ఒక స్తంభన, యింకేమీ చేయలేని స్థితి వచ్చింది మనకు తెలుసు అందరికీ ఆదివారం సెలవు కాబట్టి, ఆ రోజున మీటింగులు పెట్టుకుంటే బాగుంటుందని మనం పబ్లిక్ మీటింగ్స్‌కు సంబంధించి అనుకుంటూ వుంటాము. అలాగే లైబ్రిరీస్ మాత్రం ఆదివారం తెరచి సోమవారం నాడు క్లోజు చేస్తారు. వారికి హాలిడే కావాలి కాబట్టి, మొన్న జి. సంజీవరెడ్డి గారు చెప్పారు—సోమవారం క్లోజుచేస్తే బాగుంటుందని, ప్రభుత్వం దానిని ఆలోచించవలసి వుంటుందని మనవి చేస్తున్నాను. వారికి తప్పకుండా ఒకరోజు హాలిడే వుండాలి. ప్రజలకు కూడా యిబ్బంది లేకుండా వుండాలి. అందువలన, దానిని ప్రభుత్వం ఆలోచించవలసి వుంటుంది. దీనితోపాటు పెద్ద పెద్ద మార్కెట్సు కొన్ని వున్నవి కొన్నిచోట్ల సంత అంటారు. తాడేపల్లిగూడెంలో పెద్ద సంత జరుగుతూవుంటుంది ఇటువంటివి అనేకం వున్నాయి. వాటికి ఆ వారాలు మారిస్తే చాలా భీభత్సం అవుతుంది వ్యాపారానికి వీలు కాదు. వీక్లీ హాలిడే ఆ ఉద్యోగులకు దొరకాలి, ప్రజలకు అసౌకర్యం కాకుండానూ ఆలోచించాలి. రెంటినీ సమన్వయం చేసేవిధంగా చూడాలి.

ఇంక ఎగ్జమ్షన్స్ కొన్నిటికి యిచ్చారు; పత్రికలు అమ్మేవారికి, పాన్ దుకాణాలు మొదలైనవాటికి. తరువాత, నాకు మెడికల్ షాప్స్‌కు సంబంధించి అనుమానం తీరలేదు. మెడికల్ షాప్స్‌కు హాలిడే వుందా ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఎగ్జంప్షన్స్ లిస్టులో దానిని కూడా చదివారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వాటిని పూర్తిగా ఎగ్జంప్ట్ చేస్తే కూడా ఒక చిక్కు వుంది హ్యూమనిస్టిక్ యాటిట్యూడ్‌తో చేసి వుండవచ్చు. అయితే, అక్కడ పనిచేసే స్టాఫ్‌కు యీ ఫెసిలిటీ వుండాలి ఇది చాలా ముఖ్యమైనది. అందువలన, ఎగ్జంప్షన్ యివ్వడం న్యాయమైనప్పటికి, యీ ప్రధానమైన విషయాన్ని కూడా దృష్టిలోవుంచుకుని, ఒక సమన్వయమైన పద్ధతిలో దీనిని గూర్చి ఆలోచించవలసి వుంటుంది.

అలాగే యీ సందర్భంలో షాప్ ఎంప్లాస్ నుండి వచ్చిన అతి ముఖ్యమైన కంప్లెయింట్ గురించి కూడా ఆలోచించాలి. దీనిని ఇంప్లిమెంట్ చేయడానికి వున్న స్టాఫ్ తక్కువ వారు వచ్చి యజమానితో మాట్లాడి వెళ్ళిపోతూవుంటారు. అంతేగాని, వారు దుకాణం క్లోజ్ చేసి వుందా, తెరచివుందా? అయితే ఎందువలన, అక్కడ ఎంతమంది పని చేస్తున్నారు, వారి స్థితిగతులు అక్కడ ఎలా వున్నాయి అనే విషయాలు తెలుసుకుని రిపోర్టు వ్రాయడంగాని, నోట్ చేసుకోవడంగాని యిటువంటిదేమీ వారు చేయడం లేదు రిజిష్టర్సు చూడడం లేదు, యితర పుస్తకాలేవీ చూడడం లేదు. ఇదేమీ జరగనప్పుడు యిక్కడ దీనిని మనం చేసి కూడా ప్రయోజనం లేదు. మనం వీటన్నింటినీ రెగ్యులేట్ చేయడానికి దీనిని యిక్కడ ప్రవేశపెట్టి చేస్తున్నాం కాని. అక్కడ మాత్రం అదేమీ అమలు కాకుండా వున్నందువలన, దాని యొక్క ముఖ్యమైన ప్రయోజనమే దెబ్బ తింటున్నది. అంతేగాక, యిది కంట్రోలింగ్‌కు సంబంధించినది కాదు. రెగ్యులేటింగ్‌కు సంబంధించినది. ఉన్న ఆఫీసర్సే తక్కువ, వున్నవారు కూడా దీనిని రెగ్యులేట్ చేయడానికి పూనుకోకపోతే యింక యీ ఆక్టు యొక్క ప్రయోజనమేమిటి? దానితోబాటుగా పబ్లిక్ యొక్క కన్వీనియెన్స్‌ను కూడా దృష్టిలో పెట్టుకుని చేయవలసి వుంటుంది ఇంక, ఎగ్జంప్షన్స్ పేరుతో చేర్చుకుంటూపోతే మాత్రం చిల్లులుపడిపోతుంది మొత్తం. అందువలన, దానిని మినిమైజ్ చేసి, ఎగ్జిక్యూషన్‌కు ఎక్కువ ప్రాముఖ్యత యిచ్చి చేయవలసినదిగా కోరుతూ, యీ లెజిస్లేషన్‌ను అంగీకరిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను

శ్రీ కె యస్ నారాయణ (సికింద్రాబాద) :—అధ్యక్షా, నేను కొన్ని అమెండుమెంట్సు యిచ్చాను మంత్రిగారు దానిలో ఒకటి రెండు ఒప్పుకున్నారు కూడా సెక్షన్-3 లో on being satisfied about the correctness of the particulars given in the Statemnt'' అనే మాట వారు డెలిట్ చేయాలని చెప్పారు దానివలన షాప్ ఓనర్సుకు యిబ్బంది వుండదు. ఇనస్పెక్టర్సు హరాస్ చేయడానికి ఆస్కారం వుండదు. మంత్రిగారికి అది వుండకపోవడం మంచిదని రిప్రజెంటు చేయడం, వారు దయతో దానిని అంగీకరించడం జరిగింది. ఇంక, రెన్యూవల్‌కు సంబంధించి మంత్రిగారికి అది వుండవలయుననే అభిప్రాయంవుంది దీనికి సంబంధించి నేను ఒక సూచన చేయదలచుకున్నాను. మొట్టమొదట రిజిష్టర్ చేసేటప్పుడు ఓనర్ ఒక స్టేటుమెంటు యిస్తాడు కావాలంటే ఫీజుఎక్కువ చేసి, ప్రతి సంవత్సరం దీనిని రెన్యూ చేయించమనే నిబంధనను సడలిస్తే బాగుంటుంది. లేకపోతే, ప్రతి సంవత్సరం యినస్పెక్టర్సు వారికి నోటీసులు యివ్వవలసిరావడం ఫైన్ వెయ్యడం, ఇటువంటి సాధ బాధకాలు వుంటాయి. చిన్న చిన్న షాప్స్. దుకాణాలవారు శ్రద్ధతో దీనిని పెట్టుకోలేరు అందువలన వారు చాలా యిబ్బందులకు గురిఅవడం జరుగుతూ వుంటుంది. ప్రభుత్వానికి యిన్‌కం రావడం ప్రధానం గనుక అయినట్లయితే, ఫీజు ఎక్కువ చేసి, ఒక్కసారే రిజిష్టర్ చేసే పద్ధతి పెట్టి, యిదివరకు ఆక్టులో వున్నవిధంగా, అట్లాగే వుంటే మంచిదని మనవి జేస్తున్నాను.

తరువాత హాలిడేస్ గురించి వుంది. మంత్రిగారు సన్ డేస్ వుంచి అవసరమైనచోట ఎగ్జంప్షన్సు యివ్వడానికి ఒక ప్రొవిజో పెట్టుతున్నారు అది ఇప్పుడున్నదానికంటె కొంతవరకు ఇంప్రూవ్ మెంటు అనుకోవచ్చు. ఆదివారం అందరూ క్లోజు చేయాలనడం కంటె ఇప్పుడు వచ్చిన యిబ్బందులవల్ల ఆదివారం కాకుండా ఏదైనా యింకొకరోజు సెలవుదినంగా పెట్టితే బాగుంటుందనే అభిప్రాయం ఉన్నది మెడికల్ షాపు ఓనర్సుకు, ఎగ్జంప్షన్సు యిచ్చారు ఎంప్లాయీస్‌కు ఒక్క రోజు హాలిడె వుండాలన్నారు మరి ఆ మెడికల్ షాపులవారు ఆ ఎంప్లాయీస్‌కు సెలవు యిస్తారో లేక బలవంతంగా పని చేయవలసివుంటుందో తెలియదు. షాపు క్లోజు చేయరుకాబట్టి యీ అనుమానం వుంది ప్రభుత్వం దగ్గర స్టాపుకూడ లేదు ప్రతి షాపులోను ప్రతి ఉద్యోగికి సెలవుదినం తప్పకుండా దొరుకుతోందా లేదా అనేది చూడడానికి. ఇట్లా వుండడం వల్ల ప్రతి షాపువారు మంత్రిగారి దగ్గరకు, ఆఫీసరులదగ్గరకు, మాదగ్గరకు ఎగ్జంప్షన్సు కావాలని రావడం జరుగుతుంది. సోమవారమో, మంగళవారమో ఏదో ఒక రోజు ఖచ్చితంగా హాలిడెగా వుండాలని పెట్టితే బాగుంటుంది. కొన్ని కేవలం కరస్పాండెన్సు చేసే షాపులు కూడ వుండవచ్చు....

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ —సండె హాలిడె కంపల్సరీ పెట్టి ప్రొవైజు పెట్టాము.

శ్రీ కె. ఎస్. నారాయణ :—ఇట్లా వుండడం వల్లనే ఎగ్జంప్షన్సు అడిగే వారి సంఖ్య ఎక్కువైపోతుందని నా అభిప్రాయం గోపాలకృష్ణయ్యగారు సోమవారం హాలిడే పెట్టండి అన్నారు. ఆదివారం రోజు అన్ని షాపులు వుంటాయి. వర్కర్సుకు కూడ వారానికి ఒకరోజు సెలవుదినం దొరుకుతుంది సండే హాలిడే అంటే ఎగ్జంప్షన్సు యివ్వడం వల్ల దాని పర్పస్ లేకుండా పోయే పరిస్థితి రాను రాను వస్తుందనే అభిప్రాయం వుంది. ఆదివారం బదులు సోమవారం సెలవు దినం ప్రకటించి ఎగ్జంప్షన్సు కావాలన్నవారికి యిస్తే అప్పుడు ఎగ్జంప్షన్సుకు చాల తక్కువ మంది వస్తారనే అభిప్రాయం నాకు ఉంది. ఈ సలహాలు మంత్రిగారు ఆలోచించాలని మనవి చేసూ విరమిస్తున్నాను

شری حواجه نظام الدین — جناب اسپیکر صاحب - دکانوں کی تعطیلات کے سلسله میں مسلسل مباحث هورهے هیں - میں زیاده وقت لئے بغیر ایک دو امور واضح کرنا چاهتا هوں - وه یه که اتوار کے روز بند کرنے کے تعلق سے سب سے پہلے پہلی بات یه هے که اتوار کے دن بند کرنے پر جو اصرار کیا جارها هے که اتوار کے دن سب دکانیں بند رهیں آپکو معلوم هے که اتوار کے دن سرکاری ملازمین کو تعطیل هوتی هے وه اسی روز خرید و فروخت کے موقف میں آتے هیں اگر اس دن دکانات کو تعطیل رهے تو خرید و فروخت میں زحمت هوگی - اگر اتوار کے دن دکانیں بند رهیں تو هر شخص کو اس سے سہولت نهوگی خاص طور پر کیمسٹ اور ڈرگسٹ کے واسطے ایسے قواعد نهیں هونے چاهئیں انکے لئے هفته میں کوئی ایک

دن مقرر کردیا جائے تاکہ ایک دن ایک اور دوسرے دن دوسری دوکان بند رہ سکے اور یہ کہ رات کے وقت کیمسٹ کو دکان کھلی رکھنے کا موقع دیا جاہئے ۔ انکو رات کے وقت دوکان کھلی رکھنے کیلئے اگرمشن دیا چاہئے اور اتوار کی بجائے انکی تعطیل کا کوئی دوسرا دن مقرر کرنا چاہئے تاکہ سب کو سہولت ہو اور دکانداروں کو بھی سہولت پہنچے ۔

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) —అధ్యక్షా, దీనిమీద ఎక్కువవిషయాలు చెప్పడంకంటె ప్రాక్టికల్ విషయాలు చెప్పడం మంచిది ఆదివారంగాని, ఏ యితరరోజు గాని కంపల్సరీగా మొత్తం సిటీ గాని టౌనుగాని అంతా మూసేసి, హాలిడే యివ్వాలంటే రెండు యిబ్బందులు కలుగుతాయి ఒకటి, చని పోయినవానిమీద పరచడానికి 6 గజాల గుడ్డకూడ దొరకదు. రెండవది, మందులు కావాలంటేకూడ దొరకవు. లేబర్ లాస్ ఇంప్లిమెంటు చేసేటప్పుడు ఎంప్లా యీస్‌కు, ఎంప్లాయర్స్‌కు కూడ సౌకర్యంగా వుండేటట్లు చేయాలి. ఉదాహార ణకు హైదరాబాదు సిటీని 6 భాగాలుగా చేసి ఒక్కొక్క భాగానికి ఒక్కొక్క రోజు సెలవుదినంగా యిస్తే బాగుంటుంది రీజియన్‌వైజ్‌గా, లోకాలటీవైజుగా ఒక్కొక్క రోజు సెలవుదినం నిర్ణయిస్తే ఉపయోగంగా వుంటుంది. లేబర్ లాస్ ఎంప్లాయర్స్‌కు, ఎంప్లాయీస్‌కు సామరస్యం కలుగజేయాలనే భావంతో చేసి నవిగా వుండాలి ఇప్పుడు ఎంప్లాయీలను ఎంప్లాయర్సు అడ్డుకోవాలని, ఎంప్లా యర్సును ఎంప్లాయీలు అడ్డుకోవాలని ఉద్దేశాలు ఏర్పడుతున్నాయి. లేబర్ ఆఫీ సర్సు క్రమంగా మానవత్వంతో యీ లేబర్ లాస్ యింప్లిమెంటు చేయాలనే ఉద్దేశ్యంతో చేస్తే అమలు బాగా జరుగుతాయి. లేబర్ లాస్ ఇంప్లిమెంటు చేయడంలో అందులోవున్న భావం అర్థం చేసుకోకుండా, లిటరల్‌గా లీగల్‌గా చేయడం వల్ల బాధ ఏర్పడుతున్నది ఈమధ్య ఆదివారాలు సెలవుదినాలు అన్నారు. అందరు ఉద్యోగస్థులు కూడ సెలవుదినంలోనే ఉంటారు. అన్ని అంగళ్లు మూసేస్తే అంగళ్ళకు భార్యలు పోవాలా, భర్తలు పోవాలా? ఇది ప్రాక్టికల్ డిఫికల్టీ సెలూన్స్ ఉన్నాయి. ఒక ప్రాబ్లెం పోజు చేసి, సాల్వ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఆలోచించాలి. కాబట్టి, రీజియన్‌వైజుగా, లోకాలిటీవైజుగా సెలవు దినాలు యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య: —అధ్యక్షా, షాప్సుకు, ఎంప్లాయీసుకు ఆదివారము సెలవుగా డిక్లేర్ చేస్తేనే అమలు జరగకుండా వుంటోంది. ఇటీవల నిజామాబాదు వెడితే అక్కడవుండే టెక్స్‌టయిల్స్ షాపులలోనివారు మేము ఆదివారముకూడ పనిచేస్తేతప్ప మాకువేతనాలు యివ్వడం లేదని చెప్పారు. ఇది శెలవుదినం అని నిర్దిష్టంగా చెప్పకపోతే ఏఒక్కరోజుకూడ శెలవు లేకుండా పోతుంది. అందువల్ల ఆదివారంగాని లేక ఆల్టర్‌నేటివ్‌గా ఫుల్‌డే— సోమవారంగాని, శనివారంగాని శెలవుదినంగా యివ్వాలితప్ప ఆదివారము ఒకరు, సోమవారము ఒకరు, అని కేటాయిస్తే ఏరోజుకూడ శెలవుదక్కకుండా పోయే ప్రమాదం ఉంది. అందువల్ల నిశితంగా ఆలోచించి నిర్దేశించి చెప్పవలసి వుంటుంది. లేబర్ డిపార్టుమెంటు పరిస్థితి మనకుతెలుసు. సరిగా కంట్రోలు

చేయగలమని చెప్పగలరా ? లేబర్ డిపార్టుమెంటు యిన్ఎఫెక్టివ్‌గా పనిచేస్తోంది ఇదిచెప్పడానికి ఇంకా తక్కువ మాట వాడినా సరిపోతుంది లేబర్ డిపార్టుమెంటువారు లేబరుకు సహాయం చేసేది పోయి మేనేజర్సుకు, ప్రొప్రైటర్సుకు సహాయం చేసే పరిస్థితిలో వున్నప్పుడు సక్రమంగా షాపులకు, ఎంప్లాయీలకు ఒక్కరోజుసెలవు యిస్తారనే పరిస్థితిలేదు లేబరుయూనియన్ వారు సండేతప్ప ఇతరరోజు సెలవుఇచ్చినట్లయితే లాభంలేదని రిప్రజెంటేషన్సు యిస్తున్నారు మంత్రిగారికి యిచ్చే వుంటారనుకుంటాను. అటువైపువారు చెప్పేవాదనకూడ సవ్యంగానే వుంది ఏదోఒకరోజు ఇదిమిద్ధముగా నిర్ణయించక పోతే ఎంప్లాయిసుకు వచ్చే బెనిఫిట్ లేకుండా పోతుందని వారుకూడ చెప్పారు. స్వపక్షంవారు, ప్రతిపక్షంవారు చెప్పిన భావాలను మంత్రిగారు తీసుకొని ఆదివారమే శెలవుదినంగా చేయాలి లేకపోతే వావిలాల గోపాలకృష్ణయ్యగారు యిచ్చిన అమెండుమెంటు ప్రకారం ఎనీ పుల్ డే అని ఖచ్చితంగా నోటిఫై చేయాలి. ఆదివారంనాడు షాపులన్నీ మూసేస్తే కన్సూమర్సుకు యిబ్బందికదా అనేది రావచ్చు ఆయా లోకాలిటీలలో ఎసెన్షియల్ కమోడిటీస్ అమ్మేషాపు లను ఒకటి, రెండింటిని నోటిఫై చేయాలి. ఇప్పుడుకూడ అదేపరిస్థితివుంది లేకపోతే మోనాపలీ ఏర్పడి బ్లాక్‌మార్కెటుజరిగే పరిస్థితి వుంటుంది. ఈసవరణను అంగీకరిస్తే బాగుంటుంది. వారంలో ఏదైనా ఒకరోజు సెలవు దినంగా యివ్వాలని చెప్పితే అది ఎంప్లాయిస్‌కు దక్కదు. లేబర్ డిపార్టుమెంట్ ఎఫెక్టివ్‌గా పంతును చేయలేదు. మంత్రిగారుచేద్దామనుకున్నప్పటికీ కూడ అది అమలు జరగదు కాబట్టి ఆదివారం సెలవుదినంగా చేస్తే బాగుంటుంది, యీ అమెండుమెంటు లేకుండా వుంటేనే బాగుంటుందని నాఅభిప్రాయము.

శ్రీ ఎస్. వెంకటనారాయణ — అధ్యక్షా, ఆదివారం సెలవు ఉంటుందనేది గత 20 సంవత్సరాలుగా అందరికి తెలిసిన విషయం ఆదివారం బ్యాంకులకు గవర్నమెంటు ఆఫీసులకు అన్ని సంస్థలకు సెలవు కావడంవల్ల రాజకీయ కార్యక్రమాలకు బహిరంగ సభలకు ఆరోజు అనుకూలంగా ఉంటుంది మరొకరోజు సెలవు అంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. మా జిల్లాలో సంతలు ఉన్నాయి. ఒక్కొక్క రోజున ఒక్కొక్కచోట సంత ఉంటుంది తాడేపల్లిగూడెంలో ఎన్నాళ్లుగానో ఆదివారంనాడు సంత ఉంటున్నది, లక్షల వ్యాపారం జరుగుతుంది. పెద్దాపురం, ద్వారపూడి ఇంకా అనేకచోట్ల సంతలున్నాయి. మంత్రిగారి అమెండుమెంటు ఆమోదిస్తే ఆదివారంకాని మరియొకరోజుకాని వారంలో సెలవుగా declare చేయడానికి అవకాశం ఉంటుంది ఆదివారంనాడే అన్నీ close చేస్తే, గౌరవసభ్యులు చెప్పినట్లు ఎవరైనా చచ్చిపోతే ఆరుగజాల మల్లుగుడ్డ అయినా దొరకడం కష్టం. ఆదివారం చావగూడదని భగవంతుని ప్రార్థించాలి; లేదా చచ్చిపోయినవారికి మల్లుగుడ్డ అమ్మవచ్చును అని అమెండుమెంటు తీసుకురావాలి. ఆదివారం కాకుండా మరొకరోజు close చేయాలంటే అనుమతి తీసుకుని చేయ వచ్చును హైదరాబాదు పట్టణాన్ని ఆరు బ్లాకులు చేసి ఒక్కొక్కచోట ఒక్క రోజు సెలవు ఇవ్వాలని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని చేయాలంటే ఆచరణ

సాధ్యం కాదు ఆదివారం అని పెట్టినా చట్టంనుంచి తప్పించుకుని పోతున్నారు. వారి ఇష్టంవచ్చిన రోజున సెలవు ఇవ్వవచ్చును అంటే ప్రయోజనం పోతుంది. ఒకటిన్నర, రెండు లక్షలు జనాభా ఉన్న పట్టణాల్లోకూడా ఇద్దరు ఇనస్పెక్టర్లు ఉంటున్నారు, వారు అన్నీ సరిగ్గా అమలు చేయలేకపోతున్నారు. 25 వేలకు ఒక ఇనస్పెక్టరును వేస్తే ఖచ్చితంగా అమలు చేయగలుగుతారు ఆదివారం సెలవు అని 90 % ఇప్పటికే ఆచరణలో పెడుతున్నారు అందువల్ల ఆదివారమే సెలవు దినంగా ఉంచి ఎవరికైనా కావాలంటే వేరే రోజుకు స్పెషల్‌గా అనుమతి ఇస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. కొన్ని గ్రామాలకు సంబంధించి దానిని మినహాయించాలని నేను చెప్పినట్లుగా పత్రికలలో వచ్చింది, సంతలు వున్న గ్రామాలలో ఆ యా రోజులకు అనుకూలంగా సవరించాలని చెప్పాను. మొత్తం exemption ఇవ్వాలని నేను చెప్పలేదు. నేను ప్రభుత్వం తెచ్చిన అమెండుమెంటును బలపరుస్తున్నాను.

శ్రీమతి జె ఈశ్వరీబాయి —అధ్యక్షా, ఆదివారమునాడు దుకాణాలు తెరచివుంటేనే బాగా ఉంటుందని నా అభిప్రాయం. చాలామంది అభిప్రాయం కూడా ఆ విధంగానే వుంది. ఆనాడు అందరికి leave వుంటుంది. ఆరోజున బజారు మూయకుండా వుంటే అందరు ఆనాడు కాస్త బజారుకు పోయి purchases చేసుకోడానికి అవకాశం వుంటుంది Throughout ఆంధ్రప్రదేశ్ అట్లాగే ఉండాలని కోరుతున్నాను. ఈమధ్య ఎల్లారెడ్డి పోయినపుడు ఆదివారం అంగళ్ళు లేక పోవడం ఇబ్బందిగా వుందని చెప్పారు. ఎవరైనా చచ్చిపోతే గుడ్డ కావాలన్నా ఎక్కడకు పోతారు, రోగంవచ్చి ఏదైనా ఇంజక్షన్ కావాలన్నా కష్టం. ఆదివారం open చేసి మిగతా రోజులలో రెండుమూడు షాపులు చొప్పున పర్మిషన్ ఇస్తే బాగుంటుందని నా ఉద్దేశం.

శ్రీ ఎన్. రాములు .—అధ్యక్షా, ఆదివారంనాడు సెలవు ప్రకటించడంతో ఉండే ఇబ్బందులనుగూర్చి చాలామంది చెప్పారు. ఆదివారంతోబాటు మరొక దినాన్నికూడా alternative గా ప్రకటిస్తే బాగుంటుంది. అట్లా ప్రకటించడంవల్ల వర్తకులు ఏదో ఒకరోజున అనుకూలతనుబట్టి మూసివేయడానికి వీలుంటుంది. రిజిస్ట్రేషన్‌లో ఆ దినాన్నే సెలవుదినంగా ప్రకటించడానికి ఒప్పుకుంటారు. సంత వున్నా మరొక కారణమున్నా ఒకదినంనాడు కొన్ని మరొకదినంనాడు కొన్ని మూసివేయవచ్చును. అప్పుడు ఎటువంటి ఇబ్బంది ఉండదని నా అభిప్రాయం. రిజిస్ట్రేషన్ ప్రతి సంవత్సరము renewal చేసే బదులు మూడు సంవత్సరాలకు ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకునే సౌకర్యం చేస్తే వర్తకులకు ఇబ్బంది వుండదు.

శ్రీ ఎం. పరాంకుశము (ఉనుకూరు) —అధ్యక్షా, ఆదివారం సెలవుదినంగా ప్రకటించినందువల్ల యజమానులకే కాకుండా కొనుక్కునేవారికికూడా ఇబ్బందులున్నాయని సభ్యులందరు గమనించారు. దానికి ప్రత్యేకముగా exemptions ఇవ్వాలని ఆలోచిస్తున్నారు. పని చేసేవారికి సెలవుదినం అనేది అవసరం. ఒక దినం అని పెట్టేబదులు వారంలో రెండు దినాలు alternate గా ఇస్తే—ఆదివారం కాని లక్ష్మివారంకాని అంటే—ఎవరికి ఇష్టమైన దినం వారు సెలవుదినంగా అమలు

చేసుకుంటారు. దానివల్ల పనివారికి వారంలో ఒకరోజు సెలవుదినం దొరుకుతుంది. కొనుక్కునేవారికి ఇబ్బంది లేకుండా పోతుంది.

శ్రీ ప్రగడ కోటయ్య:—అధ్యక్షా, ఈ బిల్లుమీద చర్చ సందర్భంలో ముఖ్యంగా ఒకటి రెండు విషయాలు చెబుతున్నారు గౌరవ సభ్యులు. శెలవు ఆదివారం ఉండాలా, సోమవారం ఉండాలా యేరోజు ఉంటే యెక్కువ ఉపయోగకరంగా ఉంటుందన్న అభిప్రాయం మన పెద్దలు చెబుతున్నారు కాని యే రోజయినా మొత్తంమీద దుకాణాలు ప్రతిరోజు తెరచడానికి వీలుగా చట్టం ఉండాలి ఆదివారం శెలవు వస్తుంది, సోమవారం శెలవు వస్తుంది, మంగళవారం శెలవు వస్తుంది అనేది కాకుండా ప్రతిరోజు అన్ని అవసరాలు ప్రజలు తీర్చుకొనడానికి వీలుగా మన దుకాణాలు తెరిచి ఉండాలి అని వారు చెప్పారు. ప్రతి మార్కెట్టు రెండురోజులు ఆదివారం, గురువారం, లేక ఆదివారం, శుక్రవారం లాంటి రెండు దినాలు శెలవు దినాలుగా పెట్టి సగము మంది ఒక రోజు శెలవుగా ప్రకటించుకోవడము, మిగిలిన సగము మరొక రోజు శెలవుగా ప్రకటించుకోవడము జరిగితే యెవరికీ యెలాంటి యెగ్జెంప్షన్సు యివ్వవలసిన అవసరంకూడా లేదు. మార్కెట్టులో అన్ని వస్తువులు అన్ని రోజులు దొరకాలి ఎవరయినా చచ్చిపోతే కప్పడానికి నాలుగు గజాల గుడ్డ కావాలంటే శెలవు దినంలో దొరకదు, శెలవునాడు ప్రాణాలు తీసుకుపోవద్దని యముని ప్రార్థించాలా అని మాధవరావుగారు అన్నారు. ఇది సాధ్యం అవుతుందా కాదా నాకు అర్థం కావడంలేదు. ప్రతి రోజు అన్ని వస్తువులు లభించాలి. బియ్యం కావాలంటే దొరకాలి పప్పులు కావాలంటే దొరకాలి, ఉల్లిపాయలు కావాలంటే దొరకాలి. చిల్లర వస్తువులు దొరకాలి. అన్ని వస్తువులు దొరకాలి. ఒకే రోజు మొత్తం మార్కెట్టును బందు చేయడంవల్ల యిది సాధ్యం కాదు. మార్కెట్టును రెండు భాగాలుగా విభజించినప్పుడు లేబరు యినస్పెక్టరు అజమాయిషీ అవసరంలేదు. మిగతా సగము దుకాణాలవారు మీరు వారంలో 6 రోజులు తెరిచారు కాబట్టి యీ రోజు తెరవడానికి వీలులేదు అని కంట్రోలు చేసే పరిస్థితులుకూడా ఉంటాయి. లేబరు యినస్పెక్టరు యేదో పెద్ద అజమాయిషీ చేయవలసిన అవసరంకూడా ఉండదు. రిజిస్ట్రేషన్నుకు సంబంధించి ప్రభుత్వానికి డబ్బు కావాలని లక్ష్యమా లేకపోతే రికార్డు పూర్వకంగా రికార్డుఅయి ఉండాలని లక్ష్యమా అని ఆలోచించినప్పుడు యివన్నీ రిజిస్టరై ఉంటేనేగాని అజమాయిషీ చేయడానికి అవకాశం ఉండదు అనుకున్నారు. ఇండస్ట్రీలలో స్మాలు స్కేలు యిండస్ట్రీసు, హెవీ యిండస్ట్రీసు ఒకసారి రిజిష్టరుచేసిన తరువాత యేటేటా రిజిష్టరు చేయవలసిన అవసరంలేదు. డబ్బు సంపాదించడమే ప్రభుత్వంయొక్క అభిప్రాయం అయితే తప్పనిసరిగా ప్రతి యేడు రిజిస్ట్రేషను చేయవలసిన అవసరం కనిపించడంలేదు. ఒకేసారి రిజిస్ట్రేషను చేసుకోవచ్చు. కాన్సిలు అయితే కాన్సిలేషను పంపించవచ్చు. పర్మనెంటు రిజిష్టరు ఉంటుంది. ప్రతి సంవత్సరం రిజిష్టరు వ్రాయాలంటే లేబరు కమిషనరుకు నలుగురు గుమాస్తాలు ఉంటేగాని రిన్యువలుకు వచ్చిన కాగితాలను చూడడానికి వీలులేదు. స్క్రిప్టు వర్కు

పెరుగుతుంది. కావాలంటే 15 రూపాయలు ఒకేసారి రిజిస్ట్రేషను ఫీజు తీసుకుని పర్మినెంటు రిజిస్ట్రేషను తీసుకుని కాన్సిలు అయితే రికార్డు చేసుకోవచ్చు. ఏటేటా రిజిస్ట్రేషను సరియైనదికాదు. దానివల్ల వర్తకులను హెరాస్ చేయడం జరుగుతుంది. వర్తకులందరూ మంచి వారనిగాని ఉద్యోగులందరూ మంచి వారని కాని నేను చెప్పను. సమాజంలోవున్నట్లే వర్తకులలోను ఉద్యోగుల లోనూ మంచివారు, చెడ్డవారు ఉంటారు. వర్తకులకు హెరాస్‌మెంటు లేకుండా చేయాలంటే రిజిస్ట్రేషను ప్రతి సంవత్సరం జరగాలనేటటువంటి విషయం మాత్రం ప్రభుత్వం విరమించుకోవడం మంచిది. సొంత యజమాని నాకు 10 గంటలు కష్టపడి పనిచేస్తే నేగాని పొట్టగడవదు, అవసరం అయితే ఆదివారం అయినా పనిచేస్తే నేగాని జరగటానికి అవకాశంలేదు అనుకున్నప్పుడు అతనిపై యెందుకు నిర్బంధం పెట్టాలని అడుగుతున్నాను. నేను 24 గంటలలో 20 గంటలు పనిచేయడానికి సిద్ధముగా ఉన్నాను. నేను యెలాంటి సిబ్బందిని పెట్టుకోకుండా కిళ్లీకొట్టు పెట్టుకుంటేగాని గడవదు అనే అతనిపైన యెందుకు నిర్బంధాలు ప్రయోగించాలి ? రావుగారు మాట్లాడుతూ చిన్న పిల్లకాయలను కొట్లలో పెట్టవద్దు అన్నారు. వ్యాపారం అనుభవం 10 సంవత్సరాలనుంచి కుర్రవానిని పంపిస్తేగాని 5-6 సంవత్సరాల అనుభవం ఉంటేగాని వ్యాపారం చేసే విధానం అతనికి తెలియదు. 15-16 సంవత్సరాల కుర్రవానిని తెస్తే అతను అనుభవంలేక 25 సంవత్సరాలు వచ్చేసరికి మొద్దు స్వరూపంగా ఉంటాడు, వ్యాపారం రాదు. వ్యాపారం చేసే అర్హతగాని యోగ్యతగాని రాదు. దుకాణాలు చిల్లరకొట్లు ఫ్యాక్టరీలు కావు. దుకాణంలో కూర్చున వస్తువుల పేర్లు తెలుసుకుని యేది యెట్లా అమ్మాలో తెలుసుకోవడం చిన్నప్పటినుంచి అర్థం చేసుకోవాలి. అన్నింటికి ఒకే పద్ధతిలో చిన్న పిలలను నిషిద్ధం అంటే యెట్లా ? సమాజంలోని ఆచార వ్యవహారాలు చూడాలి. నేతలో 6 సంవత్సరాల పిల్లకాయ కండెలు చుడతాడు. 10 సంవత్సరాలు వచ్చేసరికి మగ్గంలోకి వస్తాడు. వారిని నిషేధం చేస్తే వస్తులు ఉండాలి. అందువల్ల బట్టల దుకాణాలలో చిన్న పిల్లలను ఉంచకూడదంటే 16-17 సంవత్సరాలు వచ్చే సరికి సోమరిపోతుగా తయారవు తాడు. చిన్నప్పటినుంచి శిక్షణ యిచ్చినప్పుడే లోకంలో ఉపయోగపడతాడు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని మన శాసనాన్ని దానికి అనుగుణంగా రూపొందించుకోవాలి తప్ప అన్ని నిర్బంధాలు పెట్టి ఉన్నది ఊడిపోయే విధముగా చేయకూడదని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. వెంకటనారాయణ — మన ప్రగడ కోటయ్యగారి దృష్టికి ఒక అంశం తీసుకురావాలనుకుంటున్నాను. సంఘంలో వ్యక్తిగా వారానికి ఒక రోజు విశ్రాంతి తీసుకోవాలి నువ్వు బ్రతకాలి సంఘానికి నువ్వు ఉపయోగపడా లని నిర్బంధించే హక్కు ప్రభుత్వానికి ఉన్నదని యీ మధ్య పంజాబు హైకోర్టు తీర్పు యిచ్చిన విషయం కోటయ్యగారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య :—అతనికి సరిగా తిండి సంపాదించడానికి అతనికి అనుకూలమైనంత సేపు పని చేయవద్దని అభ్యంతరం చెప్పడంలో సబబు ఏమున్నది?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —పర్సనలు డిబేటు అవసరంలేదు.

శ్రీ కొండాలక్ష్మణ బాపూజీ :—అధ్యక్షా, గోవిందరావు గారు మాట్లాడుతూ, original గా యిచ్చిన అమెండుమెంటు అదేవిధంగా ఉండను కొని any day అనడముసరియైనది కాదు చాలా చిక్కులుంటాయి, అమలు చేయడము సాధ్యముకాదు ఏదైనా ఒక దినము ఖచ్చితముగా నిర్ణయము చేయ డముమంచిది. ప్రత్యేక పరిస్థితులలో alternation day యిచ్చే పవరు గవర్న మెంటుకు వుంటే సరిపోతుందేమో కాని shop keapers కి choice ఇవ్వకూడదు అన్నారు. తరువాత ఇచ్చినా అమెండుమెంటు సంతృప్తికరముగా వుందని మునిస్వామిగారు, అంజనరెడ్డిగారు సి. వి. కె. రావుగారు, కె. ఎస్. నారాయణ గారు, వావిలాల గోపాలకృష్ణయ్యగారు, నజీముద్దీన్‌గారు, మాధవరావుగారు, వెంకటనారాయణగారు, ఈశ్వరీబాయిగారు, పరాంకుశంగారు, కోటయ్యగారు చెప్పారు. వీరందరు implementation విషయములో నొక్కి చెప్పారు. సిబ్బందిని పెంచవలసినదిగా చెప్పారు. కేవలము shop close అయివున్నదా లేదాఅని కాకుండా employees ఎంతమంది వున్నారు? వారికి holi days ఇస్తున్నారాలేదా? వారిహక్కులు రక్షింపబడుతున్నవాలేదా అనేది చూడాలని అన్నారు. Work పెరుగుతున్న సందర్భంలో staff ని పెంచవలసిన అవసరము వుందని ప్రభుత్వము గుర్తించినది. డబ్బు వీలును దృష్టిలోపెట్టుకొని staff ని పెంచేఅవకాశము ఉంటుందని మనవిచేస్తున్నాను. Sunday holiday వుంటే బాగాఉంటుందా, వేరే దినము holiday వుంటే బాగుంటుందాఅనే అభి ప్రాయాలు సభ్యులు తెలిపారు. ఏదో ఒక్కరోజునే compulsory holiday వుండాలని ఎక్కువగా చెప్పడము జరిగింది. ఇది చిన్న గ్రామాలలో అమలు చేసే చట్టముకాదు. Urban areas తో, towns తో మొదలుపెట్టి, ఎట్లా వీలుంటుందో చూసి వేరేస్థలాలకు notify చేయబడుతుంది. Towns లో labour factory workers చాలా మందివుంటారు. గవర్నమెంటు ఉద్యోగులకు Sunday holiday, ఆదినము compulsory holiday కాకుండా వేరేదినము పెడితే ఇబ్బంది వుండదు. Shop emplyees కి కూడా రెండవదినము compulsory holiday దొరుకుతుంది అనేది ఎక్కువగా చెప్పడము జరిగింది. Choice వుండడము బాగావుంటుందని 2, 3 మిత్రులు మాత్రమే చెప్పారు. వారికి choice ఇవ్వండని పరాంకుశంగారు అన్నారు. కోటయ్యగారు కూడా అదే అభిప్రాయము తెల్పినట్లు వున్నది Choice వుండడము సరియైనది కాదనే అభిప్రాయమును అందరు వెలిబుచ్చారు. ఖచ్చితముగా ఒక దినము వుండాలని తెల్పారు. Different leaders of different parties తో consult చేశాను. Sun day వుండాలనే విషయముకాదు. Monday వుంటే, ఎక్కువ సౌకర్యముగా

వుంటుందని తెల్పడము జరిగింది. అది ప్రభుత్వానికి అంగీకారముగా వుంటుందని మనవిచేస్తున్నాను. Original amendment కి further amendment కో notice యిచ్చాను. మిగిలిన మైనర్ అమెండుమెంట్సుతోపాటు ఆ అమెండుమెంటును move చేయగలను ఈ అమెండుమెంటుతోపాటు ఈ బిల్లును అంగీకరించే పరిస్థితి వుందని మనవిచేస్తూ శలవుతీసుకొంటున్నాను.

శ్రీ జి. లచ్చన్న :—అధ్యక్షా, ఇదివరకు saloons అటువంటివాటికి exemption యిచ్చివున్నారు. ఈ act లో కూడ అటువంటి exemption పొందుపరచబడి వుంటుందికదా !

శ్రీ కొండా లక్ష్మణబాపూజీ :—Exemption వున్నది. అది చదివి వినిపించాను Section 64 ప్రకారం exemption ఇచ్చాము. Section '6' లో mandatary provision 'Sunday shall be closed' అని వున్నందున సెక్షన్ 61 ప్రకారం exemption ఇవ్వడానికి వీలుండదు అనే సందేహమును వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పినందున ఈసెక్షనులోనే ఒక provision add చేశాము. దానిప్రకారం ఎక్కడైన exemption యిచ్చి ఆ day కాకుండా ఇంకొకరోజు holiday ఇచ్చే అవకాశము వుంది. కొన్ని cases లో ఉద్యోగులకు holiday ఇచ్చి shops ని open గా వుంచుకోవచ్చు. దానికి సెక్షను 64 క్రింద exemption యిచ్చే సమస్య వున్నది. Medical shops వున్నవి. వాటిల్లోని employees కి holiday ఇవ్వమని చెప్పవచ్చుకాని complete గా close చేయాలని చెప్పడము బాగుండదేమో అనే అభిప్రాయము సభ్యులకు వున్నది. అటువంటి వాటికి ఆ విధమైన exemption వస్తుంది. Alternative day కొరకు provision ని ఇందులో add చేసుకొన్నాము.

Mr. Deputy Speaker —The question is :

"That the Andhra Pradesh Shops and Establishments (Amendment) Bill 1968, be read a First time".

The motion was adopted.

Sri Konda Lakshman Bapuji :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Shops and Establishments (Amendment) Bill, 1968, be read a Second time".

Mr. Deputy Speaker :—Motion moved.

Sri K. Govinda Rao :—I am not moving the amendment.

Mr Deputy Speaker :—The question is :

"That the Andhra Pradesh Shops and Establishments (Amendment) Bill, 1968, be read a Second time".

The motion was adopted.

Clause 2

Sri Konda Lakshman Bapuji :—Sir, I beg to move :

"Delete sub-clause (1) of clause (2)".

Mr. Deputy Speaker :—Amendment moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is :

"Delete sub-cluase (1) of clause (2)".

The amendment was adopted.

Sri Konda Lakshman Bapuji :—Sir I beg to move :

"In sub-clause (iv) of Clause 2 for the expression 'but does not include .. amusement or entertainment" substitute the expression 'and such other establishments as the Government may by notification declare to be a shop for the purpose of this Act but does not include a commercial establishment'"

Mr Deputy Speaker :—Amendment moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is:

"In sub-clause (iv) of Clause 2 for the expression 'but does not include amusement or entertainment', substitute the expression' and such other establishments as the Government may, by notification, declare to be a shop for the purpose of this Act but does not include a commercial establishment".

The motion was adopted.

Mr. Deputy Speaker :—The question is :

"That Clause 2, as amended do stand part of the Bill".

The motion was adopted.

Clause 2, as amended, was added to the Bill.

Clause 3

Mr. Deputy Speaker :—Sri K. S Narayana is not present in the House.

Sri Konda Lakshman Bapuji :—Sir I beg to move :

"Delete sub-clauses (i), (iii) and (iv) of clause 3."

Mr. Deputy Speaker :—Amendment moved.

(Pause)

Mr. Deputy Speaker .—The question is :

"Delete sub-clauses (i), (iii) and (iv) of Clause 3".

The motion was adopted.

Mr. Deputy Speaker .—The question is :

"That Clause 3, as amended, do stand part of the Bill".

The motion was adopted.

Clause 3, as amended, added to the Bill.

Clause 4

Sri Konda Lakshman Bapuji :—Sir, I beg to move :

"In sub-section (1) of new section 3-A delete the words 'and on being satisfied about its correctness".

Mr. Deputy Speaker :—Amendment moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is:

"In sub-section (1) of new section 3-A Delete the words 'and on being satisfied about its correctness".

The motion was adopted.

Mr Deputy Speaker :—The questioni s·

"That Clause 4, as amended, do stand part of the Bill".

The motion was adopted.

Clause 4, as amended, was added to the Bill.

Clause 5

Sri Konda Lakshman Bapuji —Sir, I beg to move:

"For proviso in sub-clause (ii) of clause 5, substitute the following:

'Provided that nothing in this section shall apply to the sale of

(i) Newspaper,

(ii) Flowers,

(iii) Pan,

(iv) Vegetables and fruits,

(v) Such other goods as the Government may by notification specified from time to time".

Mr Deputy Speaker ·—Amendent moved.

(Pause)

Mr. Deputy Speaker.—The question is ·

"For the proviso in sub-clause (ii) of clause 5 substitute the following:

'Provided that nothing in this section shall apply to the sale of

(i) Newspaper,

(ii) Flowers,

(iii) Pan,

(iv) Vegetables and fruits, and

(v) Such other goods as the Government may by notification specify from time to time".

The motion was adopted.

Mr Deputy Speaker :—The question is:

"That Clause 5, as amended, do stand part of the Bill".

The motion was adopted.

Clause 5, as amended, was added to the Bill.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ·—అధ్యక్షా, చాలా పెద్ద విషయాల్లో కొత్త నిర్ణయాలు తీసుకొన్నారు. అందరూ ఏకగ్రీవంగా ఒప్పుకొంటున్నామని భావించవచ్చు. అయితే షాప్ ఎంప్లాయిస్ పెద్ద గ్రీవెన్స్ వుంది. వారిని సాటిస్‌ఫై చేయటానికి ఎడ్మినిస్ట్రేషన్ సైడ్ చాలా బాధ్యతవుంది. పీపుల్‌ను మనం ఇప్పుడు సాటిస్‌ఫై చేశాముకాని ఎంప్లాయీస్‌ను సాటిస్‌ఫై చేయటానికి ఎడ్మినిస్ట్రేషన్ సైడ్ చాలా జాగ్రత్తగా చూడాలి. ఇప్పుడే ఎంప్లాయీ సాటిస్ ఫై

కాగలుగుతాడు. సన్‌డె హాలీడే ముందే హాలీడె అవుతున్నది. అయితే కొన్ని దుకాణాలకు ముందే సజెస్టన్ ఇచ్చాము. అటువంటివాటిని, ఎక్కడైతే డిక్లరేషన్ ఇవ్వబడిందో అటువంటివి ఆ ఇన్‌స్టిట్యూషన్‌కు, ఆయా చాంబర్స్‌కు ముందే ఇస్తే ఏ దుకాణం తెరచివుంటుందో తెలుస్తుంది. కనుక దానికి వైడర్ పబ్లిసిటీ ఇవ్వకపోతే నష్టం వస్తుంది. ఇక చిన్న చిన్న ఎమెండ్‌మెంట్స్ కొన్ని చేశాము. వాటిని ఇంప్లిమెంట్ చేయటానికి మిషనరిని ఆ విధంగా డెవలప్ చేయాలి. పెద్ద వ్యాపారస్తుని వద్ద కాని చిన్న వ్యాపారస్థుని వద్ద కాని ఎంప్లాయిగా వున్న అన్యాయమైన కేటగిరి మరోటిలేదు. సేల్స్‌టాక్స్ ఎకౌంట్సులో తప్పులు వ్రాసేది వారే. ఇన్‌కమ్ టాక్స్ ఎకౌంట్స్‌లో తప్పులు వ్రాసేది వారే. ఇన్ని చేసినా వీరి మీద కోపం వస్తే బయటకు తోసేస్తారు. తప్పుడు లెక్కలు వ్రాసినందుకు నేను చెప్పడంలేదు కాని వారి ఉద్యోగానికి తగు రక్షణ మనం కల్పించాలి. వాటిని ఎలా బెటర్ చేయటానికి మంత్రిగారు పూనుకొంటారో చెబితే వారు కూడా సాటిస్‌ఫై కావటానికి వీలుంటుంది. వార్కి నాడు అసంతృప్తితో వున్నారు. ప్రపంచంలో ఎవడికివాడు నిలబడి ఎసర్టు చేసుకోలేకపోతే వాడికి హక్కు రాదు. ఇక్కడ వీరికి స్టేటు హెల్ప్ ఇస్తే తను నిలబడగల్గుతారని మనవిచేస్తున్నాను.

Mr Deputy Speaker .—The Question is :

"That Clause 6 do stand part of the Bill"

The motion was adopted.

Clause 6 was added to the Bill.

CLAUSE 7

Sri K Lakshman Bapuji .—Sir, I move :

"For the existing privios in clause 7 substitute the following :

'Provided that where an employee works on any day for the purpose of stock-taking and preparation of accounts, the spread over shall not exceed fourteen hours in any such day on payment of overtime wages'

Mr Deputy Speaker —Amendment moved

Mr Deputy Speaker .—The question is

"For the existing provision clause 7 substitute the following :

'Provided that where an employee works on any day for the purpose of stock-taking and preparation of accounts, the spread over shall not exceed fourteen hours in any such day on payment of overtime wages'

The motion was adopted.

Mr. Deputy Speaker .—The question is :

"That clause 7, as amended, do stand part of the Bill"

The motion was adopted.

Clause 7, as amended, was added to the Bill.

CLAUSE 8

Sri K Lakshman Bapuji —Sir, I moved

"For sub-clauses (i) and (ii) substitute the following:

(i) For sub-section (1) the following sub-section shall be substituted, namely -

(1) Every shop shall remain closed on every Monday which shall be a holiday for every employee in the shop :

Provided that the Government may by notification specify in respect of any shop or class of shops, any day in the week instead of Monday, on which day such shop or class of shops shall remain closed

(ii) In sub-section (2)....

(1) For clause (a) the following clause shall be sustituted, namely

"(a) The Government may, by notification, require in respect of any specified class of shops that they shall, in addition to the weekly holiday mentioned in sub-section (1), be closed for one-half day in such week-day in every week as may be fixed by the Government"

(2) In clause (b) the words 'commencing at the hour in the afternoon 'shall be omitted "

Mr Deputy Speaker —Amendment moved

Mr Deputy Speaker .—The question is :

"For sub-clauses (i) and (ii) substitute the following -

(i) For sub-section (1) the following sub-section shall be substituted, namely .-

(1) Every shop shall remain closed on every Monday which shall be a holiday for every employee in the shop :

Provided that the Government may by notification specify in respect of any shop or class of shops, any day in the week instead of Monday, on which day such shop or class of shops shall remain closed.

(ii) In sub-section (2)-

(1) For clause (a) the following clause shall be substituted, namely -

"(a) The Government may, by notification, require in respect of any specified class of shops that they shall, in addition to the weekly holiday mentioned in sub-section (1), be closed for one half day in such week-day in every week as may be fixed by the Government"

(2) In clause (b) the words 'commencing at the hour in the afternoon' shall be omitted

The motion was adopted

Mr Deputy Speaker :—The question is :

"That Clause 8, as amended, do stand part of the Bill."

The motion was adopted.

Clause 8 as amended, was added to the Bill.

CLAUSE 9

Mr. Deputy Speaker :—The question is :

"That Clause 9 do stand part of the Bill"

The motion was adopted

Clause 9 was added to the Bill

CLAUSE 10

Sri K. Lakshman Bapuji ,—Sir, I moved :

"For the existing proviso in clause 10 substitute the following;

'Provided that where an employee works on any day for the purpose of stock-taking and preparation of accounts, the spread over shall not exceed fourteen hours in any such day, on payment of over-time wages'."

Mr. Deputy Speaker :—Amendment moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is :

"For the existing provision in clause 10 substitute the following ;

'Provided that where an employee works on any day for the purpose of stock-taking and preparation of accounts, the spread over shall not exceed fourteen hours in any such day, on payment of over-time wages'."

The motion was adopted.

Mr. Deputy Speaker : —The question is :

"That Clause 10, as amended, do stand part of the Bill"

The motion was adopted.

Clause 10, amended, was added to the Bill.

CLAUSE 11 TO 13

Mr. Deputy Speaker :—The question is :

"That Clauses 11 to 18 do stand part of the Bill."

The motion was adopted.

Clauses 11 to 13 were added to the Bill.

CLAUSE 14

Mr. Deputy Speaker :—Mr. K. S. Narayana has given notice of two amendments. He is not here. The question is ;

"Clause 14 do stand part of the Bill".

The motion was adopted.

Clause 14 was added to the Bill

CLAUSE 15

Sri K. Lakshman Bapuji :—Sir, I move :

"That in Section 60-A, After the word 'day' occuring their the expuression or a part of the day' may be insernted."

Mr. Deputy Speaker :—Amendment moved,

(Pause)

Mr. Deputy Speaker :—The question is :

"In section 60-A, after the word 'day' occuring therein, the expression, 'or part of a day' may be inserted."

The motion was adopted.

Mr Deputy Speaker :—The question is :

"That Clause 15, as amended, do stand part of the Bill."

The motion was adopted

Clause 15, as amended, was added to the Bill.

CLAUSE 16

Mr. Deputy Speaker :—There is an amendment given notice of Smt. B Jayaprada and Sri G. Sivaiah to Section 64 of the Principal Act. which is not before the House.

The question is .

That Clause 16 do stand part of the Bill".

The motion was adopted

Clause I6 was added to the Bill

CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

Mr Deputy Speaker :— The question is :

That "Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

The motion was adopted.

Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri Konda Lakshman Bupuji :— I beg to move :

"That the Andhra Pradesh Shops and Establishments (Amendment) Bill, 1968 be read a third time"

Mr Deputy Speaker .— Motion moved

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :—అధ్యక్షా ! శ్రీ తావిలాల గోపాల కృష్ణయ్యగారు చెప్పిన దాంట్లో యదార్థమున్నదండి. ఈ shop employees అనుకున్నంత organised గా లేరు. అదే కాకుండా వారి సంఖ్య చాలా తక్కువగా వుంటుంది. ప్రతి ఒక్క establishment లో, ప్రతి shop లో కూడా వారు shop wise గా కూడా తమ organisations ను develop చేసుకొని యజమానితో తమ యొక్క bargaining capacity పెంచుకొనే పరిస్థితులు కూడా వుంటవి. అందుకు వారి రక్షణ ప్రభుత్వోద్యోగుల తరఫు నుండి ఎక్కువగా వుండే అవసరం వుంటుందనే విషయం గవర్నమెంటు కూడా గుర్తించింది. అందుకుగాను వీలున్నవాడికి staff ను కూడా పెంచాలనే అభిప్రాయమున్నది. వ్యక్తిగతంగా ప్రతి షాపు employees వేరే organisations పెట్టుకొనేటటువంటి పరిస్థితి లేకున్నా నేడు గుమాస్తాల ఎసోసియేషన్ అనే పేరుతో సంఘాలను పెట్టుకొని, వారి యొక్క employees యొక్క హక్కులకు రక్షించే కొరకు ప్రయత్నం చేస్తున్నారండి.

శ్రీ పి. సుబ్బయ్య :—ఇపుడు staff లేక కాదండి వున్న staff effective గా పని చేయడం లేదనేది, employees కు రక్షణ కల్పించడం లేదు అని... . ...

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :—సుబ్బయ్యగారికి బహుశః తెలియదేమో. మా దగ్గర staff తక్కువగా వున్నది. జిల్లాలలో కూడా చాలా తక్కువగా వున్నదండి

శ్రీ పి. సుబ్బయ్య :—Staff ను పెంచడానికి అదనంగా వేయడానికి నాకేమీ అభ్యంతరం లేదు. కాని వున్న వారైనా effective గా చేయడంలేదు.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :—దానికి ఒక measuring rod ఏమీ లేదు. అధ్యక్షా! ఉన్న staff కూడా effective గా చేస్తున్నారా లేదా అనేటువంటి measuring rod లేదు. It is an assessment much based on the opinion and sometimes led by personal assessment. కాని ఎక్కడైనా ఆ విధంగా ప్రత్యేకమైన ఉద్యోగి విధిగా పూర్తి చేయడం లేదు, సరిగా పని చేయడంలేదు అని తెలిసినట్లుగా వుంటే మా దృష్టికి తీసుకు వస్తే మేము తగిన చర్య తీసుకుంటాము. మిత్రులు వావిలాల గోపాలకృష్ణయ్య గారు చెప్పిన దాంట్లో ఒకటి వుందండి దానికి wider publicity, యిచ్చి ఎక్కడైనా exemption యిస్తామనే సంగతిగా వారన్నారు. G O. కాకుండా ఇంకా వేరే ఏ విధంగా షాపులన్నీ కూడా ఆయా areas లో ఏ ఏ రోజులలో మూసినట్లైతే బాగుంటుందో కూడా గమనిస్తామండి. Second reading సమయంలో ఎవరో మిత్రులు ఒక సూచన చేశారు. దాని యొక్క implications విషయంలో Law and rules ఏమైనా comprehensive గా circulate చేసి, print copies కూడా employees కు ఒకవైపున, shop owners కు ఇంకొకవైపున ఉపయోగంగా వుండేటట్లు అందిస్తే బాగుంటుందనేటటువంటి ఒక సలహా యిచ్చినారండి. అది చక్కని సలహా Definite గా మంచి సలహా. I am going to consider that for implementation. అది నా విశ్వాసమండి ఈ నూతన amendment ద్వారా ఒకవైపున employees కు, ఒక వైపున shop owners కు, ఇంకొక వైపున ప్రజలకు ఎక్కువ న్యాయం జరగగలదని.

శ్రీ ఎమ్. వెంకటనారాయణ :—గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ sales tax Income tax తప్పుడు లెక్కలు వ్రాస్తారు, ఈ గుమాస్తాలు అని చెప్పడం న్యాయంకాదు అధ్యక్షా. దానిని records నుంచి తొలగించాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker .— The question is

"That the Andhra Pradesh Shops and Establishments (Amendment) Bill, 1968, be read a third time".

The motion was adopted

## THE ANDHRA PRADESH MUNICIPALITIES (AMENDMENT) BILL, 1968

The Minister for Municipal Administration & Forests (Shri N, Chenchurama Naidu) : I beg to move :

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1968, as reported by the Regional Committee, be read a second time."

Mr. Deputy Speaker —Motion moved.

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :—ప్రస్తుతం Act ప్రకారం ఒకసారి wards నిర్ణయించిన తదుపరి 10 సంవత్సరాలవరకు మార్చడానికి Government కు కూడా అధికారం లేదు. అట్లా వున్నందువల్ల కొన్ని practical dificulties వస్తున్న కారణంగా 10 సంవత్సరాల నియమం తీసేసి Elections ముందు ఎప్పుడైనా wards కు మళ్లీ finalise చేయడానికి, మార్పు చేయడానికి కూడా ప్రభుత్వానికి అధికారం యిద్దామని ముఖ్యంగా ఈ amendment ను తీసుకురావడం జరుగుతున్నది రెండవది ఇపుడు మునిసిపాలిటీలలో సామాన్యంగా ప్రతి సంవత్సరం April నెల 1 వ తేదీ నుంచి మాత్రమే మునిసిపల్ Jurisdiction లో ఏదైనా మార్పు అంటే Municipal jurisdiction లో కలవడం కాని, లేకపోతే తీసివేయడం కాని జరగడానికి, ప్రస్తుత Act లోని provison ననుసరించి వున్నది అదే కాకుండా మళ్లీ ప్రతి సంవత్సరం అక్టోబర్ మొదటి తేదీనుంచి కూడా అంటే సంవత్సరానికి రెండు సార్లు ఈ మార్పు చేయడానికి అవకాశం యివ్వవలసినదిగా గవర్నమెంటుకు అధికారం యివ్వవలసినదిగా కోరడం. ఈ రెండు amendments దీంట్లో వున్నాయి. ఇది చాలా స్వల్పమైన amendments దీని విషయంలో ఎక్కువ తర్కించడానికి కూడా అవకాశం లేదు. Simple amendments కాబట్టి దీనిని చర్చించి ఆమోదించాలని నేను కోరుతున్నాను.

శ్రీ వి. నారాయణమూర్తి (పెద్దాపురం).—ఇపుడు ప్రవేశపెట్టబడిన amendments లో వున్న విషయాలకు ప్రస్తుతం అమలులో వున్నచట్టంలోనే ఒక సెక్షన్‌లోనే కొన్ని అవకాశాలు వున్నాయి. ఏదైనా ఒక ప్రాంతాన్ని మునిసిపాలిటీ నుంచి తొలగించడానికి గాని, చేర్చడానికి గాని ప్రస్తుతం వున్న చట్టంలోనే అవకాశాలున్నాయి. అయినప్పుడు మళ్లీ amendment లను ఎందుకు తీసుకువస్తున్నారో అది మరి నాకు అర్థంకాలేదు. ఇప్పుడు అనేక Municipalities లో ఈ wards విభజన, లేక కొన్ని ప్రదేశాలు తొలగించడం కాని చేర్చడం కాని కేవలం అక్కడ వుండేటటువంటి అధికార వర్గమునకు సంబంధించినటువంటి వాని యొక్క అభిప్రాయము తోటి, సలహా తోటి జరుగుతున్నాయి. అనేక మునిసిపాలిటీలలో ఎన్నికలముందు వార్డులు విభజన చేయడం, ఆ వార్డుల విభజన అనేటటువంటిది కూడా rules కి విరుద్ధంగా జరగడం, ఇందులో అనేక సంవత్సరాల నుంచి వున్నటువంటి పట్టణాలలోని భాగాలను వేరు చేయడానికి వీల్లేనటువంటి పరిస్థితి వున్నప్పటికి కూడా వేరు చేస్తున్నటువంటి సందర్భాలు అనేకం వున్నాయి. ఉదాహరణకు Samalkot మునిసిపాలిటీలో వున్నటువంటి 15 వ వార్డుగా వుండేటటువంటి ఒక పేటను మరి పట్టణానికి కొంచెం దూరంగా వున్నదనే అభిప్రాయం తోటి దానిని మునిసిపాలిటీ నుంచి విడదీసి వేరే పంచాయితీగా చేసి ప్రకటించారు, ఎన్నికలముందు. అది కేవలం స్థానికంగా వుండేటటువంటి వ్యక్తులకు అనుకూలంగా చేయడం కోసమే ఆవిధంగా కొంత

ఆ భాగాన్ని విడదీశారు. మిగిలినటువంటి పట్టణాలను కూడా తమ యిష్టం వచ్చినట్లుగా అది వార్డు అంటే ఒక అర్థం అయేటట్లుగా కాని, ప్రాతిపదిక అనేది కూడా లేకుండా విడదీసి ఆవిధంగా చేశారు, ఈవిధంగా అనేక మునిసిపాలిటీలలో జరుగుతున్నాయి. ఈవేళ మొన్న కొవ్వూరు మునిసిపాలిటీలో కూడా కొంత భాగాన్ని చేర్చారు. ఈ భాగాలను చేర్చాక మళ్లీ తొలగించారు. ఇదంతా ఒక పద్ధతి లేకుండా పోతున్నది. అందువల్ల ఈ వార్డుల విభజన అనేటటువంటిది, దాంట్లో కూడా ఒక క్రమమైనటువంటి పద్ధతి లేకుండా అక్కడ ఎవరో కొంతమంది పలుకుబడి కలిగిన వ్యక్తులు వుంటే వారికి అనుకూలంగా వుండడం కోసం ప్రభుత్వం వారి యిష్టం వచ్చినట్లుగా ఆ వార్డుల విభజన చేయడం. లేకపోతే తొలగించడం మునిసిపాలిటీలలో తమకు అనుకూలమైనటు వంటి ప్రక్కనున్నటువంటి గ్రామాలను వార్డ్లను కలపడమనేటటువంటివి చేస్తున్నవి ఇది చాలా లోపభూయిష్టంగాను అక్రమంగాను చట్టవ్యతిరేకంగాను కూడా వుంటున్నది ఇదేవిధంగా కొన్ని మునిసిపాలిటీలనుంచి భాగాలను విడదీయడమనేటట్లయితే అది కూడా సక్రమంగా లేదు. ఎందుకంటే కొన్ని ముఖ్యమైనటువంటి పారిశ్రామిక ప్రాంతాలను కాని, లేకపోతే ఏదైనా భయమున్నటువంటి area నే గాని విడదీయడానికి గాని అందుకేనో విడదీసే కమిటీలు ఏర్పాటు చేయడానికిగాని అందులో ఏదో సవరణ వున్నది. మరి ఆ సవరణ ప్రత్యేకంగా పెట్టవలసిన అవసరంలేదు. ఇపుడున్నటువంటి పట్టణాలలో ఏవైనా భాగాలను చేర్చడానికి గాని, లేకపోతే విడదీయడానికిగాని అవకాశంవున్నది. అందువల్ల ఇది కేవలం అధికార వర్గానికి సంబంధించి నటువంటి వ్యక్తులకు అనుకూలంగా చేయడం కోసమే ప్రత్యేకంగా ఈ సవరణ తీసుకురావలసిన అవసరం నాకేమీ కన్పించడం లేదు. తరువాత

ఇప్పుడు ఉన్నటువంటి wards విభజన ఎన్నికలముందు అనేటట్లయితే అక్కడ ఉండేటటువంటి పార్టీలయొక్కగాని లేకపోతె అప్పుడు ఉన్నటువంటి Council యొక్క సలహాతోగాని విడదీసేటటువంటి అవకాశం ఉండాలి. ఎందుకంటె, సామర్లకోటలో జరిగినటువంటి wards విభజన చూచినట్లయితే ఒక Special Officer పరిపాలనలో ఉండగా wards విభజన ప్రారంభించారు. అక్కడ Advisory Committee అని చెప్పి ఒక ex-councillor యొక్క ఒక ex-chairman యొక్క advice తీసుకోవాలని అన్నారు. ఆ విధంగా ఆ కమిటీ ఇచ్చి నటువంటి advice ఉండగా, దానిని మళ్లీ తిరగతోడి ఆ proposal నుపూర్తిగా మార్చివేసి తిరిగి మళ్లీ wards పునర్నిర్మాణం చేసి కమిటీకి తెలియకుండానే ప్రభుత్వం direct గా ఆ wards విభజనకు ప్రయత్నించింది. ముందు ఇచ్చి నటువంటి కమిటీ సలహాలను పాటించడంగాని లేకపోతే తిరిగి ఏదైనా మార్పు చేయవలసివచ్చినప్పుడు కమిటీ సలహా అడగడంగాని లేకుంటేనే కమిటీ ఇచ్చిన సలహాకు ప్రభుత్వం చేసిన విభజనకు ఏమీసంబంధం లేకుండా పూర్తిగా మార్చి చేసి ఆ ప్రకారంగా ఎన్నికలు ప్రకటించారు. అందువల్ల ఇటువంటి అక్రమాలు అన్నికూడా అధికార వర్గానికి సంబంధించినటువంటి వ్యక్తికి అనుకూలంగా

చేసేటటువంటి విధానము సాగకుండా చేయవలసిన అవసరం ఉన్నది. అందుచేత ఈ విషయంలో ప్రభుత్వము తమకు అనుకూలమైనటువంటి పరిస్థితులలో ఈ సవరణ తీసుకురావడం న్యాయంకాదు. అవన్నీ wards విభజన అనేటటువంటిది అక్కడ అధికారంలో ఉండేటటువంటి council గాని లేకపోయినట్లయితే అక్కడ ఉండేటటువంటి ex-Councillors గాని Chairman గాని ఆ committee యొక్క సలహామీద జరిగేటట్లు చూడవలెనని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అందువల్ల ఈ వేళ ఈ సవరణ చూచినట్లయితే, దీని ఉద్దేశంలో, ఇందులో ఇలా చెప్పారు ప్రస్తుతము పారిశ్రామిక colony లో పౌర పరిపాలన చాలా సందర్భాలలో వాటికి సంబంధించిన నిర్మాణవర్గముచే నిర్వహింపబడుచున్నది. అట్టిప్రాంతము ప్రకటించు నిమిత్తం అందుకు సంబంధించిన ప్రాంతముల తగినదని భావించబడినట్టి మునిసిపాలిటియొక్క అధికారములో ఆ సంఘం అధికారము తీసుకొనుటకు ప్రతిపాదింపబడినదని ఈ ఉద్దేశములో చెప్పబడినది.

శ్రీ ఎన్. చెంచురామనాయుడు:--అది తరువాత అండి.

శ్రీ వి. నారాయణమూర్తి:--అందువల్ల, ఇప్పుడు ఉండేటటువంటి ఈ wards విభజన విషయంలో అక్కడ ఉండేటటువంటి స్థానికులయొక్క, కమిటీ యొక్క సలహాలతోటి న్యాయంగా చేసేటట్లు చూడవలెనని కోరుతున్నాను.

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్టణము --2)--అధ్యక్షా, wards విభజన విషయంలో 10 సంవత్సరముల కొకసారి అవకాశం ఉన్నా, మరల 2 సంవత్సరాలకు, ఎన్నికలముందు ఒకమాటు wards విభజనకు అవకాశము ఇవ్వమని కోరడం జరుగుతున్నది. నిజంగా నిన్నగాక మొన్న వైజాగ్ ఎన్నికలు జరిగినాయి నిజంగా 10 సంవత్సరాల చట్టాన్ని అమలు జరిపిందా మన ప్రభుత్వము అని ఆలోచించితే ఇప్పుడు amendment తీసుకొని వస్తున్నారంటే దాని అనుభవాలు తీసుకొని రేపు అక్కడ అధికారములో ఏ వర్గము అయితే ఉన్నదో ఆ వర్గానికి, దానికి సరిపోయే విధంగా wards విభజన చేసుకోడానికి ఇదిముందు plan తప్ప వాస్తవంగా చట్టములో ఉన్న 10 సంవత్సరములకొకసారి అనేది, ఇదివాస్తవము అయినదికూడా. మా wards విభజన చూచుకుంటె, అక్కడ 10 years కాలేదు మళ్లీ విభజన చేయటం జరిగింది. అక్కడ అధికారములో ఉన్నపార్టీ.

శ్రీ ఎన్. చెంచురామనాయుడు --Vizag కు సంబంధించి అది old act క్రింద ఉన్నది. New Act వచ్చిన తరువాత 10 సంవత్సరాలు. అయితే old act క్రింద Vizag లో wards విభజనయింది. అందువల్ల ఈమాత్రం సవరించడానికి అవకాశం ఉండినది. దాని ప్రకారంగా గుంటూరుగాని వైజాగ్ గాని ఇవి old Act క్రింద ఉన్న మునిసిపాలిటీలు కాబట్టి ఇది చేయడం జరిగింది. కొత్త Act అమలులోకి వచ్చినతరువాత 10 సంవత్సరములవరకు చేయకూడదు కాబట్టి ఇప్పుడు కొత్త Act లో provision ఉన్నది.

శ్రీ పి. సన్యాసిరావు:--ఏదైనా ఒకటి మాట్టుకు నిజము. 10 సంవత్సములకొకసారి wards విభజన అన్నప్పుడు 5 సంవత్సరములకొకసారి పెట్టుకోవడం సరిఅయినది కాదని నేను అనుకొంటున్నాను. దీనికి అనేక కారణాలు

కూడా ఉన్నాయి. మరి ఈ పరిస్థితులలో wards విభజన 10 సంవత్సరముల కొకసారి అని Act లో ప్రవైతే ఉన్నదో దాని ప్రకారం ఉండడం చాలా మంచి దని ఆ ప్రకారంగా ఉన్ననాడే ఆ wards లో పనిచేస్తున్న Councillors అక్కడ ఉన్న ప్రజలు తమ ఇష్టమువచ్చిన అభ్యర్థిని ఎన్నుకోడానికి అవకాశం ఉంటుంది తప్ప 5 సంవత్సరములకొకసారి wards విభజన చేసినట్లయితే, దాని వలన స్వయంగా ఆలోచించకుండా తదితర తప్పుడు మార్గాలు అవలంబించడానికి ఈ change అవకాశం ఇస్తుందని నేనుఅనుకొంటున్నాను. ఇక కొత్తగా ఈచట్టములో సంవత్సరానికొకమారు కలపవలసిన ప్రాంతాలు కలుపుకోడానికి మన చట్టములో అవకాశము ఉన్నది. కాని 2 మార్లు కలుపుకోడానికి అవకాశాన్ని ప్రభుత్వము ఈ చట్టము ద్వారా కోరుతున్నది. రెండుమార్లు దేనికో నాకు అర్థం కావడం లేదు! ఎప్పటికప్పుడు change చేసుకోడానికా? ఉదాహరణకు మా ప్రాంత ములో చూచుకొంటె, విశాఖపట్నముకు సంబంధము లేనటువంటి ప్రాంతాలను ఆ మునిసిపాలిటీలో కలపడం జరిగింది. ఆ ప్రాంతాలు కలిపి 8 సంవత్సరాలు అయినప్పటికీ, ఇప్పటికి కూడా విశాఖపట్నం మునిసిపాలిటీ ఆ ప్రాంతాల పట్ల ఏ విధమైన శ్రద్ధ తీసుకోవడం లేదు పన్నులు మట్టుకు ఇష్టంవచ్చినట్లు పెంచారు. ఆ ప్రజలకు lighting మంచినీళ్ళు కూడా supply చేయలేని పరిస్థితులు ఉన్నాయి. అంతేకాకుండా కొత్తగా కొన్ని ప్రాంతాలు కలపాలని అనుకొన్న ప్పుడు, దానికి కొంత భౌతిక పరిస్థితులు కూడా ఆలోచించాలి. అటువంటిదేమీ లేకుండా ఈ ప్రాంతాలు ఈ పంచాయితీలో ఉన్నట్లయితే లాభము లేదు, మునిసి పాలిటీలో కలిపినట్లయితే ఎన్నికలలో ఉపయోగపడుతుంది, బాగుంటుందనే ఉద్దేశంతోనే మా గ్రామాలు మునిసిపాలిటీలో కల్పడం జరిగింది. రెండవ కారణం ఏమిటంటె, చుట్టుప్రక్కల ప్రాంతాలలో ఈ industries బాగా devolop అవుతున్నాయి. Vizag కు ఎటూ సంబంధం లేకుండా ఉన్న ప్రాంతా లలో develop అయినాయని చెప్పుతూ విశాలమైన విశాఖపట్నము మునిసి పాలిటీని స్థాపించడానికి మన ప్రభుత్వము శ్రద్ధతీసుకొని taxes industries నుంచి సంపాదించడానికని ఒక కారణము చెప్పుతున్నారు. పోనీ, ఆ industries నుంచి డబ్బు సంపాదించడానికైనా ప్రభుత్వము ఆలోచించిందా అంటె, 78 లక్షల రూపాయలు కోరమండల్ fertilizers కు పన్ను వేస్తే మన ప్రభుత్వము 2 లక్షల రూపాయలు సంవత్సరానికి ఇచ్చేటట్లు ten years agreement అంగీకరించిందంటె మరి కొత్త ప్రాంతాలు ఈ మునిసిపాలిటీలో కలపడం వల్ల లాభము ఏమిటో మీకే అర్థంకావడంలేదు. పోనీ, ఆ proportion లో కొత్తగా కలిపిన గ్రామాలలో పన్ను తక్కువ చేయడానికి ప్రభుత్వము ఏమైనా ఆలోచించిందా అంటె, పెట్టుబడిదారులకు తగ్గించడానికి, సామాన్యప్రజలకు పన్ను పెంచడానికి ఈ మునిసి పాలిటీ ఉపయోగపడుతుంది తప్ప మరేమీ ఉపయోగం లేదు. అందుచేత రెండు మార్లు కొత్తగా ప్రాంతాలను కలపడానికి అవకాశం ఇవ్వవలెనని చెప్పడం సరి అయినది కాదు. ఒకమారే అవకాశం ఉన్నట్లయితే ఈ కొత్త ప్రాంతాలను కలపడం వలన లాభము ఉంటుందో, నష్టము ఉంటుందో దీర్ఘంగా ఆలోచించ

డానికి వ్యవధి ఉంటుంది. కాబట్టి రెండుమార్లు కలపడం అనేదానిని నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.— ఇప్పుడు ఒక పద్ధతి అవలంబించడం బాగానే ఉంటుంది. ఇప్పుడు ఈ పద్ధతి బాగానే ఉన్నది. ఏమిటంటె ఇప్పుడు మనకు అసెంబ్లీ constituency కి వచ్చేటప్పటికి జనాభా ఎప్పుడైతె వస్తుందో దాన్ని బట్టి మారుస్తున్నారు. అందువల్ల 10 సంవత్సరాలకొకసారి constituencies నిర్ణయిస్తున్నారు. ఆ విధంగా జరుగుతున్నప్పుడు కొంతగాక కొంతఅయినా బాగా ఉంటుంది. కాని ఇదేమైనా ప్రతి election కు ముందు చేయాలి అంటె ఏమవుతుందంటె, election లో ఇప్పుడు power ఎవరి చేతిలో ఉన్నదో వారికి కావలసినటువంటి facilities చేసుకోడానికి వారికి powers ఇస్తున్నారు. అసలు ఆ wording కూడా చాలా అధ్వాన్నంగా ఉంది. Every general election కు ముందు ఇవేమైనా జరుపుతాము అనేది న్యాయంగా లేదు. రెండవది Voters list తయారుచేయడం విషయంలో సంవత్సరానికి ఒకసారి అసెంబ్లీకి, పార్లమెంటుకు Voters list తయారు చేస్తారు. మునిసిపాలిటీలో tax pay చేసే దానిమీద, voters list మీద ఆధారపడి ఉన్నారని అనుకోడానికి వీలులేదు. ఎందుకంటె, adult franchise క్రిందనే voters list తయారవుతుంది. అటువంటప్పుడు మళ్ళీ ఆ divisions లో మళ్ళీ మేము మార్చడానికి ప్రయత్నిస్తామని చెప్పడం... ఒకసారి define చేయమనండి, ఇన్ని constituencies ఉంటాయి, ఇంత వస్తుంది అని. పోనీ, ఇంకొక point ఉన్నది. మునిసిపాలిటీలో జనాభా పెరిగినప్పుడు జనాభా పెరిగినదానిమీద మళ్ళీ seats ఏమైనా మారుతాయా లేకపోతే జనాభా diminish అయితే తగ్గుతుందా, అనేదేమీ లేదు Wards ఏమైనా declare చేశారు. Wards ప్రకారము ఇదివరకు నిర్ణయించుకొన్నారు. దాని ప్రకారంగా చేయవచ్చు Voters list ను మళ్ళీ తయారుచేస్తామని చెప్పడం సరియైనది కాదు. ఈ బిల్లు సరియైనది కాదు కనుక ఇది మేము అంగీకరించ లేకుండా ఉన్నాము. అది define చేయమనండి general elections అంటె ప్రతి election కు ముందా అనేది కూడా మాకు చెప్పితే కొంత clarity వస్తుంది. Anyhow, ఈ బిల్లు మాత్రం agreeable గా అగుపడడం లేదండి.

శ్రీ సి. వి. కె. రావు.— అధ్యక్షా! మంత్రిగారు తెచ్చిన యీ మునిసిపాలిటీస్ బిల్ ఉద్దేశం — పూర్వం 10 సంవత్సరముల కొకసారి మ్యునిసిపల్ వార్డ్సు విభజనకు అవకాశం ఉంటే యిప్పుడు 5 సంవత్సరముల కొకసారి విభజన చేయాలని తెచ్చారు. అప్పుడు 10 సంవత్సరముల కొకసారి ఆధిపత్యంలో ఉన్న మ్యునిసిపల్ చైర్మన్ వర్గంవారు చేసే పని యిపుడు రెండు దఫాలు చేయుటకు అవకాశం యిస్తున్నారు ఇప్పుడు వార్డ్సు పరిస్థితి చూస్తే ఒక వార్డు ఉంటే దాని మధ్యభాగాన్ని యింకొక రెండు మూడు వార్డుల చివరి భాగానికి కలిపిన ఉదంతాలున్నాయి. ఆ వార్డులో ఆధిపత్యంలో ఉన్న చైర్మన్ గాని, యింకొకరు గాని పోటీ చేయాలని కోరిక గలిగి తన మనుషులు ఆ చుట్టుప్రక్కల ఉన్నారను కుంటే ఆ వార్డులో కొంత విడదీసి continuous గా కాకుండ యింకొకచోట

కలపడం కద్దు. ఒక వార్డులో ఆ మెజారిటీ పేదవారుంటే, అక్కడ ధనవంతుడు రావాలనుకుంటే ఆ పేదవారికి రెండు ముక్కలు చేసి వేరే యింకొక వార్డుతో కలపడం— ఆ విధంగా వార్డ్సు విభాగం జరుగుతుంది. మనం తీర్మానం చేసిన అక్కడ బలాబలాలను బట్టి, యిక్కడ బలాబలాలు అధికత్యంలో ఉన్నవారు ఎట్లా తేల్చుకొంటున్నారో అట్లాగే అక్కడ మ్యునిసిపల్ కౌన్సిల్‌లో ఉన్నవారి బలాబలాలను బట్టి, ఆధిపత్యంలో ఉన్నవారి కోర్కెలను బట్టి, పేచీకోరువారి కోర్కెలను బట్టి యీ వ్యవహారం సాగుతుంది. ఇది సవ్యమైనది కాదు. వార్డ్సు విభాగం చేయడంలో అభ్యంతరం కాని యిప్పుడు జరిగిన పద్ధతి చాల తలతిక్కగా అధ్వాన్నంగా జరిగాయని అనుభవరీత్యా చెప్పక తప్పదు. ఈ బిల్ ప్రకారం 5 సంవత్సరాల ముందు, కొత్త కౌన్సిల్ ఎన్నికలు జరిగేముందు యీ విభజన జరుగుతుంది. కనుక వీరు విరమించేముందు తిరిగి తమకు అనుకూలమైన వాతావరణం సృష్టించుకోవచ్చు వారు తిరిగి రాకపోవచ్చునుగాని వారికి యిష్టమువచ్చిన పద్ధతిలో వార్డ్సు తారుమారు చేసేదానికి దోహంచేస్తుంది. కనుక అయిదు సంవత్సరాలు అన్నప్పుడు కౌన్సిల్ ఎన్నికలు అయిన తరువాత వార్డ్సు విభాగం చేస్తే బాగుంటుందని అనుకొంటున్నాను. ఎలెక్షన్సుకు ముందే విభాగం అంటే ఆధిపత్యంలో ఉన్న మనుష్యులే ఒవకతవకగా విభాగించడం, continuous గా లేకుండా చేయడం, ముక్కచెక్కలు వార్డ్సు రావడం జరుగుతోంది పది సంవత్సరములా, అయిదు సంవత్సరములా అనే— విభాగకాలం విషయంలో తగాదా లేదు కౌన్సిల్సు ఆటానమస్ అన్నప్పటికీ వాటిపైన మ్యునిసిపల్ మినిస్టరు, డైరెక్టరేటు ఉన్న తరువాత వారు శ్రద్ధ తీసుకొని check up చేయాల్సిఉంటుంది Continuous గా ఉన్నవో, లేవో ప్రజల అభిప్రాయాలు కూడా తీసుకొని చేయాలని సలహా యిస్తున్నాను.

శ్రీ సి. హెచ్. ప్రభాకరచౌదరి (రాజమండ్రి) :— అధ్యక్షా, ఇప్పుడు పట్టణాలు జనాభాతో స్పీడ్‌గా పెరుగుతున్నవి గనుక వార్డ్సు విభజన 5 సంవత్సరములకొకసారి చేయడం బాగుంటుంది. అయితే జనాభా ప్రాతిపదికమీద వోటర్సు ఎంత మంది ఉన్నారో ఆ ప్రాతిపదిక మీద విభజించాలిగాని అలా జరుగుట లేదు. రాజమండ్రిలో 12వ వార్డులో 4,500 మంది వోటర్సు వున్నారు. ఒక్క సీటు ఉన్నది, 18వ వార్డులో 1,200 మంది వోటర్సు ఉన్నా వారికీ ఒక్క సీటు ఉంది. నాలుగురెట్ల వ్యత్యాసముతో వోటర్సు సంఖ్య విభజించితే అది న్యాయమైన ప్రాతినిధ్యం ఎట్లా అవుతుంది? జనాభా ప్రాతిపదికమీద, వోటర్సు ప్రాతిపదికమీద లిస్టు ప్రకారం కంటిన్యూయస్‌గా ఏరియా రావడానికి ఏభై, వంద వోట్ల తేడా ఉన్నా, అంతకంటే మించకుండ ఉండాలనే పద్ధతిమీద విభజన ఖచ్చితంగా చేస్తే, యిప్పుడున్న అన్యాయాలు చాలవరకు తొలగుతాయని అభిప్రాయపడుతున్నాను.

శ్రీ కె. బుచ్చిరాయుడు :— అధ్యక్షా! కొవ్వూరు మునిసిపాలిటీలో వార్డ్సు విభజన వారికి యిష్టం వచ్చినట్లు విభజిస్తున్నారు. ఒక వార్డుకు యింకొక వార్డుకు సంబంధం లేదు ఇష్టం వచ్చినట్లు చేశారు. దానిమీద

హైకోర్టుకు వెళ్ళడానికికూడ ప్రజలు సిద్ధపడ్డారు కాని స్పెషల్ ఆఫీసరు చేతుల్లో పడితే suffer అవుతారు stay యిస్తే ప్రజలు యిబ్బంది పడతారనే ఉద్దేశంతో కోర్టుకు రాకుండా చేసి యిప్పుడు ఎలెక్షన్సు జరగడానికి వీలుగా చేశాము. ఒక వార్డులో నూటికి నూరు హరిజనులుంటే రిజర్వేషన్ సీట్ యివ్వకుండా, నూటికి 40 మంది హరిజనులున్న వార్డులో రిజర్వేషన్ యిచ్చారు. ఇదికాదని మంత్రిగారిని ప్రూవ్ చేయమనండి. సెంట్ పర్సెంట్ హరిజన్సు ఉన్నచోట యివ్వలేదు. ఇది మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. రేపు 29వ తేదీన ఎలెక్షన్సు జరుగుతున్నవి. మునిసిపాలిటీస్‌లో కూడ పంచాయతీ ఆక్టులోవలె ఇంత జనాభాకు యిన్ని సీట్సు ఉంటే యిన్ని వార్డ్సు definite గా devide చేయాలనేది ఉంటేగాని వీలులేదు లేకపోతే ఆఫీసర్సు దయా దాక్షిణ్యాల మీద, మునిసిపల్ చైర్మన్, వారి యిష్టానుసారం వార్డ్సు విభజన జరుగుతోంది. అది న్యాయంగా లేదు. పంచాయతీల ఆక్టువలె యిన్ని వార్డ్సు వుండాలని, definite గా వార్డుకు యింత సంఖ్యాబలం ఉండాలని opinion తీసుకొని ఆ ప్రకారం యీ మునిసిపాలిటీస్ చట్టానికికూడ అమెండ్‌మెంట్ తీసుకువచ్చేట్టు చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అధ్యక్షా! ఈ మునిసిపల్ అమెండ్‌మెంట్ బిల్లును వ్యతిరేకిస్తున్నాను. ప్రస్తుతం దేశంలో ప్రజలకు ఏ యిబ్బందులున్నవి, ఏ కష్టాలున్నది, అవి ఆలోచించి పరిష్కరించడం అనేది వదలుకొని యిటువంటి బిల్సు తెస్తున్నారు. 5 సంవత్సరములకొకసారి వార్డ్సు విభజన జరపాలని బిల్లు తెచ్చారు ఎక్కడైనా వారికి ప్రజలు అనుకూలముగా లేనట్లయితే ఆ వార్డ్సు విభజన చేస్తారు. 10 సంవత్సరాలు అయితే ఆ సభ్యున్నే తీసుకురావాలని ప్రజలు ప్రయత్నిస్తూంటారు. ప్రజలకు యిచ్చిన వాయిదాలు పూర్తి చేస్తూంటారు. ఈనాడు ప్రభుత్వం వారి చేతుల్లో ఉండికూడ మళ్లీ వారికి అనుకూలముగానే చేస్తారేమిటి? Opposition ఏమి చేయాలి? ప్రభుత్వంలో ఉన్నవారే రావాలని చేసే ప్రయత్నాలు Officers ను use చేస్తారు, ఎన్నో influences use చేస్తారు. మళ్లీ 5 ఏళ్లకొకసారి విభజన కావాలని యిప్పుడు అమెండ్ చేస్తున్నారు. ఎక్కడ వారికి పలుకుబడి ఉంటుందో, ఎక్కడ వారికి వోట్లు యిచ్చేవారు ఉంటారో వీలుగా వార్డ్సు విభజన చేయడానికి యిది చేస్తున్నారు. ఇది మంచి ఉద్దేశంకాదు. ఇది తేవడం అనవసరమని దీనిని గట్టిగా వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ ఎం. వెంకటనారాయణ :— అధ్యక్షా! రోజు రోజూ పట్టణాలలో పెరుగుతున్న జనాభా అభివృద్ధి దృష్ట్యా యీ బిల్లు చాలా అవసరం. ఈ బిల్లు ప్రకారం 5 సంవత్సరములకొకసారి వార్డ్సు విభజనచేస్తే దానివల్ల అధికార ప్రాబల్యం ఉన్నవారికి అనుకూలంగా చేసుకొనే సావకాశంగా ఉంటుందని ప్రతిపక్ష సభ్యులు అంటున్నారు. రైటే. ప్రజాస్వామ్యంలో ఒక్క వోటు ఎక్కువ మెజారిటీ ఉన్నవారిదే రాజ్యమని ప్రజాస్వామ్యం కావాలన్నప్పుడు మెజారిటీలో ఉన్న ప్రభుత్వం కావలసిన చట్టాలు చేసుకొంటుంది. అలాగే కేరళలో ప్రభుత్వం కూడ Municipality Act సవరణ చేశారు.

శ్రీ సి. వి కె రావు — కేరళ గురించి రామనామస్మరణ చేస్తున్నారు.

శ్రీ పి. సుబ్బయ్య — Majority వున్నవారు సవరణ చేయకూడదని కాదు అక్రమాలు చేయకూడదని.

శ్రీ ఎం వెంకటనారాయణ —మాకు అనుకూలంగా మేముచేసుకున్నా, మీకు అనుకూలంగా మీరు చేసుకున్నా తీర్పు చెప్పేది ప్రజలు అని చెప్పడానికి తాత్పర్యంగా చెపుతున్నాను Ward విభజన నాకు అనుకూలంగా చేసుకున్నంత మాత్రంచేత అక్కడ ప్రజలు నాకు వోట్లు యిచ్చి గెలిపిస్తారు అని అనుకోవడం భ్రమ. కేరళలో స్పష్టంగా తెలిసిందని చెప్పడానికి ఉదాహరణగా చెప్పానుగాని మీకు చాత్రింబవళ్ళు కాంగ్రెసు కలలో ఉన్నట్లుగా మాకు ఏమిలేదు 5 సంవత్సరాలకు ఒకసారి bifurcation అనేది చాల అవసరం. నేను బలపరుస్తున్నాను New Act లో ఒకసూచన చేస్తున్నాను క్రొత్త Act ప్రకారం తొమ్మండు గురితో Executive Committee ఏర్పాటు చేశారు. దానివల అనేకమైన దుష్ఫలితాలు కలుగుతాయి. దానిని రద్దుచేసి పూర్వం Act లో ఏ విధంగా ఉన్నదో, Chairman, Council నుంచి వచ్చె సభ్యుడు కమిషనర్ ముగ్గురు కలిసి Appointment Committee అని, Select Committee అని ఏ విధంగా ఉన్నదో అదే విధంగా, పూర్వం మాదిరి చేస్తేనే బాగా ఉంటుంది ఇందులో సంవత్సరం సంవత్సరం elections పెట్టారు. ప్రతి సంవత్సరం మార్చడం చాల దుష్ఫలితాలను యిస్తుంది శాసనాలు ఎప్పటికప్పుడు మనం చేసుకుంటే తప్పులేదు. చేయకపోతే చేయలేదు అని, చేస్తే చేశారు అని, చేసే విమర్శ చాల చౌకబారు విమర్శ అని చెపుతున్నాను. ఏదైనప్పటికీ ప్రజలయొక్క బలం మీద ప్రజలయొక్క దయాదాక్షిణ్యాల మీద మనం ఆధారపడి ఉంటామని కాంగ్రెసు చెపుతున్నది. దానినే అక్షరః అమలు జరుపుతున్నదని చెప్పడానికి ప్రబలమైన తార్కాణం ఈ Act అని, ఈ సవరణ అని చెపుతూ దీనిని హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను.

శ్రీ ఎ ఈశ్వరరెడ్డి —అధ్యక్షా మంత్రిగారు ప్రవేశపెట్టిన Amending Bill చాల హాస్యాస్పదంగా ఉన్నది వారికి యిష్టం వచ్చినప్పుడు ఒక్కొక్క amendment తీసుకువస్తారేమోనని అందరికి, సభ్యులకు తోస్తున్నది. వార్డుల విభజన గురించి అందరు సభ్యులు మాట్లాడినారు చాల సలహాలు చెప్పినారు. ఉదాహరణకు తిరుపతి మునిసిపాలిటి. అది pilgrim centre కాబట్టి అక్కడి విషయాలు కొద్దిగా మీ ముందు వ్యక్త పరుస్తున్నాను. తిరుపతి మునిసిపాలిటీలో యిప్పటికి 8 ఏండ్ల కాలం అయింది. ఎలక్షన్లే జరగలేదు. దాని విషయం ఏదైన మాట్లాడితే కోర్టులో writ ఉన్నది Subjudice యిక్కడ మాట్లాడ కూడదు అంటారు ఆ ఎలక్షన్లు అయినా త్వరితగతిని జరిపేటట్లు మంత్రిగారు శ్రద్ధ తీసుకోవాలని మీ ద్వారా వారిని కోరుతున్నాను వార్డుల విభజన, తిరుపతి పట్టణంలో ఒకచోట భవానినగర్ అని ఒక area ఉన్నది University centre కాబట్టి, pilgrim centre కాబట్టి కొన్ని కాలనీలు అభివృద్ధి చెందుతున్నాయి. వీటిలో చాలమంది ఓటర్లు ఉన్నా పూర్వం మునిసిపాలిటీ

Chairmanకు తగిన వారు అక్కడ లేనందువల్లనో, లేక ఒక వేళ అది ward గా చేస్తే అక్కడ వారి candidate లేకుండాపోయే పరిస్థితి ఏర్పడుతుందనో, ఇలాంటి పరిస్థితిలో వార్డులను విభజన చేసే దానికి పూనుకుంటున్నారు. అంటే యిది తప్పకుండా హాస్యాస్పదం దీనికి ఒక రీతి, సూత్రం ప్రాతిపదిక పెట్టుకొని చేస్తే చాల బాగా ఉంటుంది అలాగే కడప మునిసిపాలిటీలో కూడ చాల అవకతవకలు ఉన్నాయి ఒకసారి notify చేయడం దానిని తిరిగి denotify చేయడం, ఈ ward ను create చేశామని చెప్పడం, యిప్పుడేదో పారిశ్రామిక పట్టణం అయింది. ఇది ఒక ward చేస్తామని చెప్పడం అదే ward పంచాయితి సమితి areaకు పొందుపరచడం యిట్లా జరుగుతున్నది ఈ అవకతవకలు అంతా మంత్రిగారు చూసి ఒక్కసారిగా వార్డుల విభజన పూర్తి చేస్తే చాల బాగా ఉంటుంది ఇప్పుడైనా దీని మీద శ్రద్ధ వహించి వార్డుల విభజన సక్రమంగా జరిపి, మునిసిపల్ ఎలక్షన్స్ కూడ ప్రతిచోట జరిపి, representative Government at the lowest level కూడా సక్రమంగా జరిపిస్తారని వారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ప్రగడ కోటయ్య —అధ్యక్షా ఇప్పుడు ప్రవేశపెట్టిన ఈ Amending Bill వల్ల ప్రభుత్వానికి ఒక అధికారం సంక్రమిస్తుంది ఇంతకు పూర్వం 10 సంవత్సరాలకొకసారి మాత్రమే మునిసిపాలిటీలలో wards విభజన చేయడానికి ప్రభుత్వం అధికారం కలిగియున్నది కానీ యిప్పుడు కాలపరిమితి లేకుండా ఈ wards ను విభజన చేయడానికి ప్రభుత్వం అధికారం తీసుకుంటున్నది 5 సంవత్సరాలు అనిగాని 8 సంవత్సరాలు అనిగాని రెండు సంవత్సరాలు అనిగాని ఏమి లేదు. అవసరమైనటువంటి ప్రతి సందర్భంలో కూడ ప్రభుత్వం wards ను విభజన చేయవచ్చు యిప్పుడున్న చట్టం ప్రకారం అంటే ఒకవేళ ఒక మునిసిపాలిటి ఒక సంవత్సరం కాలం పని చేసిన తరువాత ఏదో అక్రమాలు అన్యాయాలు చేస్తే ప్రభుత్వం దానిని రద్దు చేయాలని అనుకొని రద్దుచేస్తే మళ్ళీ 6 మాసాలు సంవత్సరం లోపల ఎన్నికలు జరిపించాలని అనుకుంటే అప్పుడు కూడ wards విభజన చేయడానికి ప్రభుత్వానికి అధికారం ఉన్నది 5 సంవత్సరాలు అనే ఆలోచన ఏమిలేదు చట్టం సదుద్దేశ్యంతో చేయబడుతున్నది. ఎందుకంటే మునిసిపాలిటి అన్న తరువాత ప్రక్కనే మైలు మైలున్నర లోపల చిన్నచిన్న యిండ్లన్నీ వెలుస్తున్నాయి. అవన్నీ మునిసిపల్ సరిహద్దులకు వెలుపల ఉండడంవల్ల వారికి రోడ్లు ఉండడానికి, Lights ఉండడానికి నీటి సదుపాయం ఉండడానికి, public health and sanitation సౌకర్యాలు ఉండడానికి వసతి లేకపోతే అట్లాంటి చిన్న చిన్న భాగాలు, పేటలు, అనండి పెరిగి పోతూఉంటే వాటిని మునిసిపల్ సరిహద్దులలో చేర్పడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయవచ్చు మునిసిపాలిటీవారు కూడ పూనుకోవచ్చు అలాంటివి కూడ ఏప్రిల్ ఒకటవ తేదీన సంవత్సరంలో రెండుసార్లు జరగాలి అన్న ప్రతిపాదన కూడ ప్రభుత్వం యింతకు పూర్వమే ప్రవేశపెట్టడం దానికి అంగీకారం కూడ జరిగింది. ఏదో కారణాన్ని మూపెట్టి 5 సంవత్సరాలు గాని అంతకు లోపుగాని wards విభజన చేయడానికి ప్రభుత్వం అధికారం తీసుకోవడమే ఈ బిల్లుయొక్క ప్రధానలక్ష్యం అది క్రమంగా

ప్రజలకు ప్రయోజనకరంగా జరిగినంత వరకు ఎవరికే అభ్యంతరం ఉండవలసిన అవసరం లేదు కాని చాలా సందర్భాలలో ఈ wards విభజన చాల అక్రమంగా జరుగుతూ ఉంటుంది. నిన్నగాక మొన్న గుంటూరు బస్తీలో జరిగిన ఎన్నికలను చూస్తే పెద్దపెద్ద మహాను భావులంతా నిలబడిన వార్డులోనే schedule caste seat ఉంటుంది లేకపోతే women seatఅయినా ఉంటుంది. ఇవి యింకెక్కడా రావు. అడవారు అదనంగా ఉన్నటువంటి ఏ ward లో కూడరావు జమీం దారు ఏwardలో నిలవదలిచాడో అక్కడే reserve seat ఉంటుంది ఎప్పుడైనా స్వయంగా అక్కడికి వెళ్ళి పరిస్థితులు పరిశీలిస్తే ప్రభుత్వానికైనా బట్టబయలుగానే తెలుస్తుంది అచ్చుగా కాగితాల మీద ఆధారపడి నిర్ణయాలు చేసే దానికంటె ముందు ఎన్నికలు జరిగిన వాటిలో 14 వ వార్డులో ఎవరు నిలబడ్డారు, యిక్కడే women seat ఎందుకు, వచ్చింది? 16 వ ward లో ఎవరు నిలబడ్డారు యిక్కడే reserve seat ఎందుకు వచ్చింది? అనేది చూస్తే వారికి అనుకూలమైన విధంగా అధికారం ప్రభుత్వం చేతిలో ఉన్నప్పటికీ కూడ మొత్తం మీద బలం కలిగిన వారు, సంపద కలిగినవారు ప్రభుత్వాన్ని లొంగదీసి వారికి అనుకూలమైన విధంగా ఈ wards విభజన చేస్తున్నటువంటి కుట్రలను భగ్నం చేయకలిగిన స్థితిలో ప్రభుత్వం ఉండాలని నేను ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను ఇవాళ ప్రభుత్వంవారు వార్డుల విభజన కొరకు అమెండుమెంటు తీసుకొచ్చారు. ఎన్నికలు జరిగిన సంవత్సరంకాలేదు. అన్ని మునిసిపాలిటీలకూ గత అక్టోబర్ లో ఎన్నికలు జరిగాయి. ఎక్కడనో, కొవ్వూరు, రాజమండ్రి—పుష్కరాల వలన అక్కడ ఆగిపోయినప్పటికి, మొత్తం ఆంధ్రదేశంలో మునిసిపాలిటీలన్నింటికీ అక్టోబర్ లోనే ఎన్నికలు జరిగిపోయాయి; ఇప్పుడు అత్యవసరంగా యీ ప్రతిపాదన తీసుకువస్తున్నారు. ఈ సంవత్సర కాలంలో యీ మునిసిపాలిటీల అధికార నిర్వహణ ఏ విధంగా జరిగినది? అనధికారులు అధికారాన్ని ఏ విధంగా ఉపయోగిస్తున్నారు? అనే విషయం ఇప్పుడు ఆలోచించవలసిన అవసరం లేదా అని అడుగుతున్నాను. ప్రభుత్వం శాసనసభ ముందుకు వచ్చినప్పుడు చీటికీ మాటికీ చిన్న చిన్న సవరణలతో వచ్చేకంటే ఒక సమగ్రమైన శాసనాన్ని తీసుకు రావడానికి ప్రయత్నించాలి. ఈ సందర్భంలో ఒకటి రెండు ఉదాహరణలు తమకు మనవిచేస్తాను. చీరాలమునిసిపాలిటీలో ఆసుపత్రికి 25 గజాల దూరంలో నైట్ సాయిల్ స్టోరేజి వుంది. దానిని తొలగించమని ఎన్నిసార్లో చెప్పుకోవడం జరిగింది ఎన్నిసార్లు చెప్పుకున్నప్పటికి తొలగించిన వారు లేరు. డిస్ట్రిక్ట్ హెల్త్ ఆఫీసర్ వుంటారు. మునిసిపాలిటీ వుంటుంది. మునిసిపాలిటీ శానిటరీ యినస్పెక్టరు వుంటారు పెద్దకౌన్సిల్ వుంటుంది. హాస్పిటల్, 30 బెడ్స్ వున్నవి, వాటికి 25 గజాల దూరంలో నైట్ సాయిల్ స్టోరేజి, దాని గాలిఅంతా సరాసరి పక్కల మీదికివస్తుంది. దానిని అక్కడనుండి రిమూవ్ చేయమంటే చూసేదిక్కులేదు. అట్లాగే సెక్రటరీస్‌ను పెట్టారు; మునిసిపాలిటీస్‌లో, వారికి, సమమైన అధికారాలూ యిచ్చాము అన్నారు. మా చీరాల మునిసిపల్ ఏరియాలో అక్కడ వున్న చైర్‌మన్ ఒక ఆర్డర్ పాస్‌చేశారు. సిబ్బంది అంతటికీ

ఆ ఆర్డర్ సర్క్యులేట్ చేశారు. అదేమంటే-సెక్రటరీకి ఫైలు పంపించవలసిన అవసరంలేదు. సిబ్బందిఅంతా ఫైల్సు అన్నింటిని నాకే పంపించాలితప్ప సెక్రటరీకి పంపించడానికి వీల్లేదు అని. ఆ సెక్రటరీగారు గవర్నమెంటుకు వ్రాసుకొన్నాడు. అయ్యా. యిక్కడి చైర్మన్‌గారు యీ విధమైన ఆఫీసు ఆర్డర్ వేశారు. నాకు ఫైల్సు పంపించడంలేదు. అందువలన గవర్నమెంటు ఏ ఉత్తరం వ్రాసినప్పటికి, నేను సమాధానం యివ్వలేని స్థితిలోవున్నాను కాబట్టి మీరు చైర్మన్ గారికే సరాసరి వ్రాసుకోండి అని ప్రభుత్వానికి వ్రాస్తే దానిపై యింతవరకు ఖాతరులేదు. ఈ విషయాన్ని నేను ప్రభుత్వ దృష్టికి తెచ్చాను. సెక్రటరీగారు ప్రభుత్వానికి వ్రాసిన ఉత్తరం నకలు పెట్టి వ్రాస్తే, విచారణ చేస్తున్నాం అంటారుతప్ప మరో ముక్కలేదు. అక్రమంగా, అన్యాయంగా, నిరంకుశంగా యిలాంటి ఉత్తర్వులు చైర్మన్ ఇస్తూవుంటే చట్టాన్ని అవసరమైన రీతిగా సవరించవలసిన బాధ్యత ప్రభుత్వంపై లేదా ? అని ప్రశ్నిస్తున్నాను.

మరియొక ఉదాహరణ కూడా చెబుతాను. ఎప్పుడూ ఒక ప్రతిపాదన తీసుకు వస్తున్నప్పుడు దానిని సక్రమమైన రీతిగా తీసుకురావడానికి కృషి చేయాలి. దానిని సక్రమంగా అమలు జరిగేటట్లుచూడాలి. చట్టంలోని లోపాలు ఎప్పటికప్పుడు పరీక్షించాలి అక్కడ మెటర్నిటీ అండ్ చైల్డ్ వెల్ ఫేర్ సెంటర్‌లో ఎనిమిది సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆయాను, ఆవిడ భర్తను ఎన్నికలలో సహాయం చేయలేదనే కారణంతో వారిని రిమూవ్ చేసి మరొకరిని వేసేశారు. ఇంక పేదవారికి న్యాయం ఎక్కడ జరుగుతుంది ? మునిసిపాలిటీలలో ఎడ్యుకేషన్‌గాని, పబ్లిక్ హెల్త్‌గాని, శానిటేషన్ మొదలైన సమస్త వ్యవహారాలూ, పరిపాలనలో అక్రమాలు చూస్తే మంత్రులూ ఎవరైన ఆరోపణలు వున్నవో వారు అధికారులు ఖాయ్‌ఖాయ్‌గా తిరగడానికి ప్రయత్నిస్తుంటే యింక ప్రజల పరిస్థితి ఏమిటో ఏమి ఆలోచిస్తారు ? ఎవరిపైన అయితే ఆరోపణలు వున్నవో వారితో ఖాయ్‌ఖాయ్‌గా వ్యవహరిస్తూవుంటే వారు యింక అక్కడ ఏవిధంగా ప్రవర్తిస్తారని అడుగుతున్నాను ఈ విషయాలన్నింటిని దృష్టిలో పెట్టుకొని, అచ్చంగా వున్నవారికి, ప్రయోజనకరంగా వుండేటట్లుగా కాకుండా, పేదలకు ప్రయోజనకరంగా వుండేట్లుగా యీ సవరణను ఉపయోగించాలని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను. మునిసిపాలిటీలకు

ఎన్నికలు జరిగి యింకా సంవత్సరం కాకముందే ప్రభుత్వం వారు యిప్పుడు యీ అమెండింగ్ బిల్లు ఎందుకు తీసుకువస్తున్నట్లు ? గత అక్టోబర్‌లోనే మునిసిపాలిటీలకన్నింటికి ఎన్నికలు జరిగాయి. ఒక్కడనో-కొవ్వూరు రాజమండ్రి పుష్కరాలవలన ఆగిపోయినప్పటికి మొత్తంమీద ఆంధ్ర ప్రాంతంలోనే అన్ని మునిసిపాలిటీలకూ గత అక్టోబర్‌లోనే ఎన్నికలు జరిగిపోయాయి. ఈ సంవత్సరకాలంలోనూ కొత్తచట్ట ప్రకారం. మునిసిపాలిటీలలో ఏవిధంగా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి ? ఏవిధంగా అనధికారులు అధికారాలను నిర్వహిస్తున్నారు ? ఏవిధంగా ఉపయోగిస్తున్నారు ? అన్న విషయం సవరణ తీసుకువచ్చేముందు ఆలోచించవలసిన అవసరం లేదా అని నేను అడుగుతున్నాను.

ప్రభుత్వం శాసనసభముందుకు వచ్చేటప్పుడు, చీటికిమాటికీ చిన్న చిన్న సవరణలతో ముందుకువచ్చేకంటే ఒక సమగ్రమైన శాసనాన్ని తీసుకురావడానికి ప్రయత్నం చేయాలి ఇవాళ యీ విషయానికి సంబంధించి ఒకటి, రెండు ఉదాహరణలు తమ దృష్టికితీసుకువస్తాను. మా చీరాల మునిసిపాలిటీలో ఆసుపత్రికి 25 గజాల దూరంలో నైట్‌సాయిల్ స్టోరేజి వుంటే, దానిని తొలగించమని ఎన్ని అభ్యర్థనలు చేసినప్పటికి తొలగించినవారు లేరు. పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ వుంటారు, మునిసిపాలిటీ వుంటుంది, మునిసిపల్ శానిటరి ఇనస్పెక్టర్ వుంటారు, పెద్ద కౌన్సిల్ వుంటుంది, రీజినల్ డైరెక్టర్, పైస్థాయిలో డైరెక్టర్ వుంటారు. 30 బెడ్స్ వున్న ఆసుపత్రి, దానికి 25 గజాలదూరంలో నైట్ సాయిల్ స్టోరేజి వుంది. సరాసరి ఆ గాలి అంతా ఆ వాతావరణమంతా ఆ దుర్గంధంతో నిండిపోతూఉంది. దానిని అక్కడ నుండి తొలగించమంటే దానిని తొలగించని దుస్థితి ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్నదని చెప్పడానికి విచారకరంగా వున్నది.

అట్లాగే సెక్రెటరీస్‌ను పెట్టారు; సమస్తమైన అధికారాలూ యిచ్చామన్నారు మా చీరాల మునిసిపల్ ఏరియాలో, అక్కడ ఉన్న చైర్మన్ ఒక ఆర్డర్ పాస్ చేశాడు సిబ్బంది అంతటికీ సర్క్యులేట్ చేశాడు అదేమంటే— యీ సెక్రెటరీకి ఫైల్సు ఏమీ పంపించవలసిన అవసరం లేదు, సిబ్బంది అంతా ఫైల్సు నాకే సరాసరి పంపించాలితప్ప సెక్రెటరీకి పంపించడానికి వీలు లేదు అని ఒక ఆఫీస్ ఆర్డర్ పాస్ చేశాడు. ఆ సెక్రెటరీ గారు గవర్నమెంటుకు వ్రాసుకున్నాడు. "అయ్యా, యీ చీరాల మునిసిపల్ చైర్మన్‌గారు ఆఫీస్ ఆర్డర్ వేశారు, నాకు ఫైల్స్ పంపించడం లేదు. గవర్నమెంటు ఏ ఉత్తరం వ్రాసినప్పటికి, నేను సమాధానం యివ్వలేని స్థితిలో వున్నాను: కాబట్టి మీరు చైర్మన్‌కే సరాసరి వ్రాసుకోండి" అని ఆ విధంగా ప్రభుత్వానికి వ్రాస్తే, దానిపై ఖాతరులేదు—యింతవరకూ. ఈ విషయాన్ని నేను ప్రభుత్వ దృష్టికి తెచ్చాను. సెక్రెటరీగారు ప్రభుత్వానికి ఏ ఉత్తరం అయితే వ్రాశారో ఆ ఉత్తరం తాలూకు నకలుపెట్టి ప్రభుత్వానికి వ్రాస్తే యింకా విచారణ చేస్తున్నామని చెబుతున్నారే తప్ప—యీ విధంగా అన్యాయంగా, అక్రమంగా, నిరంకుశంగా, చైర్మన్ ఇలాంటి ఉత్తర్వులు యిస్తూవుంటే చట్టాన్ని అవసరమైనరీతిగా సవరించవలసిన బాధ్యత లేదా ? అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. అట్లాగే, యింకొక ఉదాహరణకూడా నేను చెబుతాను. అక్కడ మెటర్నిటీ చైల్డ్ వెల్‌ఫేర్ సెంటర్‌లో ఎనిమిది సంవత్సరాలుగా ఒక ఆయా, ఆవిడ భర్త పని చేస్తున్నారు. వారు ఎన్నికలలో సహాయం చేయలేదనే కారణంతో వారిని రిమూవ్ చేసి మరొకరిని వేశారు. నేను దానిపై గవర్నమెంటుకువ్రాస్తే అక్కడి మునిసిపల్ కౌన్సిల్ చూడవలసిందే అన్నారు. ఇంక న్యాయం ఎక్కడ జరుగుతుంది ? ఇటువంటి అక్రమాలు, అన్యాయాలు జరుగుతూవుంటే, ఆరోపణలు వున్నవారితో మంత్రులు ఖాయి

భాయిగా తిరుగుతూ ఉంటే ఇంక సామాన్య ప్రజలకు న్యాయం ఎక్కడ జరుగుతుందని అడుగుతున్నాను.

(Mr Speaker in the Chair)

ఎవరిపై నేరారోపణలు ఉన్నాయో అవి సక్రమంగా విచారణ చేయవలసినది ప్రభుత్వం మంత్రులు అటువంటివారితో భాయిభాయిగా తిరుగుతూ ఉంటే పేదలకు ఏమి న్యాయం జరుగుతుంది? అందువలన యీ విషయాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని, పేదలకు ప్రయోజనం చేకూరేవిధంగా ఈ సవరణ ఉపయోగించాలని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి సుబ్బయ్య:—అధ్యక్షా, ఈ మునిసిపల్ వార్డుల విభజన మాస్తుంటే ఇది ఒక రాజకీయతతంగంగా ఉన్నది. దీనినొక పొలిటికల్ గాంబ్లింగ్‌గా మన పరిపాలనావర్గం తయారు చేసింది ఒక క్రమబద్ధమైన వార్డుల విభజన అవసరం అది అయిదు సంవత్సరాలకొకసారి జరగడం అంతకంటే అవసరం. వారికి అనుకూలమైన వర్గం అధికారంలోకి రావాలనుకున్నప్పుడల్లా వార్డుల విభజన జరపడం ఒక నిత్యవ్యవహారంగా రాష్ట్రం మొత్తంగా జరుగుతున్నది. ఉదాహరణకు — గుంటూరు మునిసిపాలిటీ వార్డుల విభజన చాలా అధ్వాన్నంగా ఉన్నది ఎవరైతే వార్డుల విభజన తమకు అనుకూలంగా ఉంటుందని ఆశించారో దానికి వ్యతిరేకంగా జరిగిందనుకోండి, అది వేరే విషయం. లేబర్ వార్డ్సు కాకుండా, మామూలు వార్డ్సులో 1200 మంది వోటర్సుకు ఒక మునిసిపల్ మెంబర్ అయితే, లేబర్ వార్డ్సులో నాలుగు వేలమంది మెంబర్సువున్నా ఒక మెంబరే. ఇది ఎట్లా సరియైన ప్రాతినిధ్యం అవుతుంది? ఇందాక, ప్రభాకరచౌదరిగారు చెప్పారు. మాకే ఇట్లా ఉందనుకుంటే, వారి విషయం కూడా అట్లాగే వుంది. ఇదంతా ఒక రాజకీయ తంతంగంగా ఉందితప్ప, నిజమైన ప్రాతినిధ్యం లభించడానికి ఎటువంటి ప్రయత్నమూ జరగడం లేదని నేను మనవిచేస్తున్నాను. వెస్టెడ్ యింటరెస్ట్స్ యీ వార్డుల విభజనలో పని చేస్తున్నవి. అట్లాగే ఉమెన్ మెంబర్ విషయంలో కూడా. వారికి వోటర్సు ఎక్కడ వున్నారో—అక్కడకాక, మేల్ మెంబర్సు వచ్చే పరిస్థితి కొన్నిచోట్ల వున్నది. గౌరవసభ్యులు కోటయ్యగారు ఆయా విషయాలను ఇంతకు ముందు చెప్పారు. మేమే అనుకుంటే, వారికి కూడా అదే గతి పట్టింది ఇంక మార్కాపురం మునిసిపల్ వార్డుల వ్యవహారం చూస్తే అక్కడ జరుగుతున్న అవకతవకలు అన్నీ యిన్నీ కాదు. 14వ వార్డు వోటర్సును 6వ వార్డు నుంచి కలుపుతారు ఇదేమిటో నాకు అర్థం కావడం లేదు. తరువాత మేము అభ్యంతరం చెప్పాము. "ఇప్పుడేమీ లేదు, ఫైనల్ అయిపోయింది, కాబట్టి అప్పీల్ చేసుకోమన్నారు. ఇది ఎట్లా జరుగుతుందో నాకు అర్థం కావటం లేదు అయిదు సంవత్సరాలకొకసారి, క్రమంగా, మొట్టమొదటి వార్డు నుండి చివరివరకూ వోటర్సు లిస్టు తీసుకుని అన్నీ సమానంగా—అయిదువందలు రానీ, వెయ్యి రానీ, ఎంతమందివస్తే అంతమంది,—సమానంగా, వార్డుల విభజన జరిగితేతప్ప న్యాయం జరగదు, అలాగే హరిజనుల వార్డుల విషయం కూడా వున్నది హరిజనుల వార్డ్సులో జనరల్ మెంబర్ అవుతాడు. 70, 80 పర్సంట్ హరిజనులు వున్నచోట రిజర్వు చేస్తారు కాని, న్యాయంగా జరగవలసిన పద్ధతిలో కాకుండా, వారికి అను

కూలమైన పద్ధతిలో యివన్నీ విభజిస్తున్నారు. మార్కాపురం, ఎమ్మిగనూరు, సత్తెనపల్లి మొదలైనచోట్ల కొత్తగా మునిసిపాలిటీస్ ఏర్పాటు చేశారు. అక్కడ వచ్చే ఆదాయంకంటే ఖర్చు ఎక్కువగా వున్నది అందువలన, పనులేమీజరగడం లేదు. ఆ విషయాన్ని గమనించాలి ఏ కార్యక్రమాలను నిర్వహించాలన్నా తగు వనరులు ఉండాలి. ప్రజలకు తగు సదుపాయాలను కల్పించాలి: కావలసిన హైజినిక్ కండిషన్స్ సమకూర్చాలి. ప్రజలకు అవసరమైన కనీస సదుపాయాలనుకూడా చేయకపోతే అది మునిసిపాలిటీయే అనిపించుకోదు దగ్గరదగ్గర గ్రామాలను వారి అవసరం కోసం కలుపుతారు అందువల్ల అక్కడి ప్రజలపై పన్నుభారం పెరుగుతుంది తప్ప పనులు మాత్రం ఏమీ జరగవు. ఈ విషయాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని న్యాయమైన పద్ధతిలో యీ వార్డుల విభజన చేయాలని నేను మనవి జేస్తున్నాను.

శ్రీ సి జంగారెడ్డి :—అధ్యక్షా, మునిసిపాలిటీల వార్డుల విభజన సందర్భంలో—సుబ్బయ్యగారు, కోటయ్య గారు కూడ చెప్పారు-అధికార పక్షంలో ఉన్నవారికి లాభం చేకూరుస్తున్నారు, అది వాస్తవం. ఒక వార్డుకు ఇంకొక వార్డుకు సంబంధంలేకుండా ఆ చివరలోఉన్నవారికి ఈ చివరలోఉన్నవారికీ ఒక కాన్‌స్టిట్యూయన్సీ చేస్తున్నారు వారికి అనుకూలంగా చేసుకోవడం జరుగుతున్నది, ఇది చాల ప్రమాదకరమైన విషయం డబుల్ మెంబర్ కన్‌స్టిట్యూయన్సీ లేడీకాండిడేట్సుకు, రిజర్వు కాండిడేట్సుకు ఉంచే ప్రమాదం ఉంది, జనరలు ఎలక్షనులలో సెపరేటుగా రిజర్వుకాన్‌స్టిట్యూయన్సీ పెట్టినప్పుడు ఇక్కడ కూడ సింగిల్ ఓటు ఉండాలి కాని రెండు ఓట్లు వేసే పద్ధతివల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి డబుల్ మెంబర్ కాన్‌స్టిట్యూయన్సీని వెంటనే రద్దు చేసి సింగిల్ మెంబర్ కాన్‌స్టిట్యూయన్సీలే-రిజర్వు చేయదలచుకున్నవి చేసే పద్ధతి బాగా ఉంటుంది వార్డుల విభజన కూడ ఓటర్సు సంఖ్య ఎంత ఉంది, ఎంతమంది మెంబర్సు కావాలి అనేదానిని -ట్టి డివైడ్ చేస్తే బాగుంటుంది కాని ఒకచోట నాలుగు వేలు, ఒక చోట 1200 యట్లా ఉండడం ఏమాత్రం కూడ సమంజసంగా లేదు డబుల్ మెంబర్ కాన్‌స్టిట్యూయన్సీలలో స్త్రీలు ఎక్కువఉన్నచోట వారికీ హరిజనులు ఎక్కువ ఉన్నచోట హరిజనులకు కేటాయించడం సమంజసంగా ఉంటుంది. అంతేగాని, వారికి అనుకూలంగాలేని పరిస్థితులలో అది వారికి రిజర్వు చేశాము అనడం మంచిదికాదు. ఫలానా మెంబరు అయితే అక్కడ తప్పకుండా గెలుస్తాడు కనుక అది లేడీసీట్ అనడం విచారించదగ్గ విషయం. ప్రభుత్వం వెంటనే ఆలోచించి డబుల్ మెంబర్ కాన్‌స్టిట్యూయన్సీలు రద్దు చేయడానికి సవరణ తేవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— నాలుగు వేల ఓటర్లు ఉండేచోట ఒక వార్డు 12'0 ఓటర్లు వుండేచోట ఒక వార్డు అంటే ఏమి న్యాయం అని గౌ. సభ్యులు అడుగుతున్నారు.

శ్రీ పి. సుబ్బయ్య :—1200 కు ఒక వార్డు, 4,500 కు ఒక వార్డు, 800 కు ఒక వార్డు, 1800 కు యింకొక వార్డు.. ఇట్లా ఉంటున్నాయి.

మిస్టర్ స్పీకర్ —డివిజన్ ఆఫ్ వార్డ్సు అయినతరువాత పై అథారిటీకి అపీలు చేసుకోడానికి రైటు లేదా ?

శ్రీ ఎన్. చెంచురామనాయుడు —అధ్యక్షా, గౌరవ సభ్యులు యీ అమెండుమెంటు మీద చాల విషయాలు చెప్పారు ఈ అమెండుమెంటుకు సంబంధించి రాజకీయదృష్టితో యీ వార్డుల విభజన చేయడం జరుగుతోందని అధికారపక్షంలో ఉండేవారు వారి పార్టీని బలపర్చుకోడానికి యీ కార్యక్రమం జరుగుతోందని చెప్పడం న్యాయమైన విషయంకాదు. 64 మునిసిపాలిటీలకు మన ఆక్టు ప్రకారం 67 అక్టోబరులో ఎన్నికలు జరిగాయి. వాటి వార్డుల విభజన 65 ఆగస్టులో జరిగింది 65 ఆగస్టులో వార్డుల విభజన జరిగిన తరువాత చట్టప్రకారం మళ్లా 75 ఆగస్టు ఒకటవ తేదీవరకు వార్డుల విభజన చేయడానికి అధికారం లేదు. 65 ఆగస్టు ముందు ఆ నెలలో మాత్రమే ఆంధ్రప్రదేశ్‌లో ఉండే మునిసిపాలిటీలలో వార్డుల విభజన చేయడం జరిగింది. ఆనాడు కౌన్సిల్సు లేవు, అవన్నీ స్పెషలు ఆఫీసర్సు క్రిందనే వున్నాయి కౌన్సిలర్సు వుంటే వారినో, ఇంకొక పార్టీనో ప్రోత్సాహం చేయాలని చేసినది కాదు యిది. స్పెషలు ఆఫీసరుల దగ్గర నుంచి ప్రపోజల్సు తెప్పించుకొని సాకల్యంగా డి. ఎం. ఎ —అందరూ పరిశీలించి వీలయినంతవరకు న్యాయంగా చేయడం జరిగింది. ఎక్కడైనా పొరపాట్లు జరిగాయేమో తెలియదు. ఇది 65 ఆగస్టు ముందు జరిగిన విషయం. ఇటీవల ఎక్కడా జరగలేదు. 65 కు ముందు ఉండి పాత ఆక్టు క్రింద మునిసిపాలిటీలు ఉండి 5 సం. లు అయిన మునిసిపాలిటీలు—గుంటూరు, విశాఖపట్టణము మున్నగు రెండు మూడు మునిసిపాలిటీలకు మాత్రమే ఇటీవల వార్డుల విభజన జరిగింది వాటిలో కూడ ఆ కౌన్సిలు తీర్మానం, అక్కడవుండే పెద్దలనుంచి ఏకగ్రీవంగా వచ్చిన తీర్మానాలనే అప్రూవ్ చేయడం జరిగింది కాని ఒక వార్డులో 1200 మంది యింకొక వార్డులో 4 వేలమంది ఉన్న విషయం మా దృష్టికి రాలేదు. అటువంటి ఇన్‌స్టాన్సెస్ ఉంటే చెప్పాలని కోరుతున్నాను. చెప్పినా ప్రస్తుతం చేయగలిగిందేమీ లేదు.

శ్రీ సి. వి. కె. రావు — హైద్రాబాదు ....

శ్రీ ఎన్ చెంచురామనాయుడు :— హైదరాబాదు కార్పొరేషను— దానికి వేరే ఆక్టు ఉంది. అది దీనిక్రిందకు రాదు మునిసిపాలిటీల గురించి ప్రస్తుతం చేయడానికి వీలు లేదు కాని ప్రభుత్వ దృష్టికి తెస్తే ఇకముందు యిట్లా జరగకుండా చేయడం జరుగుతుంది. గుంటూరు విశాఖపట్టణాలలో ఇటీవల విభజన చేయడం జరిగింది. వాటిలో అక్రమాలు జరిగాయని ఏమీ రిప్రజెంటేషనులు రాలేదు. అటువంటివి ఏమైనా వస్తే గవర్నమెంటు సాకల్యంగా పరిశీలించి వీలయినంతవరకు సక్రమంగా చేయడానికి వీలుండేది. గౌరవ సభ్యులు చాల డిస్పారిటీలున్నాయన్నారు, అది మా దృష్టికి రాలేదు.

శ్రీ సి. వి. కె రావు :—గవర్నమెంటు దృష్టికి వచ్చినమీదటనే గవర్నమెంటు చర్య తీసుకోకపోతే ఎలక్షనులముందు కోర్టుకుకూడ వెళ్లారు. ఉదాహరణ కావాలంటే కాకినాడ. .

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :— కాకినాడ మునిసిపాలిటీ కూడ ఆ 64 మునిసిపాలిటీలలోను ఒకటి. వార్డుల విభజన చేయడానికి పది సంవత్సరాల వరకు-మార్పు చేయకూడదని కొత్త చట్టములో ఉంది ఇవి 1965 ఆగస్టులో చేయబడ్డాయి పది సంవత్సరాలంటే 1975 ఆగస్టు యీమధ్యలో ఎన్ని ఎలక్షనులు జరిగినా మార్చడానికి ప్రొవిజను లేదు. 1971 లో సెన్సస్ రాబోతున్నాయి. అప్పుడు ప్రతి మునిసిపాలిటీలోకూడ పాపులేషనులో వ్యత్యాసం ఉంటుంది. స్ట్రెంత్‌లో కూడ మార్పు రావలసిఉంటుంది. ప్రతి సంవత్సరం కూడ వాటిని మార్చడానికి అవకాశం లేకపోతే మునిసిపాలిటీలలో రేపు కంప్లయింటు చేయబోతారు కాబట్టి అటువంటిది లేకుండా 1971 లో సెన్సస్ అయిన తరువాత, 67 లో ఎన్నికలు జరిగిన మునిసిపాలిటీలకు టరం అవుతుంది 72 లో-సెన్సస్ ప్రకారం అన్నిటికీ వార్డుల విభజన చేయడానికి అవకాశం కలుగజేయడం కోసం యీ అమెండుమెంటు చేయడం జరుగుతోంది. కోవూరు మునిసిపాలిటీలలో ఏప్రిల్ ఒకటవ తేదీన కొంత భాగం కలపడం, కొంత భాగం విడదీయడం జరిగింది ఈ ఆక్టు ప్రకారం పది సంవత్సరాలవరకు ఆ మునిసిపాలిటీల జూరిస్‌డిక్షనులో కొంతభాగం ఎక్స్‌క్లూడ్ చేసినా, ఇంక్లూడ్ చేసినా కూడ వార్డులలో మాత్రం ఏమాత్రం మార్పు చేయడానికి వీలులేదు. చట ప్రకారం అట్లాగే ఉండాలి. కోవూరులో ఒక గ్రామం వెంబడి ఏ వార్డువుందో దానికి అటాచ్ చేయడం జరిగింది మిగతా వార్డులలో వేయి జనాభావుంటే యీ వార్డులో రెండు మూడు వేల జనాభా ఉండడం—కోవూరులో అవె ప్రత్యేకంగా జరిగింది ప్రోపర్ డిస్ట్రిబ్యూషను, ప్రోపర్ రిప్రజెంటేషను రావడానికి అవకాశాలు లేవు. అటువంటివి వచ్చినప్పుడు గవర్నమెంటుకు అధికారం ఉండాలని, ఎలక్షనుల ముందు యివన్నీ పరిశీలించి చేయడానికి అవకాశం ఉండడానికి యీ అమెండుమెంటు తేవడం జరిగింది. దీనికి ఎవ్వరూకూడ ఎటువంటి మోటివ్స్ అట్రిబ్యూట్ చేయవద్దని ప్రార్థిస్తున్నాను. రెండవ అమెండుమెంటు వుంది. ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి ప్రస్తుతం ఆక్టు ప్రకారం జూరిస్‌డిక్షను, కలపడం, తీసేయడం జరుగుతోంది. పాతఆక్టులో అక్టోబరు ఒకటవ తేదీ, ఏప్రిల్ 1వ తేదీ అని 6 నెలలకొకసారి మార్పులు తేవడానికి అవకాశం ఉండేది. కొత్త ఆక్టులో సంవత్సరానికి ఒకసారేనని చేయడం జరిగింది. దానివల్ల కొన్ని యిబ్బందులు వస్తున్న కారణంగా మార్పులు చేయడానికి అవకాశం యివ్వవలసిందిగా గవర్నమెంటు కోరడం జరిగింది ఇది కూడ దురుద్దేశాలతో చేసినదికాదు అడ్మినిస్ట్రేషను దృష్ట్యా యీ రెండూ కూడ అవసరమని గవర్నమెంటు భావించి యీ ప్రతిపాదన తేవడం జరిగింది కాబట్టి అందరూ కూడ ఏకగ్రీవంగా ఆమోదించవలసిందని కోరుతున్నాను.

శ్రీమతి జె ఈశ్వరిబాయి —హైదరాబాదు, సికింద్రాబాదులలో కూడ చాల తేడా ఉన్నది.

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :—దానికి సెపరేట్ ఆక్టు ఉన్నది. సికిందరాబాదు, హైదరాబాదు-రెండూ ఇంటిగ్రేట్ అయినప్పుడు కొన్ని గారంటీలు యిచ్చినట్లు వున్నది; సికింద్రాబాదు పాపులేషనుకు. అక్కడ ఏరియా

తక్కువ-రిప్రజెంటేషనుకు సీట్లుకూడ అలాట్ చేయడంకూడ జరిగింది. హైదరాబాదులో నాలుగువేల ఓటర్లు ఉంటే అక్కడ ఒకటి, రెండువేల ఓటర్లు ఉండే వార్డులుకూడ చేయడం జరిగింది దానికి మళ్లా ఒక కమిటీ అప్పాయింటు చేయడం, దాని రిపోర్టురావడం జరిగింది. ఇవన్నీ పరిశీలించిన తరువాత కార్పొరేషను ఆక్టుకు సంబంధించిన అమెండుమెంటు ప్రత్యేకంగా వస్తుంది. న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తాము. ఇందుకు సికింద్రాబాదు ప్రజానీకం కూడ సహకరిస్తే అందరికీ రిప్రజెంటేషను రావడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ కె బుచ్చిరాయుడు. — వార్డులను విభజించే విషయంలో ఏ విధమైన దురుద్దేశంలేదని మంత్రిగారు అన్నారు. నిడదవోలు, తాడేపల్లిగూడెం మునిసిపాలిటీల గురించి హైకోర్టులో జడ్జిమెంటు ఇచ్చారు దానిని మంత్రిగారు చూచినట్లు లేదు. అందులో చాలా వ్యత్యాసాలున్నాయని ఎవరికి ఇష్టమైనట్లు వారు bifurcate చేసారని చెప్పడం జరిగింది

శ్రీ ఎన్ చెంచురామానాయుడు —ఆ జడ్జిమెంటు ఏదో నా దృష్టికి రాలేదు.

శ్రీ ప్రగడ కోటయ్య —ఇప్పుడున్న Act ప్రకారం ఛైర్మన్, Executive Committee, సెక్రటరీల మధ్య సంబంధంలేని పరిస్థితులలో పరిపాలన సవ్యంగా సాగడంలేదని ఉదాహరణ చెప్పాను వాటిని గురించి ఆలోచించి అమెండింగ్ బిల్లు తెచ్చే ఉద్దేశం ఉన్నదా?

శ్రీ ఎన్ చెంచురామానాయుడు.—అనుభవం మీద వచ్చిన విషయాలన్నీ ఆలోచించి లా డిపార్టుమెంటు వారుకూడా చూచిన తరువాత అమెండుమెంటు తీసుకురావడానికి చూస్తాము.

శ్రీ కె ఎస్. నారాయణ —సికింద్రాబాదులో reorganisation of constituencies చేస్తామని అన్నారు, వచ్చే ఎన్నికలు recognize అయిన తరువాత చేస్తారా?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :—దానికి ఒక కమిటీని చేస్తాము. కమిటీనుంచి వచ్చిన తరువాత చూస్తాము.

Mr Speaker :—The question is :

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill 1968 (as reported by the Regional Committee) be read a second time".

The motion was adopted.

CLAUSE 2

Mr Speaker :— The question is :

"That clause 2 do stand part of the Bill"

The motion was adopted.

Clause 2 was added to the Bill.

## CLAUSE 3.

" Delete the word 'ordinary' "

Sri Vavilala Gopalakrishnayya —I beg to move
"That in clause 3 delete the word 'ordinary''

Mr Speaker —Amendment moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Ordinary అని ఎందుకు పెట్టారు General elections, byelections అంటారు Ordinary, elections అని పెట్టడంలో ఉద్దేశం ఏమిటి ?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు —Elections to the Municipality ఎప్పుడువస్తే అప్పటికి apply అవుతుంది. అన్ని మునిసిపాలిటీలకు ఒకేసారి ఎలక్షన్లు రావడానికి అవకాశం లేదు. 5 years term అయిపోయిన తరువాత వస్తాయి.

Mr Speaker ·—We distinguish like this, general from bye-election. General election means, elections held throughout the country. So for as municipal elections are concerned, generalelections are taking place throughout the State to municipalities That is how he wants to distinguish it from 'by -election'

శ్రీ ఎన్. చెంచురామానాయుడు —కొన్ని ప్రదేశాలలో ఎక్కువగా industrial area ఉండి మునిసిపాలిటీగా చేయడానికి వీలులేని ప్రాంతాలుంటాయి. అటువంటి చోట్ల ప్రత్యేకంగా town committee ని ఏర్పాటుచేసి ప్రభుత్వమే నామినేట్ చేయాలనే ఉద్దేశంతో ఈ అమెండుమెంటును తీసుకురావడం జరుగుతోంది. ఇది క్రొత్తగూడెం ప్రాంతానికి ఎక్కువగా సంబంధించిన విషయం. సింగరేణి కాలరీస్ అక్కడ ప్రజలు ఎక్కువగా కాలరీస్ మీదనే ఆధారపడిన వారు. వాటికి town committee లను ఏర్పాటుచేసి అందులో ప్రభుత్వమే నామినేట్ చేయాలని ఉద్దేశంతో బిల్లును ప్రతిపాదించడం జరిగింది.

Mr. Speaker :—The word itself has been defined in the Municipalities Act. Ordinary vacancy means a Vacancy occuring by a flux of time and ordinary election means election held to fill the ordinary vacancy In the Act itself they are using the very word and they have also given the meaning.

Sri Vavilala Gopalakrishnayya - I am not pressing my amendment. The amendment was, by leave of the House, withdrawn.

Mr Speaker :—The question is :

"That clause 3 do stand part of the Bill"

The motion was adopted.

Clause 3 was added to the Bill.

Mr Speaker :— The question is :

"That clause 1, enacting formula and long title do stand part of the Bill":

The motion was adopted.

Clause 1, enacting formula and long title were added to the Bill

Sri N Chenchurama Naidu :— I beg to move.

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill 1968 (as reported by the Regional Committee) be read a third time

Mr Speaker —Motion moved

(Pause)

Mr. Speaker — The question is

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill 1968 (as reported by the Regional Committee) be read a third time"

The motion was adopted.

The Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1968.

Sri N Chenchurama Naidu —I beg to move.

" hat the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1968, be read a first time

Mr Speaker :— Motion moved

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఈ idea తో అందరూ ఏకీభవిస్తున్నారు. పంచాయతీ యాక్టులో సెక్షన్‌లో ఇటువంటి ప్రొవిజన్ ఒకటి ఉంది "The Government may declare by a notification in the Andhra Pradesh Gazette a village or any other area to be a township if it is industrial or institutional coloney, labour coloney, a health resort or a place of religious importance The area is declared as township under section " అక్కడకూడా idustrial area గా declare చేయడానికి అవకాశం ఇచ్చాము. క్రొత్తగూడెం పంచాయతీ క్రింద వేయడానికి వేలు లేదు అనకోండి, కాని ఈ రెండింటికి contradiction వస్తున్నది. మునిసిపాలిటీల చట్టం క్రింద town committee ఏర్పాటు చేయడానికి అక్కడ వీలుంటే పంచాయతీ క్రింద తీసుకోడానికి అక్కడ వీలున్నది. రెండూ clash అయితే ఏ Act క్రింద చేస్తారో తెలియని పరిస్థితి వస్తుంది మునిసిపాలిటీగా ఉంచడమే మంచిదనే అభిప్రాయం నాకూ ఉంది. ఒకే purpose కోసం రెండు Acts ను ఉపయోగించే అవకాశం ఇవ్వడంవల్ల overlappin వస్తుంది. ఇది గవర్నమెంటు ఆలోచించాలి. తరువాత town committees కు ఎలక్షన్లు పెడతారా ?

Sri N. Chenchurama Naidu —It is Nomination by Government.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —నామినేషన్ పద్ధతి ఎన్నాళ్లు ఉంటుందో తెలియాలి—బిల్లు వచ్చినప్పుడు చూసుకోవచ్చు అనుకోండి.

శ్రీ ఎన్ చెంచురామానాయుడు .—Population 80 వేలు ఉంది కాబట్టి మునిసిపాలిటీస్ యాక్టునే extend చేయవలసి ఉంటుంది. పంచాయతీ area లో industries ఉంటే వారు extend చేసుకుంటారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Municipalities Act ను extend చేస్తున్నాము. పంచాయతీకి అదే, రెండు Acts లోను ఉండడంవల్ల legal గా ఇబ్బంది వస్తుంది. Administrative గా కూడా ఇబ్బంది వస్తుంది. పంచాయతీ యాక్టుకు అమెండ్‌మెంటు తెస్తే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను.

ఒక వేళ మొదట నామినేషన్ పద్ధతి ఉన్నా తరువాత అయినా election possibility ఉండాలని కోరుతున్నాను.

శ్రీ సి.వి.కె. రావు :—అధ్యక్షా, ఈ బిల్లులో యీ ప్రొవిజను చేర్చారు 'Where any local area is declared as a notified area, the Governmemt may pass such orders as they may deem fit, as to exclude the local area from the jursidictio f the local auothority concerned, as to the disposal of any part of the property vested in such local authority and as to the dischrge of the liabilities of such local authority relating to the said property, or arising from such local area" కనుక యిప్పుడు దీనిని ప్రిజెంట్ చేయడానికి చేసినట్లుగానే తరువాత యిక దీని పైన ప్రత్యేకంగా ఒక మైనింగు సెటిల్మెంటుగాని యిండస్ట్రియలు కాలనీగాని మునిసిపలు యేరియాలో ఉంటే దానికి డ్యూయలు కంట్రోలు వేరే యెన్నిక చేసిగాని నామినేటు చేసిగాని మునిసిపాలిటీకూడా పెట్టి చేసినట్లుగా కనిపిస్తున్నది. ఇది చాలా కన్ఫ్యూజ్డ్ పొజిషనులో ఉంది మునిసిపలు కౌన్సిలులో వెస్టు అయి ఉన్నదానిని డిస్పోజు చేయకుండా ఉండవచ్చు. ఆర్డరు వేయవచ్చు. కానిస్టిట్యూటు చేయవచ్చు ప్రత్యేకంగా వేరే కమిటీలు యెన్నుకోబడడం, యెగ్జిక్యూటివ్ కమిటీ, ఈ యేరియాకు యింకొక కమిటీ నామినేటు చేయడం, కౌన్సిలుకు స్టాండింగుకమిటీలున్నాయి, ఇదంతా చాలా గందరగోళం క్రింద ఉంటున్నాయి గవర్నమెంటు ఉద్దేశ్యము మైనింగు సెటిల్మెంట్సుకు యిండస్ట్రియలు కాలనీసుకు ప్రత్యేక రక్షణ కల్పించాలని మునిసిపలు కౌన్సిలు అనవసరంగా వాట్లను యింకొక విధముగా నడిపే విధానం లేకుండా రక్షించాలని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యము బాగానే ఉంది. వారి స్టేటుమెంటు ఆఫ్ అబ్జెక్ట్సు అండ్ రీజన్సులో సరిగా రాలేదు. క్రొత్తగూడెం గురించి చెప్పారు అక్కడ సింగరేణి బొగ్గుగనులున్నాయి. గూడూరులోను సామర్లకోటలోను మునిసిపలు యేరియాలలో యిండస్ట్రియలు కాలనీలు ఉన్నాయి. మైనింగు సెటిల్మెంట్సు ఉన్నాయి. ఇది బాగా లిటిగేషనుకు దారితీస్తుంది.

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :— కొత్తగూడెంలో ప్రత్యేకమైన పరిస్థితులున్నాయి. దానిని అనుసరించి జనరలు ప్రొవిజను తీసుకుంటున్నాము. అవసరమైనచోట్ల నోటిఫై చేసి చేయడానికి అధికారం కోరాము.

శ్రీ సి వి.కె. రావు :—గవర్నమెంటు ఉద్దేశ్యము మైనింగు యేరియాస్‌ను ఇండస్ట్రియలు యేరియాసును స్పెసిఫై చేస్తే బాగుంటుంది స్పెసిఫై చేయకుండా కొత్తగూడెం ఉద్దేశ్యం పెట్టుకుని ఆల్ యెంబ్రేసింగు అమెండింగ్ ఆక్టు పెడితే కన్ఫ్యూషనుకు దారితీస్తుంది. వేరే కమిటీని నామినేషనుద్వారా సృష్టించి చైర్మెను, వైస్ చైర్మను ఆ కమిటీలో ఉండాలని దీనియొక్క ఉద్దేశ్యము సరిగా బోధపడలేదు. డ్యూయలు అథారిటీను క్రియేటుచేయడం కన్ఫ్యూషనుకు దారితీస్తుంది.

శ్రీ ఎన్. చెంచురామనాయుడు —డ్యూయలు అథారిటీ యేమీలేదు.

శ్రీమతి జె ఈశ్వరీబాయి . — పరిస్థితులు ప్రత్యేకమైనవి ఉన్నాయన్నారు. ఆ పరిస్థితులు యేమిటో క్లియరుగా చెబితే అర్థం చేసుకోవచ్చు.

శ్రీ ఎన్. చెంచురామానాయుడు · — 80 వేల పాపులేషను ఉంది. యెక్కువభాగం సింగరేణివారిది ఏదయినా వారిచేతిలో ఉంటుంది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి · — నామినేషను పెట్టుకోవడంకంటె స్వయముగా ప్రజలే యెన్నుకునే అవకాశం యిస్తే బాగుంటుంది. నామినేషను చేసేదానికంటె యెలక్షను పెట్టండి.

Mr Speaker —The question is

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill 1968 be read a first time"

The motion was adopted.

Sri N Chenchurama Naidu·—I beg to move.

That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1968 be referred to the Regional Committee for consideration and report to the Assembly."

Mr Speaker —Motion moved.

(Pause)

Mr Speaker —The question is .

"That the Andhra Pradesh Municipalities (Amendment Bill, 1968 be referred to the Regional Committee for consideration and report to the Assembly"

The motion was adopted,

THE ANDHRA PRADESH TOWN PLANNING (EXTENSION AND AMENDMENT) BILL, 1968.

Sri N. Chenchurama Naidu :—I beg to move :

"That the Andhra Pradesh Town Planning (Extension and Amendment) Bill, 1968 be read a first time"

Mr Speaker —Motion moved.

శ్రీ ఎన్. చెంచురామ నాయుడు :— టౌనుప్లానింగు ఆంధ్రయేరియాలో ఉన్నది. తెలంగాణా యేరియాకు యెక్స్‌టెండ్ చేయాలని ఈ బిల్లుయొక్క ఉద్దేశ్యము. తెలంగాణాలో టౌను ప్లానింగు అట్టె అమలులో లేదు. తెలంగాణాకుకూడా యెక్స్‌టెండ్ చేయడానికి యీ సవరణబిల్లు తేవడం జరిగింది. దీనిని యేకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ వి పాలవెల్లి (చోడవరం) ·— టౌను ప్లానింగు శానటరీ కండీషన్సును హెల్తు కండిషన్సును దృష్టిలో పెట్టుకుని కృషిచేస్తున్న విషయం స్పష్టంగా ఉన్నది. ఇప్పుడు తెలంగాణాకు యెక్స్‌టెండ్ చేస్తున్నారు. అడ్మినిస్ట్రేటివుగా చాలా చాలా డిఫికల్టీసు ఫేసు చేయవలసి వస్తుంది. టౌను ప్లానింగు డైరెక్టరును హైదరాబాదులో పెడితే ఆంధ్ర యేరియాలో మూలమూలనున్న వారు దరఖాస్తు పెట్టినప్పటికి వారు హైదరాబాదు రావలసిన అవసరం ఉంది. అందుచేత దీనిని

స్ప్లిటప్ చేయవలసిన అవసరం ఉంది మూడు జిల్లాలకు ఒక రీజియనల డైరెక్టరును పెడితే వ్యవహారం చేయడానికి శ్రద్ధతీసుకోడానికి కార్యక్రమానికి దోహదంచేసి ప్రజలకు చేరువగా ఉండడానికి సేవచేయడానికి వీలుగా ఉంటుంది కాబట్టి ఆ విధముగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —టౌను ప్లానింగు అమలు జరపడానికి టౌను ట్రస్టులు యేర్పరచుకొన్నారు. విశాఖ పట్టణంలో ట్రస్టుఉంది. అదే మాదిరి ప్లానింగుట్రస్టు యేర్పరుస్తామంటున్నారు. ప్లానింగు ట్రస్టు యేర్పరచినప్పుడు యేమవుతుందంటే బ్యురోక్రాటిక్కు ప్లానింగు తయారవుతుంది. విశాఖ పట్టణంలో యేమి జరిగిందంటే చిన్నవారి యిళ్లు పోతున్నాయి. పెద్దవారి జోలికి యెవరూ పోవడంలేదు.

Mr Speaker — Now this has to be referred to the Regional Committee. We will have general discussion after that.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : —ఇప్పుడు చెబుతేవారికి ఉపయోగకరంగా ఉంటుందని చెబుతున్నాను.

Mr Speaker :—The question is

"That the Andhra Pradesh own Planning (Extension and Amendment) Bill, 1968, be read a first time"

The motion was adopted.

Sri N. Chenchurama Naidu — I beg to move

That the Andhra Pradesh Town Planning (Extension and Amendment) Bill 1968 be referred to the Regional Committee for consideration and report to the Assembly"

Mr. Speaker —Motion moved

(Pause)

Mr. Speaker :— The question is

"That the Andhra Pradesh Town Planning (Extension and Amendment) Bill 1968 be referred to the Regional Committee for consideration and report to the Assembly"

The motion was adopted

HALF-HOUR DISCUSSION on L A Q No 2307

Mr Speaker :— Half-an-hour discussion on question No 2307 According to the agenda it should be taken up from 1-30 to 2o' clock. But if the House has no objection it will be taken up straightaway.

(Pause)

So the House has agreed it to be taken up now itself.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అధ్యక్షా. హిందూలో వచ్చిన వార్త చదువుతున్నాను. "Bumper harvest, but rice price high in Andhra" ఒకమాటలో ఆంధ్ర జీవితం అంతా చెప్పివేశారు. మంచిపంట పండిందని జనం ఆనందిస్తున్నారు. కేరళ, బెంగాలు, మహారాష్ట్రలలో ఉన్న ధరలకంటెకూడా విపర్యాసంగా ధరలు రాయలసీమ వెనుకబడిన మెట్ట ప్రాంతాలలో తెలంగాణాలోనే కాకుండా బాగా గ్రానరీలనిపించుకున్న కృష్ణా,

గుంటూరు. తూర్పు పశ్చిమ గోదావరిజిల్లాలలో ధరలున్నాయి. దీనికి కారణ్ము యేమిటంటే గవర్నమెంటు యిదివరకు ఉన్నటువంటి గ్రిప్పును రిలాక్సు చేసినది. కంట్రోలు చేయకపోవడమే కాకుండా ఫుడ్ కార్పొరేషనువారికి మొత్తం అప్ప చెప్పేశారు.

(Mr. Deputy Speaker in the Chair)

వారు ఎవరి దగ్గర కొంటారు? ఎప్పుడు కొంటారు, ఏమి చేస్తారో తెలియదు. చిన్నరైతాంగం దగ్గర కొనలేదు. ఎప్పుడువచ్చి మీదపడతారో తెలియదు. Procurement కి notice ఇచ్చేది గవర్నమెంటు ధాన్యమును వసూలుచేసేది ఫుడ్ కార్పొరేషన్ మనము nationalise కావాలని కోరుతూ కంట్రాక్టరు ద్వారా చేయిస్తున్నాము. కంట్రాక్టరు వచ్చి తీసుకొంటారు అందువల్ల ఎక్కడి ధాన్యము అక్కడే వుండిపోవడము జరిగింది. నోరుకలవారు తెలివికలవారు మిల్లర్సు hoard చేసి వారి దగ్గర ధాన్యము లేదు. పొమ్మంటున్నారు Retail merchants ని "మీరు పోయి ఫలానా చోట కొనుక్కోవా అని" అంటారు వారి దగ్గరకు రాలే దని అంటున్నారు. పెద్దరైతాంగం దగ్గర procure చేయడానికి అధికారము పూర్తిగా లేదు. Procure చేయకుండా వారి దగ్గర వదిలి పెట్టారు. ఇంతవరకు వర్షాలు కురియలేదు. ఇవాళ కురిసినది అంటున్నారు. కురిస్తే సంతోషమే. కాని sowing season అయిపోయినది. Transplantation late అయిపోయింది. ముందు సంవత్సరము పంట ఎలా వుంటుందో తెలియదు. మనకన్న ఎక్కువగా బియ్యము వ్యాపారస్తులు, పెద్ద horders బాగా ఆలోచిస్తున్నారు Free market కి వదిలి పెట్టాము. Movement ని control చేశాము. ఎక్కడైన ఇబ్బంది వస్తే ప్రభుత్వము దగ్గరవున్న ధాన్యమును తీసుకు వెళ్ళి పెడతాము అని మంత్రి గారు అంటున్నారు. మనము అంగీకరించినా, అంగీకరించక పోయినా చైనాలో early days లో ఒక పద్ధతి అవలంబించారు. ప్రభుత్వము దుకాణాలు పెడుతుంది. ముందు బజారుకు వదిలి పెడతారు. తక్కిన దుకాణాలలో సరుకు లేదు అన్న ప్పుడు వారు అమ్మడము జరిగింది. ఆ విధంగా ధరలు పడిపోయే పరిస్థితిని కలుగ చేశారు. ఆ పద్ధతే కొద్దో గొప్పో మనవాళ్లు అవలంబించాలని ఆలోచించారు. ధాన్యము దొరకక యిబ్బంది పడుతున్న చోట్లకు ప్రభుత్వము దగ్గరవున్న ధాన్యము ను పంపుతామని మంత్రిగారు అన్నారు. అక్కడ beauracratic corporation వుంది. ధర ఎక్కువ వారి ఉద్యోగాల విషయము తప్ప ప్రజల సంగతి వారికి ఏమీ పట్టదు. వారు ధాన్యము లేదంటారు. వున్నదా ఎక్కువ ధరకు ఇస్తారు. Anarchy develop అయినది. సామాన్య ప్రజానీకానికి బజారులో ధాన్యము దొరకని పరిస్థితి, విపరీతమైన ధరపడేటట్లు వున్నది. డెల్టాప్రాంతాలయిన కృష్ణా, గోదావరి జిల్లాలలో ఏమి జరుగుతోంది? Lean months రాబోతున్నది. ఆగస్టు సెప్టెంబరు, అక్టోబరు నెలలకు ధాన్యమును store చేశి వుంచాము అన్నారు. సంతో షమే కాని ఇప్పుడు ఆ ధాన్యము యిస్తాము అంటున్నారు, ప్రభుత్వము lean months కి store చేసినది ఇవాళ release కావాలి. అదే వ్యాపారస్థులకు కావ లసినది, అది ఇప్పుడు release అయిపోతే వీరి దగ్గర ఏమీ వుండదు, మొత్తము కంట్రోలు అంతా వ్యాపారస్థుల చేతుల్లోకి పోతుంది. మార్కెట్టులో ధరలు

పెంచడానికి వీలుంటుంది Negative side గో పాలకృష్ణయ్యగారు చెబుతున్నారు. positive side ప్రభుత్వము ఆలోచిస్తున్నది అని అంటున్నారు. positive side ఆలోచించి వీరు అమలుజరిపే టప్పటికి దేశము మొత్తము negative aspect లో మిగిలి వుంటుంది అని మనవిచేస్తున్నాను. Rich peasantry దగ్గర, black marketeers దగ్గర ఎక్కడైతే ధాన్యము వున్నదో అది పట్టుకొని బజారులో పెట్టండి తరువాత ప్రభుత్వము వారు అమ్మాలి. కాని ప్రభుత్వము దగ్గరవున్నది ఇప్పుడు release చేస్తే lean months లో ప్రజలు నష్టపడతారు ఒక plan తో నడిపే అవసరం వుంది. అలా చేయకపోతే నష్టమువస్తుంది వర్షాలు లేవుకనుక చాల నష్టము జరుగబోయే పరిస్థితి వున్నది దానిని జ్ఞాపకము వుంచుకొని జాగ్రత్తపడాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఆర్.సత్యనారాయణ రాజు (నర్సపూర్) అధ్యక్షా, బియ్యము ధరలు విపరీతముగా పెరిగిపోతున్నవి మొన్నటివరకు కిలో బియ్యము 71 పైసలు వుంటే ఇవాళ విజయవాడ, గుంటూరు వంటి పట్టణాలలోనే కాకుండా చిన్న పట్టణాలయిన నర్సాపురం, పాలకొల్లు వంటి ప్రాంతాలలో కూడ కిలో బియ్యము రు 1-25 పైసల నుంచి రు. 1-30 పైసలకు అమ్ముతున్నారు అంటే ఆశ్చర్య పడవలసిన పనిలేదు. దానికి కారణము ప్రభుత్వ ఆహార విధానములో వున్న తప్పులు తడకలే అనేది స్పష్టము. ప్రభుత్వము మిల్లర్సు దగ్గర బస్తా ధాన్యము రు. 34 50 పైసలకు కొంటూ మిగతా ధాన్యమును మిల్లర్లను వారి యిష్టము వచ్చిన ధరలకు అమ్మకోడానికి స్వేచ్ఛ యిచ్చారు దాన్నిబట్టి మా ప్రాంతములో ధరలు విపరీతముగా పెరిగిపోతున్నవి. ఆంధ్ర రాష్ట్రానికి ధాన్యాగారము అను కొనే గోదావరి జిల్లాలు, కృష్ణా డెల్టా ప్రాంతాలలోనే ధాన్యాలను పండిస్తున్న ప్రజానీకానికి సక్రమమైన ధరలకు దొరకక చాల బాదపడుతున్నారు. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలలలో ఇంకా ఎక్కువ ధరలకు కొనుక్కోవలసి వస్తుంది. ఈ పరిస్థితులలో ప్రభుత్వము చేయవలసిన పని ఒక్కటే. Procurement చేస్తున్న దానిలో కొంత భాగాన్ని తరుగు రాష్ట్రాలకు పంపుతున్నారు దానికి అభ్యంతరము లేదు. మిగతా ధాన్యమును అయినా ప్రభుత్వము pass చేసిన procurement orders ప్రకారము సంతృప్తి కరముగా procure చేయడములేదు గ్రామాలలో పెద్ద భూస్వాముల దగ్గర, మిల్లర్సు దగ్గర అనేక వేల టన్నుల ధాన్యము ఉన్నది. ఇప్పుడైనా procure చేసి ఆ వున్న ధాన్యమును lean months అయిన ఆగస్టు, సెప్టెంబరు అక్టోబరు నెలలలో గ్రామాలలో, పట్టణాలలో చౌక డిపోల ద్వారా బియ్యాన్ని కిలో 80 పైసలకు అందిస్తేనే అది సరియైన పద్ధతి అవుతుంది తప్ప మరొకటి కాదు దీనిద్వారా ప్రభుత్వానికి నష్టము రాదా అంటే కొంతవరకు రావచ్చును నష్టము వచ్చినప్పటికి సబ్సిడీ రూపములో ప్రభుత్వము భరించి ఎక్కడైతే ఉత్పత్తి చేస్తున్నారో ఆ ఏరియాలో ప్రజానీకానికి సక్రమమైన రేటుకు బియ్యాన్ని అందించడానికి ప్రభుత్వము చర్యతీసుకోవాలి, అట్లా కొనక పోతే రాయలసీమ, తెలంగాణాలే కరువు ప్రాంతాలుగా కాకుండా డెల్టా జిల్లా లలో బియ్యము ఉన్నప్పటికి చీకటి బజారులోకి పోవడం తరుగు రాష్ట్రాలకు ఎగుమతి చేసుకొనడం వలన డెల్టా జిల్లాలలో బియ్యము దొరకని పరిస్థితి ఏర్పడుతుంది ప్రభుత్వము ఒక తప్పుడు అభి

ప్రాయములో వున్నది. ఉత్పత్తి అవుతున్న ఏరియాలో బియ్యము దొరుకుతున్నది కాబట్టి కొనుక్కోడానికి అభ్యంతరం లేదని చెబుతున్నాను. కొనుక్కోడానికి దొరుకుతాయి కాని కిలో రు. 1-30 పైసలు, రు 1-40 పైసలు తప్ప సక్రమమైన రేటుకు దొరకవు. కేరళ తరుగు రాష్ట్రము అక్కడ కిలో 90 పైసలకు ప్రభుత్వము అమ్మిస్తూవుంటే. ఉత్పత్తి అయ్యే మన రాష్ట్రములో కిలో 1-25 పైసలకు అమ్ముతూ వుంటే ఆశ్చర్య పడవలసిన పనిలేదు. ఆగస్టు, సెప్టెంబరు మాసాలలో అయినా- కనీసము గ్రామాలలో వున్న వ్యవసాయ కార్మికులకు, పట్టణాలలో వున్న కార్మికులకు చౌక డిపోలు ఏర్పాటుచేసి, చౌక ధరలకు సప్లై చేయించాలని, తద్వారా వచ్చిన నష్టమును అవసరమైతే ప్రభుత్వమే సబ్సిడీ రూపంలో భరించి ఆ రూపములో బీద ప్రజానీకాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వముమీద ఉన్నది కాబట్టి సత్వరమే ఆ చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. మునిస్వామి —అధ్యక్షా మనము కొంచెము ముందు చూపు చూస్తే ఈ ధరలు తగ్గించే అవకాశాలు చాల వున్నవి. మన ప్రక్కన వున్న మద్రాసు రాష్ట్రము చాల తరుగు రాష్ట్రము పంటలుపండే అవకాశాలు చాల తక్కువ అయినప్పటికి ఈనాడు ఎలక్షన్సుకు ముందు ప్రజలకు యిచ్చిన వాగ్దానమును ప్రభుత్వము నిలబెట్టుకోడానికి అందరు మంత్రులు తమ దృష్టిని కేంద్రీకరించి. కావలసిన ధాన్యమును సేకరించి రూపాయకు శేరు బియ్యముపైన ఇవ్వడానికి తయారవుతున్నారు. కాని మన రాష్ట్రములో పంటలు పండుతున్నవి. అనేక నీటి వనరులున్నవి. పంట పండడము లేదంటే ఒప్పుకోను. అనేక పథకాలను వేశారు. ఎరువులు సప్లై చేయడము జరుగుతున్నది ఇంత పంటలు పండినప్పటికి ధరలను తగ్గించ లేకుండా పోతున్నాము అంటే చాల విచారకరము ఏ గ్రామములో చూసినప్పటికి ఎన్నో పుట్లు వడ్లు వున్నవి. ధర లేదు అని రైతులు అంటున్నారు. కాని ఆ ధాన్యాన్ని సరియైన పరిస్థితులలో market కి వచ్చే చర్య ప్రభుత్వము తీసుకుని వస్తే తక్కువ ధరలకు బియ్యము దొరికే పరిస్థితి ఏర్పడుతుందని మనవి చేస్తున్నాను. ఏదో ధర నిర్ణయించి ఆ ధర ప్రకారం ప్రాక్యూర్ చేసి అక్కడ నుండి ఫుడ్ కార్పొరేషన్‌కు వెళ్ళటం, ఫుడ్ కార్పొరేషన్ ద్వారా మిల్ ఓనర్స్‌కు, షాప్స్‌కు ఇవ్వటంవల్ల సరైన ధర లేదంటున్నారు. కనుక ఎటువంటి రిస్ట్రిక్షన్ లేకుండా రైతులు తాము పండించిన పంటను అమ్ముకొనే పరిస్థితి వుంటే ధరలు తగ్గుతాయి. పంట పండిన వెంటనే market కు తీసుకు వస్తారు, అప్పుడు ధర తగ్గుతుంది. ప్యాడి ఇన్స్యూరెన్స్ పద్ధతి రద్దు చేయాలని మనవి చేస్తున్నాను. అందువల్ల రైతులు అవసరమైన విత్తనాలకు, ఎరువుల కోసం వాడుకొని ఎక్కువ ధరకు అమ్ముకోవచ్చునని store చేస్తున్నారు. Market కు రావటం లేదు. అవన్నీ తగ్గిస్తే పండించిన పంటను మార్కెటులో అమ్ముకొనే పరిస్థితి రైతుకు కల్గిస్తే యాటోమాటిక్‌గా ధర తగ్గుతుంది. కనుక దానిని ప్రిస్టేజ్ ఇష్యూగా తీసికొని చుట్టు ప్రక్కల రాష్ట్రాల్లో ఎలా ధరను

తగ్గించి ఆహార సమస్యను తీర్చారో ఆ మార్గాలన్నిటిని ఇక్కడ అనుసరించి ధరలు తగ్గేట్లు చూడాలని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. పాలవెల్లి :—అధ్యక్షా, గత నెల కంటే ఈ నెల సడెన్‌గా బియ్యం ధర పెరగటంవల్ల ఈనాడు ఇది చర్చించవలసి వచ్చింది. ప్రభుత్వం పూర్తిగా తన స్వాధీనంలో బిజినెస్‌ను వుంచుకొని ధరలను కంట్రోల్ చేస్తామంటే అనుభవంలో దానికి వ్యతిరేకంగా రుజువు అవుతుంది. విశాఖపట్టణంకు సంబంధించి ప్రభుత్వం తన దగ్గర వున్న stock ను ఎక్కువగా జిల్లాకు మరలించటంలో ఆ నాడు ధర ఎక్కువ లేకుండా 2, 3 రూపాయల తేడా వుండేది. చోడవరం తాలూకాలో మే నెల 10 వ తేదీ Position ఎలా వుందంటే ఇంచుమించు తాలూకా అవసరాలకు సరిపడ్డ కోటా ప్రభుత్వం ఇవ్వగల్గింది. ఆ నాడు గవర్నమెంటు రేటుకు open market rate కు పెద్ద తేడా లేదు. 74 కె.జీ.ల బస్తా రు.66-75 పై. వుంటే చీకటిబజారులో 68, 69 రూ. వుంది. ఎప్పుడైతే ప్రభుత్వం Stocks సప్లయి చేయలేక పోయిందో ఆ నాడు 89, 90 రూపాయల వరకు పెరిగింది. ప్రభుత్వం బాధ్యత వహించి ఏ మూలనున్న ప్రజలకైనా బియ్యాన్ని సప్లయి చేస్తామన్న ధీమా, స్థోమత వుండి ఆ బాధ్యత పూర్తిగా వహిస్తే ధరలు కంట్రోలు కావటానికి అవకాశం వుంటుంది. ప్రస్తుతం మేము ఇక్కడకు వచ్చే సమయానికి మా జిల్లాలో 6 వేల టన్నుల stock వున్నది. విశాఖ జిల్లాను రేషనింగ్ ఏరియా, నాన్ రేషనింగ్ ఏరియా అని రెండు భాగాలుగా విభజించారు. విశాఖపట్టణంను రేషనింగ్ ఏరియాగా declare చేసి కోటా ఇవ్వటం జరిగింది. ఏ హాస్పిటల్‌కో వచ్చిన వారు, ఏదో పని మీద వచ్చిన వారు బియ్యం తెచ్చుకోవాలంటే రిస్ట్రిక్ట్ చేస్తున్నారు. చుట్టు ప్రక్కల వారు వచ్చేటప్పుడు వారికి కావలసినవి తెచ్చుకొనేటప్పుడు నిరోధించడం సమంజసము కాదని దీనిని తొలగించాలని మనవి చేస్తున్నాను. 20 వేల బఫర్ స్టాక్ పెట్టారు అందువల్ల మా జిల్లాలో దారుణ పరిస్థితి వుంది. జోనల్ సిస్టమే తీసేస్తే ఒకరి పై ఒకరు పోటీ పడి అమ్మితే ధర తగ్గటానికి అవకాశం వుంటుంది. దీనిని ప్రభుత్వం పరిశీలించి వెంటనే చర్యలు తీసికోవాలని కోరుతున్నాను. అలాగే కేవలం బియ్యం ధర కాకుండా ఇతర కన్స్యూమర్ గుడ్స్ ధరలు కూడా పెరిగాయి. సేల్స్‌టాక్స్, ఎక్సైజు డ్యూటీ పెంచడం వల్ల వాటి ధరలు పెరిగాయి. ఇది కూడా దృష్టిలో పెట్టుకొని కన్స్యూమర్ గూడ్స్ ధరలు తగ్గించటానికి ప్రయత్నించాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఎస్. నారాయణ :—అధ్యక్షా, రాష్ట్రంలో ఏ మాదిరి వున్నదో హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలో కూడా బియ్యం ధర బాగా పెరిగింది. ఆ నాడు రేషనింగ్ తీసేస్తాం అని మంత్రిగారు చెప్పినప్పుడు తీసివేస్తే ప్రజలకు సౌకర్యం కలుగుతుందని చెప్పిన వారిలో నేను ఒకడ్ని. కాని ఆ రోజు ఏ భయం మనసులో వున్నదో - రేషనింగ్ తీసివేస్తే ధరలు పెరుగుతాయేమోనన్న భయం ఈ నాడు వాస్తవం అయింది. దానికి కారణాలు మంత్రిగారితో మొన్న మాట్లాడినప్పుడు చెప్పాను. ఇక్కడ్నుంచి రోజుకు కొన్నివేల బస్తాల -నాకు తెలిసినంత వరకు 2, 3 వేల బస్తాలు హైదరాబాదు నుండి ఒహీరాబాదుకు

పోతున్నాయి. అక్కడ్నుంచి మహారాష్ట్ర ప్రాంతానికి పంపిస్తున్నారు. దీని వల్ల ఇక్కడ ధరలు పెరుగుతున్నాయి గవర్నమెంటు వారు రెయిడ్ చేసి పట్టుకొని జప్తు చేశారు. ఇదంతా ఒక రాకెట్ మాదిరి సిస్టమేటిక్ పద్ధతిలో ఇక్కడ నుండి జహీరాబాదుకు, అక్కడ నుంచి మహారాష్ట్రకు పంపించి లాభాలు గడిస్తున్నారు. ఇదంతా వ్యాపారులు చేస్తున్నపని. మన ప్రభుత్వం మంత్రిగారు they are alive to the situations. రెయిడ్స్ ప్రారంభించారు హైదరాబాదులో రేషన్ షాప్స్‌లో 105 పైసలకు బియ్యం ఇస్తారని మంత్రిగారు చెప్పారు. ఇంకా వాటికి బియ్యం అందినట్లు లేదు సిటీలో ధర తగ్గటానికి అవకాశం వుంది. ప్రభుత్వం ఎలైవ్‌గా వుండి శ్రద్ధగా చేస్తున్నందుకు అభినందిస్తున్నాను. ధరలు తగ్గించడంతో పాటు మంచి క్వాలిటి బియ్యం రేషను షాపులకు సప్లయి చేస్తేనే ధరలు తగ్గుతాయి కాని లేకపోతే తగ్గవని మనవి చేస్తున్నాను మీరు ఇచ్చే బియ్యం తినటానికి వీలు లేనివిగా వుంటే ప్రజలు ఎక్కువ ధరకు బయట కొనుక్కోక తప్పదు. రేషనింగ్ వున్న రోజులు black market లో కొన్న రేటుకు ఈ నాడు open market లో కొనవలసి వస్తోంది. ఎక్కువ ధరకు అమ్మటం అన్యాయం. కనుక మంచి బియ్యం తక్కువ ధరకు ప్రజలకు అంద చేయాలి. నాకీ మధ్యనే ఒక విషయం తెలిసింది మెదక్‌లో రైతుల నుండి food corporation ధాన్యం సేకరించి ఇంతవరకు డబ్బు ఇవ్వలేదు కనుక రైతులు food corporation కు ప్రభుత్వానికి ధాన్యం అమ్మటానికి సిద్ధంగా లేరు ఎందుకంటే 2, 3 నెలల వరకు వారికి డబ్బు ముట్టటం లేదు ప్రభుత్వానికి ఇచ్చి ఈబాధ ఎందుకు పడాలి, బైట అమ్మకొంటే డబ్బు ఎక్కువ వస్తుందని వారు అనుకొంటున్నారు వచ్చేవి లీన్‌మన్త్ అని హుర్డ్ చేసే ప్రయత్నాలు జరుగుతాయి కనుక ఈ హోర్డింగ్, స్మగ్లింగ్ ఈ రెండు ఆపేస్తే తప్పకుండా బియ్యం ధర తగ్గుతుందని మనవి చేస్తున్నాను

శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు):—అధ్యక్షా, ప్రతి సంవత్సరం బియ్యం ధరలు జాస్తి కావడం దానికి పరిష్కార మార్గం కుదరక పోవడం, ప్రజలలో అలజడి కల్గుతుండడం, ఇలాంటి సంఘటనలు కల్గుతున్నాయి. అన్నపూర్ణ అనే పేరు పొందిన ఆంధ్ర రాష్ట్రంలో, అందులో కృష్ణా గోదావరి delta area లలో కూడ ఈవేళ బియ్యం అధికధరకు అమ్మబడుతున్నాయంటే ఈ విధానంలో ఎట్టి లోపాలున్నవో మనం జాగ్రత్తగా ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఈనాడు మనం Food Corporation ద్వారా ఎంతో ధాన్యాన్ని procure చేస్తున్నాము. Godowns నిండా అవి నిండివుంటున్నవి కాని సమయానికిమాత్రం చూస్తే ప్రజలకు సక్రమమైనటువంటి ధరలకు అందక పోవడం చాలా విచిత్రంగా కన్పిస్తోంది. పైపెచ్చు ఈ సంవత్సరం ఒక కృష్ణా డెల్టాలోనే దాదాపు 8 లక్షల ఎకరాలలో దాళ్వా సాగైతే, ఎకరానికి highest yield కూడ ఈ సంవత్సరం సంపాదించబడి నప్పటికీ కూడా ఈ ధరలయొక్క పరిస్థితి చూస్తే అదుపులేకుండా చేయడమనేది లేకుండా ఊరికే. గుర్రానికళ్లెం లేకుండా పెరిగిపోయినట్లు పెరగడం చూస్తే చాలా విచిత్రమైనటువంటి విషయంగా కన్పిస్తోంది. ఈ పరిస్థితులలో ఎప్పటి కప్పుడు ఎక్కడ ధర పెరుగు

తున్నదో ఎక్కడ control లేకుండా వున్నదో అక్కడ వెంటనే కనుక stocks release చేసినట్లయితే బహుశః యింత హెచ్చుగా పెరగడానికి సాధ్యముయి వుండేది కాదని మా అనుభవమువల్ల స్పష్టమవుతున్నది ముఖ్యంగా Food Corporation దగ్గర మన వున్నటువంటి నిల్వలను యథాతథంగా వుంచడంవల్ల ఇది కొంత ఎబ్బెట్టుగా కన్పిస్తున్నది కూడాను. Delta area లోనే యిలాంటి పరిస్థితులున్నప్పుడు dry area లో ఎలాంటి పరిస్థితులుంటాయో మనం ఊహించ డానికి అవసరం లేకుండానే స్పష్టం చేస్తున్నాయి. బహుశః యిప్పుడున్నటు వంటి మన stocks ను బట్టి చూస్తే ధరలు control ఎవరో ఒకరు release చేయడమనే పద్ధతి లేకుండా రాష్ట్రం అంతా ఒకే జోన్‌గా చేసి వదలి వేసి నట్లయితే యిప్పుడు పెరిగిన ధరల కంటే యింకా ఎక్కువ పెరగడానికి సావ కాశం లేదని నేను ముఖ్యంగా మనవి చేస్తున్నాను. ఒకవేళ పెరగవలసి వస్తే యింతకంటే పెరగడానికి సావకాశం లేదు. ఇవి బహుశః control చేయటం వల్ల యింకా ఎక్కువ పెరుగుతున్నాయేమోననే అనుమానం కూడా కల్గు తున్నది. మరి పట్టణ area లోనే ఏదైనా ఒకవేళ ration పెట్టినా, లేకపోతే distribution చేసినా proper గా జరుగుతున్నట్లు కన్పిస్తూ వున్నది పల్లెటి గ్రామాలలో చాలా చూస్తే Agricultural Labour కానివ్వండి, రైతులకు, రైతేతరులకు కానివ్వండి, వాళ్లు నిత్యం ధాన్యం కొనుక్కుని తినవలసినటువంటి పరిస్థితిలో వున్నారు. అలాంటి చోట్ల రైతుల దగ్గర ధాన్యం procure చేస్తు న్నాము పైపెచ్చు ఎవరైనా కొంతమంది దగ్గరయినా వున్నట్లయితే వాళ్లు high prices కోసం వాటిని తెచ్చుకొంటున్నారు అందుచేత Agricultural కూలీలు, ఇతర వృత్తుల వారికి కూడా ఈ బియ్యం సక్రమంగా అందడం లేదు అందుచేతను అటు చూస్తే గ్రామాలలో వున్నవారికికూడా అందుబాటు కావడం లేదు. ప్రభుత్వం సహాయం చేద్దామనుకున్నా proper distribution కన్పించ డం లేదు. అసలు distribution సెంటర్స్ లేవని చెప్పాలి. ఈనాడు మరి వాళ్లు ఎలాగ బ్రతుకుతున్నారంటే గాలికి బ్రతుకుతున్నారని అనుకోవలసినటువంటి పరిస్థితులేర్పడ్డాయి. అందుచేత నేను ముఖ్యంగా మనవిచేసేదేమిటంటే stocks కు వెంటవెంటనే సాధ్యమైనంత ఎక్కువ area లలో feeder centres ను పెట్టి అక్కడజ కొన్ని నిలువచేసి నట్లయితే ఈధరలు పడిపోడానికి సావకాశంవుంది. మిగిలిన వస్తువులధరలు పడిపోయినప్పటికీ ప్రధానఆహార పదార్థమైన బియ్యంధర యింత హెచ్చుగా పెరుగుతున్నందువల్ల ప్రజలుచాలా కట కట పడవలసివస్తున్నది. అందుచేతను సాధ్యమైనంతత్వరలో మరి ఆ stocks ను release చేసి ఈ 3, 4 మాసాలలో సక్రమమైనటువంటి ధరలకు ప్రజలకు అందుబాటుచేయడం న్యాయమైనటువంటి విషయము, అయితే మంత్రిగారు చెప్పిన దానిలో ఈమధ్య కలెక్టరులయొక్క రిపోర్టులకోసమని చూస్తున్నామని చెప్పారు, సంతోషమే. అయితే వారియొక్క రిపోర్టులుకూడా మనకు proper గా అందడం లేదని అనుకోవలసివస్తున్నది, ఒకచోట అలజడివుందని, మరోకచోట లేకుండా వున్నదని వున్నది. ఏమైనా

వెంట వెంటనే ఈ releases యిచ్చి ఈ highest prices ను control చేసి ప్రజలకు సక్రమంగా ఆహార పదార్థాలను అందించే బాధ్యతను ఒక policy matter గా తీసుకొని ప్రభుత్వంవారు దానికి న్యాయం కలుగచేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను "జై హింద్"

శ్రీమతి జె. ఈశ్వరీబాయి: —అధ్యక్షా, క్రితం బడ్జెటు సమావేశపు చర్చల్లో ఈవిషయాలన్నీ వచ్చినప్పుడు రాజుగారికి మేము చెప్పాము. "మీరు decontrol చేసినట్లయితే పెద్దబాధలో పడిపోతాంమనం" అని, అంటే లేదు లేదు, మేము bumper stocks ను పెడతామని వారన్నారు

శ్రీ వి బి. రాజు —Bumper కాదు buffer stock అనండి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి —అయితే ఈ buffer stocks ను ఎంతమటుకు పెడుతున్నారు? అవి వున్నది ఎంతమటుకు? ఎంతమటుకు మీరు ప్రజలకు సహాయం చేస్తున్నారు? అనేదొక సమస్య. ఈనాడు rationing ఎలా గున్నదంటే మొన్ననే వారు చెప్తున్నారు మాకేమి బియ్యం కొరవ లేకుండా ration షాపులలో దొరుకతాయని, యివ్వమని కూడా చెప్పినాను అని చెప్పినారు. మొన్ననే రెండురోజుల క్రితమే వారు చెప్తారుమరి– ఈవేళ ration shops లలోకి పోయినట్లయితే బియ్యంలేవు. చక్కరలేదు, గోదుమలు లేవు, ఏమీలేకుండా వున్నాయి.

శ్రీ వి బి. రాజు: —ఎక్కడలేవు?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి· —Ration షాపులలో.

శ్రీ వి. బి. రాజు: —బియ్యం, గోదుమలు ఎక్కడా...

శ్రీమతి ఈశ్వరీబాయి: —బియ్యంలేవు, గోదుమలులేవు, చక్కరలేదు. యిప్పుడే కనుక్కోండి, టెలిఫోనుచేసి కనుక్కోవచ్చు

శ్రీ వి. బి. రాజు: —దుకాణం నంబరు ఇవ్వండి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి· —మీరుకనుక్కోండి, ఏరేషను షాపులోనైనా నంబరు అవసరంలేదు ఏరేషనుషాపైనాసరే. ఇంకొకటి, వారేమంటున్నారంటె మాదగ్గరనే బియ్యంతీసుకున్నట్లయితే మేమిస్తామని అంటున్నారు బజారులో బియ్యంధరలు యిపుడు ఎలావుందంటే—ఇపుడు K S. నారాయణ అన్నట్లు గానే అపుడు మీరు rationing పెట్టినప్పుడు అప్పుడేమోమేము black లో కొనేవాళం 1 రూపాయి 20 పైసలకు ఒక కిలో ప్రకారంగా, ఆదే ప్రకారంగా ఈనాడు open market లో 1 రూపాయి 20 పైసలకు ఒక K G చేసి కొంటున్నాము. మరి యిదంతా ప్రభుత్వదృష్టికి మేనే తీసుకురావాలి, ప్రజలే తీసుకురావాలి అంటే ఇంక ప్రభుత్వం చేసేదేమిటి అంటున్నాము. ఆ concerned Minister కి శక్తి వుండాలి. ధరలు పెరుగుతున్నాయి, నేను వాళ్ళతోని ఏమి ఒకమాట అనిపించుకోకూడ దనేది అది పెట్టుకుంటే ఎంత బాగుంటుంది? మేముకూడా మిమ్ములనొక

మాట అనం. ఇంకొకటి మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గ్రానరీ అంటారు, ఆ తరువాత అన్నపూర్ణ అంటారు ఇటువంటి దానికి మనం ఎటువంటి చెడ్డపేరు తీసుకు వస్తున్నాం. మనది ఎక్కువగా రైతాంగం వున్నటువంటి రాష్ట్రం. అటువంటి దీనిలో మనకు బియ్యానికి కరువా. బయట జనంతోపాటు మనమూ బియ్యం కావాలని కోరుతున్నాము. బయటి ప్రజలకు, మనదగ్గర తీసుకుపోయి అక్కడ వారికి చౌకగా యిస్తున్నారంటే, మనం ఇంత ప్రియంగా యివ్వాలంటే ఇదిచాలా అన్యాయమైన సంగతి, దీనికి ముఖ్యంగా రాజుగారు తగిన చర్య తీసుకోవాలి ఇంకొకటి, యిక్కడినుంచి, మన గంజ్‌నుంచి కిషన్‌గంజ్ కాని, ఆ గంజ్ కాని, ఈ గంజ్ కాని, ఏ గంజిలోనుంచైనా సరే లారీలు లారీల బియ్యం ఎవరికీ తెలీకుండా దొంగతనంగా వెళ్ళిపోతున్నాయి యితర రాష్ట్రాలకు నైజామాబాద్ దగ్గరనుంచి ఆ బోర్డరునుంచి లారీలు లారీలు బియ్యం వెళ్ళిపోతున్నాయి. మరి మీరేమి చేస్తున్నారు? ఎందుకు ఈ black market పోవడంలేదని నేనడుగతున్నాను. ఇంతవరకు ఏమైనా మీరెవరినైనా పట్టుకున్నట్లు ఏమైనా వుందా మీదగ్గర? ఎంతమందిని పట్టారు? ఎంత మందికి fine వేశారు? ఎంత మంది fine ఇచ్చారు? ఎంతమంది లైసెన్సులు cancel చేయించారు? ఎన్ని lorries మీ under లోకి వచ్చినాయి. ఎంత మంది లైసెన్సులు గుంజుకున్నారు. చెప్పండి ఒక్కటైనాకూడా వుందేమో? ఎందుకు ఈ విధంగా కరప్షన్ పెరుగుతోందో నాకర్థం కావడంలేదు. దిన దినం కరప్షన్ పెరుగుతున్నది. దినదినం మేము, మా పిల్లలు చచ్చిపోతున్నాము, ఇతరులు. బైటివాళ్ళంతా అన్నాలు తింటున్నారు. మేం ఈ దేశంలో పుట్టినా మా దేశంలో మాకు తిండి గింజలు లేవు అంమకనే ఈ సందర్భంలో ప్రభుత్వానికి నేనొక సలహా యిస్తున్నాను. ఇప్పుడు గవర్నమెంటు waste lands, బంజరు భూములు ఏవైతే వున్నాయో వాటినన్నిటినీ, నిజంగా కష్టపడి, రక్తాన్ని నీరుచేసి దానిని దున్నేటటువంటి వాళ్లెవరైతే వున్నారో వాళ్లకిచ్చినట్లైతే మాకు యింత కష్టముండదు. మంచిది కూడా. వారికి సరియైన విత్తనాలు, ఎరువులు కాని, తగినటువంటి మంచి ఎడ్లను కాని మీరుయిచ్చి వాండ్లతోని ఆ భూమిని దున్నించి పంటలు పండించేటట్లుచేసినట్లయితే మీకు ఎంతనో లాభం వుంటుంది. ఎట్లాంటిగొడవ మనకుండదు. లేకపోతే మనకు దిగులు చేటండి ఎందుచేతనంటే ఆంధ్రప్రదేశ్ rice గ్రానరీ అని అంటారు, కాని ఏం లాభం. మాకు బియ్యంలేకుండా చస్తున్నామంటే, This is shame to Andhra Pradesh I may tell the Government

శ్రీ కె. బుచ్చిరాయుడు :—అధ్యక్షా ! ఇప్పుడు ఈ rice యొక్క ధరలు పెరుగుతున్న వాతావరణం ఈనాడు మన రాష్ట్రంలో వుంది. నిజానికి ఈనాడు ధరలు అన్నివస్తువులధరలు పెరుగుతున్నాయి. కాని వాస్తవానికి చూసినట్లయితే అటు రైతులుకూడా ఆ ఎక్కువ ధరలవల్ల లాభం పొందడంలేదు. కొనుక్కుతినే consumer కూడా ఎక్కువ ధరపెట్టి ఎక్కువసొమ్ము ఖర్చుపెట్టి కొనుక్కోవలసిన పరిస్థితి ఏర్పడింది. దీనికి కారణమేమిటంటే అటు పండించిన రైతుకుకూడా మధ్యవర్తుల జోక్యం ఎక్కువగా వుంటున్నది. అసలు పండించిన

రైతూ లాభంపొందలేకుండా యిటు consumer కూడా కష్టపడుతూ ఏమీ లాభాలకుమాత్రం పొందలేకుండా మధ్యనున్నటువంటి middle man రైతుల దగ్గర్నుంచి ధాన్యాన్ని తక్కువధరతో పోగుచేసి, మిగతా యితర రాష్ట్రాలకు smuggling చేసి ఎక్కువలాభాలను పొందే వాస్తవంమాత్రం మనకందరకూ తెలుసు. రైతులదగ్గరనుంచి ఈ ధాన్యాన్ని direct గా procure చేసి మనం proper distribution చేసి దొంగవ్యాపారం లేకుండాచేసినట్లయితే అసలు రైతులకు అక్కడ proper prices కు యివ్వడానికి వీలవుతుంది. యిటు consumers ను కూడా satisfy చేయడానికి వీలవుతుంది. కాని రోజురోజుకు వ్యవసాయమునకు అవసరమైనవాటి ఛార్జీలు పెరుగుతున్నాయి ఈనాడు current charges మొదలైనవన్నీ పెరుగుతున్నాయి. ఈ charges పెరుగుతున్న రోజులలోనైనా proper గా పండించే రైతుకుమాత్రం తనకు సరియైన ధరలు రావడంలేదని ఈనాడు ఒకభావం, బాధ రైతాంగంలో వుంది. సరియైన proper distribution లేదని consumer కు కూడా చాలా కష్టంగా వుంది. అంతేకాకుండా ఈ కారణంవల్ల సరైనధర రావడంలేదనే భావం రైతాంగంలో వుంది. ఇదేవిధంగా ఈనాడు చాలామంది consumers కు ఈనాడు మనకు వచ్చే జీతాలు చాలా తక్కువకావడంవల్లకాని, యింకోరకంగా కాని బియ్యం చాలా ఎక్కువధరపెట్టి కొనుక్కోవాలనే బాధ ఈనాడు consumer లో వుంది అనికూడా నేను మనవిచేస్తున్నాను. కాబట్టి ఇద్దర్నీ satisfy చేయాలంటే Government ఈనాడు Initiative తీసుకొని రైతులవద్దనుంచి direct గా ధాన్యాన్ని procure చేసి proper గా distribute చేసినపుడు ఈ బాధ పోతుందని నేను మనవిచేస్తున్నాను. అసలు రైతాంగంలో చాలామంది మెజారిటీ భాగం దాదాపు నూటికి 80 మంది రైతులలో ప్రతిరైతుకూడా పండించిన పంటను నిలువచేసుకోగల శక్తిలేనివాడు. అందుచేత పండిన పంటను మధ్యనున్న middle man కు పండించినవెంటనె అమ్మివేయడం జరుగుతుంది. అందుచేత వారికి immidiate గా నిలువచేసుకొనే శక్తిని, సౌకర్యాన్ని కల్పించాలని మనవి చేస్తున్నాను అదెంతైనా అవసరం. లేకపోతే వాళ్లు పంటలను immediate గా అక్కడవుండే market prices కే millers కు కానివ్వండి. ఇంకెవ్వరికైనా కానివ్వండి, middle man కి విధిలేక అమ్మేస్తారు. దానిని వారు పోగుచేసుకొని నిలువచేసుకొని ఎక్కువరేట్లు వచ్చినప్పుడు మిగతా states కు గాని, మన రాష్ట్రంలోగాని అమ్మడానికి చూస్తారు. కాని actual గా consumer యిస్తున్న రేటు రైతాంగానికి రావడంలేదని మళ్లీ మనవిచేస్తున్నాను. ప్రభుత్వం యీ దొంగవ్యాపారాన్ని అరికట్టి middle man ను తీసేసి వాళ్లకు proper distribution చేసినట్లయితే రైతు సంతోషపడుతాడు, ప్రజలుకూడా సుఖపడతారని భావిస్తూ యీ విషయాలలోమాత్రం గవర్నమెంటు సరియైన steps తీసుకోవలెనని మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నారు.

శ్రీ జి. వెంకటరెడ్డి —అధ్యక్షా! నేనొకటి మనవిచేయదలచుకొన్నాను. మనదేశంలో అన్నివస్తువుల ధరలు పెరుగుతున్నాయి. నా submission ఏమిటంటే యీ అధిక ధరలుకాని, ధరలు పెరగడంకాని యీ growing ec nomy

it is a good sign అనవచ్చు ఆ విధమైన ఒక saying కూడా వున్నది. ఒక పెద్ద economist చెప్పినాడు "It is better to develop the country in inflation rather than in stagnation Inflasionary tendencies వుండే దేశంలో అన్నివర్గాలవారికికూడా consuming capacity పెరిగి పండించే రైతాంగానికి ఎక్కువధర కట్టేటప్పుడు అది నిజంగా it is a good sign for the growing economy అన్నమాట ఆ పద్ధతిలో నేననేదేమిటంటే ఈ ధరలు పెరగడమనేదే ప్రశ్న కాదు. ఇప్పుడు మనం ముఖ్యంగా ఆలోచించవలసింది ఒక ప్రక్క salaries కావాలి. అవి పెంచాలంటున్నారు, labour class కు salaries ఎక్కువ కావాలి. జీతాలు పెరుగుతూ వున్నాయి. ఒక ప్రక్క వ్యవసాయదారులకు సంబంధించి నంతవరకు ఖర్చులు పెరుగుతున్నాయి రైతుకు ఈ ఖర్చులు పెరిగినకొలదీ 4 రూపాయలో, 8 రూపాయలో ధాన్యం ధర పెరిగినప్పుడు, ఈ దేశంలో అనేక వర్గాలలో అలజడిలేస్తూనే వున్నది. ఈ అలజడి లేచినప్పుడు ఈ రైతాంగం యొక్క పరిస్థితి ఏమిటో ఆలోచించుకోండి. ఈ కార్మికవర్గము అనండి, తక్కిన వర్గాల సంక్షేమం చూసుకుంటున్నాము కాని - అంటే కార్మికవర్గాన్ని నేను వ్యతిరేకిస్తున్నాననేది కాదు - రైతాంగంయొక్క సంక్షేమం చూసుకోవడంలేదు అనేది మాత్రం జరుగుతోంది. ధరలు పెరుగుతున్నాయి, ధరలు పెరుగుతున్నా యనే నినాదం తప్పితే యింకేమీ కనబడడం లేదు. నాకేమీ అర్థంకావడం లేదు. అందువల్ల ధరలు పెరగడమనేది అన్ని వస్తువుల ధరలు, అన్ని commodities యొక్క ధరలు పెరుగుతూ అన్ని వర్గాల consuming capacity పెరుగు తున్నప్పుడే మన దేశం యొక్క ఆర్థికస్థితి చక్కని స్థితిలో వుండనే వుందని, stability వుంటుందనే అభిప్రాయం నాది అనుకోండి Previous గా ఎన్నో అభిప్రాయాలు ఈ విషయంలో వుండనే వున్నాయి కాని ఈ అభిప్రాయంలో వున్నవాడిని నేను. అయితే ఇంకొకటి ఈ Social pattern of Socity అంటున్నారు. దీంట్లో ఒక monopoly create చేయడం మంచిది కాదనే అభిప్రాయము ఉన్నది. నేను కొంచెము criticism గా పోవాలి అనుకొన్నాను, ఆంధ్రప్రదేశ్ food policy లో ఈ price మీద monopoly జరిగిందేమో అను కొంటాను అందులో చక్కెర విధానము చూస్తే, dual policy ఉన్నది. They have earned crores of Rupees ఈ monopoly పద్ధతిలో కొంత మంది industries వాళ్లు కోట్లకొలది రూపాయలు సంపాదించారు. ఈ విషయము పార్లమెంటులో కూడా వచ్చినది. దీని విషయంలో సరియైన enquiry institute చేసి ఈ విధంగా వారు లాభాలు సంపాదించడానికి కారణం ఏమిటి అని ఈ పరిస్థితులు ఆలోచించవలసిన బాధ్యత State Government మీద కూడా ఉన్నదని మనవిచేస్తున్నాను. ఇంకొక విషయము, ధాన్యముయొక్క ధరలు పెరిగిపోతున్నాయి. మిర్చిగాని, మరొకటిగాని, పండించే రైతుకు డబ్బు ఎక్కడనుంచి వస్తుంది. మరి డబ్బు కావాలి కదా! మరి దేశంలో ఈనాడు 70 percent రైతాంగము ఉన్నప్పుడు వాళ్లకు డబ్బు కావాలి కదా

వేరుశనగగాని, మిర్చిగాని, దనియాలుగాని, all essential requirements for the human being, వీటి ధరలు తగ్గిపోతున్నాయి. మరి వాళ్లకు ధరలు రాకపోతే వాళ్లు invest చేసి పండించాలంటే చాలా కష్టము అవుతుంది. అయితే మన Government policy ఏమిటంటే, maximum price is not fixed, but the minimum price is fixed for procurement purposes ఎక్కడైతే dificit ప్రాంతాలు ఉన్నాయో, అక్కడ Government buffer stocks release చేయాలి. ఈ విషయంలో బాగా control చేయాలని ప్రభుత్వంవారికి ఆలోచనలో ఉన్నది ఈ విషయంలో vigilant గా ఉండి, ఎక్కడైతే prices పెరుగుతున్నాయని అనుకొంటున్నారో అక్కడ buffer stocks release చేసి వెంటనే ప్రభుత్వము తగిన చర్యలు తీసుకోవలెనని మనవి చేస్తున్నాను. తరువాత sugar విషయంలో enquiry institute చేసి ఈ prices control చేయవలెనని మనవి చేస్తున్నాను Villages కు పోతే అక్కడ ఒక కిలో కూడా దొరకడం లేదు. అర్ధ కిలో దొరకడం లేదు, పావు కిలో దొ ర క డ ం లేదు. Cities లో, towns లో 3 Kilos కు card ఇస్తున్నారు మరి villages కు పోతే పావు కిలో కూడా లేదు. ఈవిషయంలో రెవిన్యూ మంత్రిగారు ఆలోచించి villages కు కొంత sugar supply చేసే పద్ధతిలో developing economy civilisation ఎక్కువ పెరిగి పోతున్నది. culture ఎక్కువ పెరిగిపోతున్నది Villages are also in competition with the cities Villages కు కూడా ఎక్కువ consume చేసే శక్తి ఉన్నది. కనుక villages కు కూడా ఎక్కువ sugar quota ఇప్పించవలసిందని. ఈ అధిక ధరలు control చేయడానికిగాను తగిన శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(శ్రీ) కె గోవిందరావు :— అధ్యక్షా, క్రిందటి సారి ఏప్రిల్ 1 వ తేదీ నుండి, విశాఖపట్నం లోను హైదరాబాద్ లోను కూడ rationing గురించి పునరాలోచన చేయవలసిందని మేము warning ఇస్తూనె ఉన్నాము. హైదరాబాదులో మేము అనుకొన్న ప్రకారమే, rationing తీసేసిన తరువాత ధరలు పెరిగాయి. గాని తగ్గలేదు అయితే అప్పుడు ప్రభుత్వము చెప్పుతున్నది ఏమిటంటె ధరలు తగ్గుతాయి ఏమీ బాధ లేదు. పంట బాగా పడిది మీ రేమీ గొడవ చేయకండి ధరలు బాగా పడిపోతాయని చెప్పారు. మేము మాట్లాడ కుండా ఊరుకున్నాము. కాని ఆచరణలో ప్రతి shop లో 120,125,130 అమ్ముతున్నారు. 1 వ తారీఖున Ration shops లోకి కొత్త stocks పంపించిపేస్తామని చెప్పారు. ఆ పంపించడం జరిగిన తరువాత కూడ నిన్న ప్రొద్దున కి లో 1–30 fine rice ఇవ్వడం జరిగింది. అయితే విశాఖపట్నంలో కూడా అల్లే చేస్తామంటె, ఆ experiment వద్దండి అని మేమందరము కొంత గొడవ చేయడంతో మొత్తం మీద తాత్కాలికంగా దానిని ఆపారు. కాని ప్రభుత్వం వారు ఎంత సేపటికి ఏలాగు తీసివేస్తాము దీని, ఎప్పుడు తీసివేస్తాము అనే దృష్టిలోనె ఉన్నారు గాని. ఈ ధరల విషయంలో ఏమి జరుగుతుంది. ఎటువంటి ప్రమాదాలకు దారి తీయబోతుంది అని ఆలోచన చేయడం లేదు. మొదటినుంచి మేము చెప్పుతున్నాము. ఇక్కడ ఉన్నటువంటి mill owners యొక్క పలుకుబడి, బలం మన ప్రభుత్వంపైన పట్టు చాలా ఎక్కువగా

ఉన్నదని ఎప్పటి నుంచో చెప్పుతున్నాము. ఉదాహరణకు ఈ వేళ పత్రికలలో వచ్చింది. దాళవ పంట విషయంలో బస్తా 30 to 35 percent నూకలు ఉంక వచ్చునని చెప్పి ప్రభుత్వము allow చేసినట్లు పత్రికలలో report అయింది. నాకు తెలిసినంతవరకు 10 percent కు తక్కువగా ఉంటుంది గాని నూకలు 35 percent వరకు ఉంటుందంటె ఊహించడం చాలా కష్టము. Mill owners ఈ విధంగా వారికి ఏమి కావాలంటె అట్లాంటిది జరుపుకోగలిగినటువంటి పరిస్థితిలో ఇంకొక విధంగా ఎలా ఉంటుంది తరువాత ఇప్పుడు మనము ఇతర దేశాలనుంచి తెప్పించుకొంటూ అది normlise అయిపోయిందని అనుకొంటె, అది సరి అయినది అవుతుందా అని నేను అడుగుతున్నామ. మనకు wide experience ఉన్నది. సిమెంటు విషయంలో control ధర 9 రూపాయల చిల్లర ఉంటే. ఈ వేళ అది 14 రూపాయలు పూర్వము sugar 1-50 వరకు ఉంటె. ఈ రోజున 3-50 4-0-0 ఇంకా కొన్ని చోట్ల 5-0-0 రూపాయలవరకు వెళ్లిపోయింది. ఈ వేళ పత్రికలలో చూస్తే, నవంబరు 1 వ తేదీనుంచి మొత్తము sugar decontrol చేయబోతున్నామని ఒక ప్రకటన వచ్చింది. అయితే, ప్రజలందరికి ఇదే proportion లో ఆదాయము పెరిగి అందరికి purchasing power పెరిగితే వారు చెప్పింది right కాని purchasing power పెరగ కుండా, ధరలు పెరిగిపోతే, సామాన్య ప్రజానీకం ఎవరుకూడా దానిని అంగీకరించలేరు. దానిని చాలా ఆందోళన పరిస్థితికి దారి తీసిన వాళ్లము అవుతాము. ఈ వేళ ఒక్క పిఠాపురంలో rationing ఉన్నప్పటికీ కూడా, ప్రక్కన surplus district అయినటువంటి తూర్పు గోదావరి ఉన్నప్పటికీ, మా rural areas లో ధరలు 1-25, 1-30 వరకు ఉన్నాయి అంతకంటె తగ్గడం లేదు. పంట వచ్చిన రోజులలో కూడా తగ్గడం లేదు ఈ పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి ఏ కొద్ది రోజులలో, 15 రోజులపాటో తగ్గించి తరువాత పెంచితే, ఇటువంటి వాతావరణంలో మనం జాగ్రత్తగా ఉండకపోతే, చాలా ప్రమాదము కలుగుతుంది. మాకు zonal system ఉన్నది. దానిని zonal system అని అనడానికి వీలులేదు. District blocks లాంటివి, తూర్పు గోదావరి నుంచి ఒక check post వగైరా లాంటివి పెట్టి కొంత restrict చేశారు surplus district అని మా Civil Supplies Commissioner వచ్చి అసెంబ్లీ మెంబర్సునందరిని పిలిచి ఒక conference పెట్టారు మేము చెప్పాము గోదావరి నుంచి పూర్తిగా వదలివేయమని చెప్పితే, 3,4 నెలలు అట్లా వదలివేశారు. ఆ సందర్భంలో పెద్ద పెద్ద వారియొక్క ధాన్యాలు మా జిల్లాలలో బాగా వచ్చినాయి. వచ్చిన తరువాత జరిగిందేమిటంటే, ఈ మూడు నెలల experiment లో కనిపించింది ఏమిటంటె, ధరలు పెరిగిపోయినాయి. ఏమి కూడా తగ్గడం లేదు అని ఆ experiment లో తెలిసింది కాబట్టి వాస్తవాలు అనుభవాలు దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు చేయాలి కాని మరొక విధంగా చేయకూడదని నేను మనవిచేస్తున్నాను. ఇప్పటికైనా చేతిలో 2 లక్షల టన్నులు buffer stocks ఉన్నాయని చెప్పుతున్నారు. ఒక వైపు bumper crop ఒక వైపు buffer stocks మనకు కావలసినంత బ్రహ్మాండంగా ఉన్నది అని ధరలు పెరిగిపోకుండా చేసే

బాధ్యత కూడా ప్రభుత్వం వారు తీసుకొంటె మాకు అభ్యంతరం లేదు. దయచేసి ఆ stocks pump చేసి ఎక్కువగా rationing shops లోను, చెక్ డిపోలోను పెట్టి rationing లేని చోట చెక్ డిపోలు పెట్టి ధరలు పెరిగిపోకుండా ప్రయత్నం చేయవలసిందిగా కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ వి. బి. రాజు :— Suggestions ఎన్ని చెప్పినా కూడా అవన్నీ పాటింప బడతాయి.

శ్రీ కె. గోవిందరావు :— కొంచెము serious గా తీసుకోండి.

శ్రీ ఎ సూర్యనారాయణరావు (నందిగామ) —అధ్యక్షా గౌ. రెవిన్యూ శాఖామాత్యులు ప్రజల నిత్యావసర వస్తువులకు చాలకష్ట పరిస్థితులలో ఉండగా వారి మేధస్సు బుద్ధికుశలత ఉపయోగించి నిండు ప్రేమతో మంచి పద్ధతులతో యింతవరకు జరిపించారు. సంతోషం. ఇంతకుముందు ఉండిన కష్టం ఒక్క మూటకూడ పేదవారు పట్టుకుపోవడానికి వీలులేక ఎంతో కష్టముగా ఉండేది. వీరు ఆ కష్టము తొలగించి రైతులకు మేలుచేసి తోడ్పడ్డారు ఇప్పుడు కొద్ది కొద్దిగా ధరలుకూడ పెరుగుతున్నవి మంత్రిగారు సమాచారం సేకరించి యుండవచ్చును, నా సలహా—మంత్రిగారు మిల్లర్సును పిలిపించి కార్యక్రమం ఎట్లా సాగుతోందో చూడాలి తూర్పుగోదావరి పశ్చిమగోదావరి మధ్య తుని అడ్డుపెట్టారు విశాఖపట్టణంలో, శ్రీకాకుళంలో రేటు సమన్వయంగా చేసి అంతాకలిసి ఒక జోన్‌గా చేస్తే బాగుంటుందేమో చూడండి ధరలు ఎక్కడ పెరుగుతున్నవో పరిస్థితులుచూచి మీవద్ద ఉన్న స్టాక్సు కొద్ది కొద్దిగా సప్లయిచేస్తూ ఆ ధరలు అణచిపెట్టేవిధంగా చేయండి. మనవద్ద స్టాక్ నిలవ ఉండాలి, అవి ధరలు పెరిగేచోటకు విడుదలచేయండి. ఇక పంచదార విషయంలో చాల ఘోరంగా ఉన్నది. 40 % free market లో అమ్ముకొంటున్నారంటే అది ఎవరికి అందుబాటులో ఉన్నది ? ప్రజలకు సౌకర్యంగా లేదు, మంత్రిగారు, ఆఫీసర్సు ఆలోచించి ప్రజలకు సక్రమమైన పద్ధతిలో అందేవిధంగా చేయమని కోరుతున్నాను.

శ్రీ పి. సన్యాసిరావు :—అధ్యక్షా, మా విశాఖపట్టణం విషయంలో యీ సంవత్సరం కూడ వర్షాలు లేకుండా పోయాయి. గంటి పంట పూర్తిగా పోయింది. వరి నాటుటకుకూడ యింతవరకు వర్షాలులేని విశాఖపట్టణం జిల్లా చాల క్లిష్టపరిస్థితులు ఎదుర్కోవలసి యుంటుందని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. కనీసం మంచినీరుకూడ లేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రస్తుతం ఉన్న ధరలో 136; 140 పైసలు పైన అమ్ముతోంది. F. C. I వారిది 105 నుండి 110 వరకు అమ్ముతోంది, సన్నబియ్యం యిస్తున్నారు—110 పైసలు—పరిశ్రమలలో పనిచేసే కార్మికులు, సామాన్య ప్రజానీకం, మధ్యతరగతి ప్రజలు యీ అధిక ధరలుపెట్టి ఎంతవరకు కొనుక్కోగలరు ? F. C. I. ధరలుచూస్తే 15 %, 20 % అదనంగా వేసుకోవడం—ఇంటి అద్దె, జీతాలు, రెండుకాళ్ళవారు తిన్నవి—20 % వరకు వేయడం, ఒక సంవత్సరం గోడౌన్సులో స్టాక్ ఉంచుతూ దానికి 15 % వేయడం జరుగుతోంది. బ్లాక్ మార్కెట్‌లో షావుకార్లకే కాకుండ

F C. I. కి కూడా భాగం అనేది మాకు ఉన్న అనుభవంతో చెప్పవలసివస్తోంది. ఈరోజు ఉన్న పరిస్థితి నవంబరు వరకు భయంలేదని చెబుతున్నారుగాని అక్కడ రెండు సంవత్సరాలనుంచి వర్షాలులేక పంటలు లేవు. ప్రభుత్వం తిండిధాన్యాలు చౌకధరలకు అందజేయాలి. బఫర్ స్టాక్స్ నిలవవుంచి తరుగు ఉన్నచోట్ల అందజేయాలి మా జిల్లాలో 6 వేల టన్ను ఉన్నవి. స్టాక్స్ లేవని తెలుసుకొని అక్కడ స్థానిక వర్తకులు తమ యిష్టంవచ్చినట్లు ధరలు పెంచుతున్నారు. తరుగు ప్రాంతాలకు బియ్యం ఎక్కువ పంపి, నిల్వలు ఉంచే ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా కోరుతున్నాను.

శ్రీ వి. బి రాజు :—అధ్యక్షా, ఈ చర్చలో గౌ. సభ్యులు 12 మంది పాల్గొన్నారు. పెరుగుతున్న ధరలగురించి చాల కఠినంగా విమర్శించారు తగ్గించుటకు ప్రభుత్వం ప్రయత్నించాలన్నారు.

శ్రీమతి జె ఈశ్వరీబాయి :—స్టాక్సు పట్టాలి

శ్రీ వి. బి రాజు :—ఈ సమస్య పరిష్కారం కావాలంటే ఓపికతో పరిష్కరించాలి ఇక్కడనుంచి ఆర్డరు యివ్వగానే జరిగేదికాదు 4 కోట్ల జనాభాకు సంబంధించిన విషయం గౌ. సభ్యులు యీ విధానంలో మార్పు తేవాలని కోరారు. ఇది అర్థం చేసుకొనుటకు ప్రయత్నించాము కాని విధానంలో మార్పు అవసరంలేదని తోచింది. నవంబరు 1 నుంచి 8 నెలల కాలంలో అనుసరించిన విధానంలో ఒక దృక్పథం పెట్టుకొన్నారు. Towards liberalisation of restrictions దృక్పథం పెట్టుకొన్నాము. పండించే రైతుకుగాని లేక ధాన్యాన్ని బియ్యంగామార్చే పారిశ్రామికుడుగాని. లేక అమ్మేవర్తకుడుగాని, లేక కొనే వినియోగదారుడుగాని—వారిమీద నిబంధనలు పెట్టి బాధపెట్టకుండా బాధ్యతతో వ్యవహరించే పద్ధతిన వారు ప్రయత్నించడానికి దోహదం యిద్దామని restrictions తీసేశాము. చిన్న చిన్న బ్లాక్స్—6 బ్లాక్సు ఉన్నదానికి మూడు చేశారు. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా—ఆ మూడూ ఒక బ్లాక్. ఎక్కువ బ్లాక్సు 6 బ్లాక్సు—శ్రీకాకుళం, విశాఖపట్టణం—ఒక బ్లాక్, నెల్లూరు, గుంటూరు—ఒక బ్లాక్, రాయలసీమ 4 జిల్లాలు—ఒక బ్లాక్, తెలంగాణా 1 బ్లాక్, నిజామాబాద్ 1 బ్లాక్ అప్పుడు rationalize చేశాము. అయితే యిప్పుడు విమర్శ ఎక్కడనుంచి వస్తున్నది. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి కృష్ణా జిల్లాలో ఎక్కడైతే అధిక పంట ఉన్నదో ఎక్కడైతే ఎగుమతిచేసే శక్తి ఉన్నదో. ఎక్కడైతే విస్తారమైన పంట పండిందో ఈ సంవత్సరం అక్కడ ధర పెరిగింది అనే విమర్శన వస్తున్నది. అంతా ఒకే బ్లాక్ చేయమని భాస్కరరావుగారు అన్నారు. ఇది railway compartment psychology. ముందు నేను ఎక్కేటప్పుడు స్థలంలేదు అంటే నేను బ్రతిమాలుకొని డబ్బాలోకి ఎక్కుతాను. ఇంకో station రాగానే స్థలంలేదని ముందు నేనే చెబుతాను. అట్లాగే యిప్పుడు కరువు ఎక్కడ ఉన్నదో అక్కడ మొత్తం state నుంచి రావలసింది అంటారు. మా దగ్గరనుంచి పోవద్దు అంటారు. కాని ఈ సంఘర్షణలో ప్రభుత్వం చిక్కుపడకుండా లేని జిల్లాలకు బాధ్యత తీసుకొని ప్రభుత్వం పంపకం

చేయడంకోసమని. ఉన్న జిల్లాలలో free market లోనే సరిపెట్టుకోగలుగుతారనే విధానం ఒకటి అనుసరించాము. అందుకనే గత 8 నెలలలో నెలకు 17 వేల టన్నుల చొప్పున ఎక్కడైతే తరుగు ఉన్నదో అక్కడ యిస్తూ వచ్చినాము. ఇవ్వడంలేదని కాదు. నేను సంఖ్యలు మనవిచేస్తాను మనదగ్గర పండిన పంట అంచనా వేయబడింది అది 45 లక్షలో 46 లక్షలో, 48 లక్షలో ఆ అంచనాలు వదలిపెట్టండి ఏదైన నిరుటి పంటకంటె ఎక్కువపంట పండింది. మొన్న ఒకటవ తారీఖువరకు 5,57,000 టన్నులు సేకరించినాము అది ఎంత percent అయినా 10 వ వంతుకన్న కాస్త ఎక్కువ. దానిలో బైటకు పంపించినది— It is less round about 2,416 tonnes we have sent out.

శ్రీ సి. వి. కె రావు —బైట ధర ఎంతో తెలుసునా ? కేరళకు పంపిస్తున్నాము. కేరళలో కిలో 55 పైసలు

Srı V. B Raju :—I thınk they have gone to Trıvandrum.

Srı C V K Rao · That ıs the press report. I am telling about the press report Here, our price ıs Rs. 1 10 paıse.

Srı V B Raju : -I wıll clarıfy that poınt also. మనం యిక్కడ 8 నెలలలో procurement చేసినది deficıt areas లో ఖర్చుపెట్టుకున్నాము. 1,84,000 టన్నులు హైదరాబాద్ పట్టణంగాని, విశాఖపట్టణంగాని రాయలసీమ area లో గాని, అనంతపురం జిల్లాకు శ్రీకాకుళానికి, వీటన్నిటికి తరుగు ఉన్న ప్రాంతాలకు యిచ్చుకుంటూ, నెలకు 17 వేల టన్నులు యిచ్చుకుంటూ లక్షా 38 వేల టన్నులు Food Corporation ద్వారా సేకరించినదానిని మనం ఉపగించుకున్నాము. ఇవ్వలేదని కాదు. ఇవ్వకపోతే యీ జ్వారీబాయి ఎక్కడ నుంచి తింటున్నది ? దొడ్లో పండిస్తున్నదా ?

శ్రీ సి. వి. కె. రావు :—Serious గా చెపుతున్నారా ?

శ్రీ వి. బి. రాజు .—Serıous అంటే serious face పెట్టుకొని కోపంగా ఉండాలా ?

శ్రీ సి. వి. కె. రావు :—దొడ్లో పండిస్తున్నారా అనడం ఏమిటి ? ధర మీకు చెపితే త్రివేంద్రం వెళ్ళివచ్చారా ? అనడం

శ్రీ వి బి. రాజు :—నన్ను కోపంతో చెప్పమంటారా ?

Srı C V K. Rao :—He ıs not serıous Sir. He ıs vındictive to the people.

Srı V B. Raju :—I cannot speak with a serıous face.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు —ఈ సందర్భంలో procuremen ఎంతవరకు చేశారు ?

శ్రీ వి. బి. రాజు :—అవే విషయాలు చెపుతున్నాను లక్షా 76 వేల టన్నులు యివ్వాళ godowns లో ఉన్నవి. ఈ 8 నెలలలో procurement గాని, export గాని, stock గాని ఈ రకంగా figures ఉన్నాయి. నెలకు 17

వేల టన్నుల చొప్పున average మీద లక్ష 34 వేల టన్నులు యిప్పుడు తరుగు ప్రాంతాలకు యిచ్చినాము. అయితే ప్రభుత్వ విధానం ఏమిటి ? ఈ zonesలో free market వదలిపెట్టినాము Maximum price అనేది .. .

లేదు, తీసివేసినాము. Maximum price అనగానే ఆ maximum price ను ఎట్లా control చేయాలి వారు చెప్పినట్లుగా యిప్పుడు పోయేమూటనల్లా పట్టుకోవాలి. ఎంతకు అమ్ముతున్నాడో వాడి బిల్లు చూడాలి. దీనికోసం లేనిపోనటువంటి శ్రమ పడకం అనవసరం అని అక్కడికక్కడే adjust అయిపోవాలని ఆ Zone లోపలనే ఉంచినాము. ఇవ్వాళ కృష్ణా గోదావరి జిల్లాలలో ధర పెరిగింది. బాగా పండినచోటనే ఎందుకు పెరిగింది. దానిని మనం తెలుసుకోవాలి. ప్రతిపక్ష సభ్యులుగాని, ప్రభుత్వంగాని తెలుసుకోవాలి. పెరిగిన ధర కూడ గత 15, 20 రోజులలో పెరిగింది. అసెంబ్లి వస్తున్నదని ధరలు పెరుగుతూ ఉంటాయి. విమర్శలకు అవకాశం యివ్వడం కోసమనిఅట్లా కనబడుతున్నాయి నాకు. 15, 20 రోజులనుంచి ధర పెరిగింది. 15, 20 రోజులకు పూర్వం ప్రశాంతంగా ఉంది. Hyderabad లో ration తీసివేయగానే ధర పెరుగుతుంది అన్నారు హైదరాబాద్‌లో April, May రెండు నెలలలోకూడ ధరలు అదుపులో ఉన్నాయి ఈ 15 రోజులనుంచి ధర పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయి. వర్షం ఆలస్యం కావడంతో ధర ఎక్కువ పెరుగుతోందేమో- there might be hoarding లేకపోతే వేరే కారణం ఉంది, ఇంకొకటి కూడ మనం తెలుసుకోవాలి. Consumption pattern మారుతున్నది course ధాన్యాలు జొన్నలు రాగులు తినేవారు యిప్పుడు బియ్యం ఎక్కువ తింటున్నారు మంచిదే తప్పుకాదు. బియ్యంమీద pressure ఎక్కువ అయింది. Domestic consumption లోదే బియ్యంమీద pressure ఎక్కువ అయింది. అదేకాదు. నాకు తెలిసినంతవరకు costal area లో రెండవ పంట బియ్యం తినరు. మొట్టమొదటి పంటలోనే అక్కుళ్ళు కావాలి అంటారు. మొత్తం యివ్వాళ concentration అంతా, pressure అంతా అక్కుళ్ళ బియ్యంమీద పడ్డది. రెండవ పంటలో బియ్యం తినడానికి తయారుగా ఉన్నట్లయితే, రెండోపంట బాగా పండింది. రెండో పంట బియ్యం యింకా బైటికి పోలేదు. ఆ బియ్యం అట్లా availability ఉన్నది. ఏదైన ధర పెరిగింది అంటే నాయొక్క information లో అక్కుళ్ళ బియ్యంధర పెరిగింది. అది నిజంకాదని ఎవరైనా చెప్పినట్లయితే నేను యింకా పరిశీలిస్తాను.

ఒక గౌరవ సభ్యుడు :— కృష్ణకాటుకలుకూడ పెరిగినాయి.

శ్రీ వి. బి రాజు :—రెండవపంట బియ్యం తినడానికి తయారుగాలేరు. ఇక్కడ Hyderabad ధరలు పెరిగినాయని కె. ఎస్. నారాయణగారు, ఈశ్వరీబాయిగారు అంటే నేను ఎట్లా ఒప్పుకోవాలి. Course rice హైదరాబాద్‌లో యిస్తూనే ఉంటిమిగదా! Lower income group కు 200 రూపాయలు జీతం వారందరికి ration shopలో course rice యిస్తూనేఉన్నాము. Higher income group కు కూడ Courses 50% of the previous requirements యిస్తూనే ఉన్నాము. ఇంకా పైగా 1st July నుంచి fine rice యివ్వమన్నాము.

Ration shop లో course rice, fine rice యిస్తూన్నాము market లో వస్తున్నాయి. 28, 29 తారీఖులలో Orders యిచ్చాను. Ration shops ద్వారా పంచమని బజారులో free గా దొరుకుతూ ration shop లో యిస్తూ యింకా ధరతగ్గలేదు మార్గం ఏమిటి? What is the instrument we can employ? Hoarding అవుతూ ఉండవచ్చు. కె. ఎస్ నారాయణగారు చెప్పినట్లు ఈ వారంలో ఎక్కువ జహీరాబాద్ దాకా బియ్యంపోయి అక్కడనుంచి border దాటి పోతున్నదని తెలియడంవల్ల మరీ pressure apply చేయడం జరుగుతోంది. ప్రభుత్వ యంత్రం ముఖ్యంగా Vigilance Section తీవ్రంగా పనిచేస్తున్నది, సరిహద్దులలో అరికట్ట డానికి ప్రయత్నం చేస్తున్నది పరిహద్దులనుంచి పోతున్నమాట నిజమే. పట్టణంలో గాని జిల్లాలోగాని, విశాఖపట్టణంలో rationing ఉన్నప్రదేశంలోగాని విధానంలో ఏమి మార్పు తీసుకువద్దాము, Maximum price అని అంతా central లో పెట్టి మనం నడపకలుగుదుమా? నడపలేము. అది impossible దానివల్ల ప్రజలకు బాధ ఎక్కువ అవుతుంది. Corruption ఎక్కువ అవుతుంది. కనుక మళ్లీ మనం ఆ వైపు పోవద్దు. 2, 3, జిల్లాలు కలిపి Zones గా చేసి జాగ్రత్తపడుతూ వస్తున్నప్పుడే ధరలు అదుపులో లేనప్పుడు State మొత్తం చేసినప్పుడు మనం administer చేయలేము. Zone తీసివేస్తే గోదావరి కృష్ణాజిల్లాల బియ్యం అనంతపూర్ కు వస్తాయి. అనంతపూర్ రాయలసీమ, తెలంగాణాలోకన్న ఎక్కువ పండుతున్న కృష్ణ గోదావరిజిల్లాలలో గొడవ ఎక్కువ ఉన్నది. గోపాల కృష్ణయ్యగారు చెప్పారు. Positive lines లో పోతున్నప్పుడు coercive prices ఉండాలని చెప్పారు. నేను ఏమి కాదనలేదు. Positive lines మీద మేము పోతున్నాము. Buffer stocks release చేసి prices తగ్గించాలని పది మందిని పట్టుకోవడం అవసరం అయితే పట్టుకుంటాము. కాని భీభత్సం, భయం సమాజంలో create చేయడం కాదు. (interruption) Arithmetical గానే. ఒక plan మీదే పోదాము. ఇంతవరకు 17 వేల టన్నులు release చేస్తూవచ్చాము ఇప్పుడు మనముందర యింకా 4 నెలలు ఉన్నది. December first week or second week లోపల బసంగిగాని లేక మరేదైన early crop వస్తుంది. ఈ 4 నెలలకు లక్ష 76 వేల టన్నులు ఉన్నది. Last year second crop బియ్యం కూడ మనవాళ్ళకు తినడానికి యివ్వవలసి వచ్చినది బంగారు తీగెలు బియ్యం తీసుకువచ్చి యిక్కడ పంచడం జరిగింది. బైటకు పంపించకుండా మనదగ్గర ఉంచుకుందాము. బహుశః అవసరం పట్టుకపోవచ్చు. నెలకు 35 వేల టన్నుల నుంచి 40 వేల టన్నులవరకు release చేయడానికి మన దగ్గర శక్తి ఉన్నది. ఆ ధైర్యంమీదనే నేను మాట్లాడుతున్నాను. గౌరవ సభ్యులు policy మార్చు మంటారా? Zones తీసివేసి, State అంతా ఒకటే Zone చేయమని, రెండవది విశాఖపట్టణంలోకూడ rationing తీసివేయమని గోవిందరావుగారు సలహా చెప్పారు. కాని చుట్టుప్రక్కల కొరత ఉన్నప్పుడు అక్కడ rationing తీసి వేయడం తప్పు.

హైదరాబాదులో రేషనింగ్ తీసివేయడానికి కారణమేమంటే — బయటనుండి వరంగల్లునుండిగాని, మెదక్‌నుండిగాని అక్కడి సర్‌ప్లస్ పంట యిక్కడికి రావడానికి అవకాశం వుంది. దానివలన యిక్కడ ధర తగ్గుతుందనే ఉద్దేశంతో తీసివేశాము. అయితే, రేషన్ మాత్రం తగ్గించలేదు. ఏ నిమిషంలోనైనా సరే మళ్లీ రేషనింగ్ అమలు జరపాలంటే అది మన చేతుల్లోనే వున్నది ఆ రెక్విజిషన్ పవర్ గవర్నమెంట్ రిటెయిన్ చేసినది ఎవరైనా సరే స్టాక్సు డిక్లేర్ చేయలేదు బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్నారు అని తెలిస్తే గవర్నమెంటు తప్పకుండా దానిపై చర్యతీసుకోవచ్చు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— రిక్విజిషన్ పవర్ గవర్నమెంటు చేతిలో వున్నమాట నిజమే. అయితే, మిల్లు ఓనర్సుకు కార్పొరేషన్ తక్కువ ధర యిచ్చి ఆ డబ్బు కన్‌స్యూమర్ నుండి వసూలు చేసుకోమంటున్నారు.

శ్రీ వి. బి. రాజు .— సెకెండ్ క్రాప్ రైస్ కూడా, కార్పొరేషన్ తీసుకున్నదానిలో, 50 పర్సెంట్ ఫ్రీ మార్కెట్లో యివ్వమన్నాం, ఫస్ట్ క్రాప్ రైస్ ప్రొక్యూర్‌మెంట్ నాలుగు లక్షల పదివేల టన్నులతో ఆపివెయ్యమన్నాం. అందువలన, ఫస్ట్ క్రాప్ రైస్ మిల్లర్సు కార్పొరేషన్‌కు అంతకుమించి యివ్వడమనేది లేదు, సెకండ్ క్రాప్ విషయంలో కూడా బలవంతంగా తీసుకోవడం లేదు. సెకెండ్ క్రాప్ — ఎక్స్‌పోర్ట్ చేయడానికి యాంక్షస్‌గా వున్నారు. లక్షా యిరవై వేల టన్నులు పంపించాలని అనుకున్నప్పటికీ. రైల్వే వాగన్స్ దొరక్క మేము 75 వేల టన్నులు మాత్రమే పంపించగలిగాము. ప్రతి సంవత్సరం నాలుగైదు లక్షల టన్నులు మనం బయటకు పంపించకతప్పదు. ఆ డబ్బు యిక్కడకు రాకతప్పదు. లేకపోతే మన ఎకానమి నడవదు. ఫుడ్ కార్పొరేషన్ చేసేదేమంటే — ప్రైవేట్ మర్చెంట్స్ పంపించేబదులు ఫుడ్ కార్పొరేషన్ ప్రొక్యూర్ చేసి పంపిస్తుంది. ఇక, ధరల విషయంలో కూడా — ఫైన్ రైస్ క్వింటాల్ రు. 105, రు 85 కోర్స్ రైస్. ఇది రిటెయిల్ ప్రైస్. ఫ్రీమార్కెట్ కంటే కూడా యీ ధర తక్కువగా వున్నదని మనవి జేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య. — ఎక్కడయినా అమ్మితే.

శ్రీ వి. బి. రాజు — అది వారి చేతిలో లేదు. రాష్ట్ర ప్రభుత్వం చేతిలో వుంది కలెక్టర్సుకు యిన్‌స్ట్రక్షన్స్ యివ్వబడ్డాయి. ప్రైసెస్ ఎక్కడయితే ఎక్కువగా ఉన్నవో అక్కడ వెంటనే గోడౌన్సునుంచి సరుకు రిలీజ్ చేయమని చెప్పాము. గౌరవ సభ్యులు ఫ్రీమార్కెట్లో ధరలు ఎక్కువగా వున్నాయని చెప్పారు. ఈ విధానంగాక, యింకేదైనా విధానం మనం అమలు జరిపితే కొంత ప్రజలకు లాభం కలుగుతుందనుకుంటే దానిని గూర్చి కూడా ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఇవాళ పరిస్థితి ఏమిటంటే — పబ్లిక్ సెక్టర్, ప్రైవేట్ సెక్టర్; ఒకే విధంగా, కన్‌స్యూమర్ కు ఎడ్వాంటేజియస్‌గా వెళ్ళాలని మొత్తం పబ్లిక్ సెక్టర్‌లోకి తెమ్మంటే మాత్రం అది యిప్పుడు జరిగేది కాదు. దానివలన ధర పెరుగుతుందే తప్ప తగ్గదు కూడా. ఇంకా యిబ్బంది పెరుగుతుంది,

శ్రీ సి. వి. కె. రావు --ప్రభుత్వానికి యిష్టం లేదు.

శ్రీ వి బి రాజు :—నేను చాలా ప్లెయిన్‌గా చెబుతున్నాను. ఇది గవర్నమెంటుయొక్క కేటగారికల్ స్టేట్‌మెంట్. ఈ మూడు సెక్టర్సు — కో-ఆపరేటివ్ సెక్టర్, ప్రైవేట్ సెక్టర్, పబ్లిక్ సెక్టర్ యీ మూడూ కూడా కన్స్యూమర్‌కు ఎడ్వాంటేజ్ కలుగజేసే విధంగా మేము ఒక బోల్డ్ ఎక్స్‌పెరిమెంట్ చేస్తున్నాం ఇవాళ బియ్యంధర ఎక్కువ అయినా మాట నిజమే. లీన్‌మంత్స్‌లో ధర ఎక్కువకావడం మనం యిదివరకునుండి అనుభవిస్తూనే వున్నాం నిరుటికంటే యీ సంవత్సరం ఆ విషయంలో జాగ్రత్తపడ్డాం గత సంవత్సరం ఫస్ట్ క్రాప్ ముందుగా ఎక్స్‌పోర్ట్ అయిపోయి చివరకు, సెకండ్ క్రాప్ వచ్చేటప్పటికి బియ్యం బాగా లేదని చాలా బాధపడినవారు వున్నారు. అట్లాగాకుండా, ఫస్ట్ క్రాప్‌లోనే లక్షా 20 వేల టన్నులు యిక్కడ వుంచాము ఈ నెలలూ డెఫిసిట్ ఏరియాస్‌లో యిది సరిపోవడమేగాక, దీనవలన ప్రైవేట్ ట్రేడ్‌పై కూడా దీని యింపాక్ట్ వుంటుంది

శ్రీ సి. వి. కె రావు :—డిస్ట్రిబ్యూషన్ మెకానిజం ఏమిటి?

శ్రీ వి బి. రాజు :—హైదరాబాద్ సిటీవరకు- రేషన్ షాప్స్ఉన్నాయి. విశాఖపట్నం విషయంలో కూడా రేషన్‌షాప్ స్ట్రక్చర్ వున్నది టౌన్స్ మొదలైనచోట్ల, యిదివరకు ఏవైతే ఫెయిర్‌షాప్స్. లింక్‌షాప్స్, రిటెయిల్‌షాప్స్ వీటన్నింటిద్వారా-- అవసరమైతే యింకా కొన్ని ఫెయిర్‌ప్రైస్ షాప్స్ ఓపెన్ చేయించి చేయించడం జరుగుతుంది కలెక్టర్సుకు యిన్‌స్ట్రక్షన్స్ వెళ్ళాయి. కమిషనర్, డెప్యూటీ కమిషనర్‌గారిని వెళ్ళమన్నాం, వారు ఆ ఏరియాస్‌కు వెళ్ళారు. వారు కలెక్టర్సుతో సంప్రదిస్తున్నాను. సమావేశాలు జరుపుకుంటున్నారు. ఇదీ గవర్నమెంట్ పాలసీ. ఇంక, యిది అమలుకావడం విషయమై గౌరవ సభ్యులు సెషన్ అయిపోయిన తరువాత, ఆ యా విషయాలను పరిశీలించి కలెక్టర్సుకు యింకా ఏవైనా సలహాలు యివ్వడానికి కూడా వీలు వున్నది. వారు చెప్పవచ్చును. గవర్నమెంటుకు కూడా ఏవైనా సలహాలు యివ్వదలచుకుంటే ఇవ్వవచ్చును. నేను దానిని వెల్‌కం చేస్తున్నాను. ఆ విధంగా వారు తమ సలహాలను యిస్తారని కూడా నేను ఆశిస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ .—రేపు ఉదయం 8-30 గం. లకు తిరిగి సమావేశమవుదాము.

The House then adjourned till Half-past-Eight of the clock on Wednesday, the 3rd July, 1968.